

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



సంపుటిp11 | సంచిక 74a
ఆదివారం | 7 జనవరి 2018 | విజయవాడ | పేజీలు 12+12+16 | వెల: రూ. 6.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం: శ్రీ హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత రుతువు, పుష్య మాసం, బహుళ పక్ష తిథి : షష్ఠి రా.9.51, పుబ్బ ఉ.7.14, ఉత్తర తె.6.26 వర్జ్యం మ.1.46 నుంచి 3.19 వరకు, రాహుకాలం: సా.4.30 నుంచి 6.00 వరకు; దుర్ముహూర్తం: సా.4.25 నుంచి 5.13 వరకు, సూర్యోదయం : ఉ. 6.52 గం; సూర్యాస్తమయం: సా. 5.53 గం.

లాలూకు మూడున్నరేళ్లు జైలు



- రూ.5లక్షలు జరిమానా • మరో ఏడుగురికీ ఇదే శిక్ష అమలు • ఇటువంటి దోషులకు ఓపెన్ జైలు కరెక్టు • వారికి ఆవుల పెంపకంలో అపార అనుభవం • వ్యాఖ్యానించిన న్యాయమూర్తి శివపాల్ సింగ్ • లాలూ తీర్పు నేపథ్యంలో పెద్ద ఎత్తున పోలీసు బలగాలు • 21 ఏళ్ల క్రితం వెలుగు చూసిన పశుదాణా కుంభకోణం • శిక్ష ఖరారు చేయాల్సిందిగా లాలూ ప్రసాద్ యాదవ్ పిటీషన్ • సీబీఐ విచారణలో 38 మందిపై అభియోగాలు • వీరిలో 11 మంది ఇప్పటికే మృతి • సాక్షులుగా మారిన ముగ్గురు నిందితులు • తీర్పును సవాల్ చేస్తాం: తేజస్వీ యాదవ్

రాంచీ: పశు దాణా కుంభకోణం కేసులోని దోషులకు శనివారం రాంచీలోని సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం శిక్షలు ఖరారు చేసింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బిహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూప్రసాద్ యాదవ్‌తో పాటు మరో 15 మంది దోషులు న్యాయమూర్తి ఎదుట హాజరయ్యారు. ఈ కేసులో లాలూ సహా మరో ఏడుగురికి మూడున్నరేళ్ల పాటు జైలు శిక్ష, ఐదు లక్షల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి శనివారం సాయంత్రం తీర్పు వెలువరించారు. తొలుత రెండు గంటలకు శిక్షలు ఖరారు చేయాల్సి ఉండగా నాలుగు గంటలకు వెల్లడిస్తామని సీబీఐ ప్రత్యేక న్యాయమూర్తి శివపాల్ సింగ్ ప్రకటించారు. శనివారం మిగతా 6లో



రాహుల్ గాంధీకి సభా హక్కుల నోటీసు

- చర్యలు తీసుకోవాలంటూ వెంకయ్యనాయుడు నోటీసు
- ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ పేరును వక్రీకరిస్తూ రాహుల్ ట్వీట్
- ఇలా చేయడం ఆయనను అవమాన పరచడమేనని నోటీసు
- రాజ్యసభ ఎంపీ భూపిందర్ యాదవ్ రాహుల్‌పై ఫిర్యాదు
- రాహుల్‌కు సంబంధించిన ఒక ఫిర్యాదు పెండింగ్
- ప్రధాని చెప్పేదానికి చేసేదానికి పొంతన ఉండదన్న రాహుల్
- ఇది ఉద్దేశపూర్వకంగానే చేసినట్టు కనబడుతోందని ఆరోపణ
- ఎన్నికల్లో మోడీ స్పీచ్ వీడియోను పోస్టు చేసిన రాహుల్

న్యూఢిల్లీ: కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీపై సభా హక్కుల నోటీసు జారీ అయ్యింది. ఈ మేరకు తదుపరి చర్యలు తీసుకోవాలంటూ రాజ్యసభ ఛైర్మన్ వెంకయ్యనాయుడు లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్‌కు ఆ నోటీసును పంపారు. ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ పేరును వక్రీకరిస్తూ రాహుల్ ట్వీట్ చేయడంపై ఈ నోటీసు జారీ చేసినట్టు తెలుస్తోంది. బీజేపీ నేత, రాజ్యసభ ఎంపీ భూపిందర్ యాదవ్ రాహుల్ గాంధీపై ఈ నోటీసు ఇచ్చారు. మోడీ, అరుణ్‌జైట్లీ వ్యాఖ్యలతో కూడిన ఓ వీడియోను ట్వీట్ చేస్తూ అందులోకి బదులుగా పేర్కొన్నార న్నారు. ఇలా చేయడం ఆయనను అవమాన పరచడమేనంటూ మిగతా 6లో

అమెరికా సాయం చాలా స్వల్పం



- సొంత నిధులతోనే ఉగ్రవాదంపై పోరాటం • యూఎస్ మిలియన్ల డాలర్ల నిధుల సాయం అవాస్తవం • అమెరికా ఆర్థిక సాయం ఏటా 10 మిలియన్ డాలర్ల కంటే తక్కువే! • అమెరికా పాక్‌కు 778 మిలియన్ డాలర్లు అందించలేదు • పాక్ ఉగ్రవాదులకు స్వర్గధామంగా ఉందనడం సరికాదు • పాక్ ప్రధాని షాహిద్ ఖక్వాన్ అబ్బాసీ

వివరాలు 6లో

నాలెడ్జ్ హబ్‌గా
నవ్యాంధ్ర

- విక్రమ సింహపురి యూనివర్సిటీని ఉత్తమంగా తీర్చిదిద్దుతాం • ఆస్తి ఉన్నా చదువు మాత్రం ముఖ్యం • గ్రామీణ క్రీడలను పునరుద్ధరిస్తాం • అన్ని మునిసిపాలిటీలలో నేడు 5 కె రన్ • ఉపాధి నిధులతో గ్రామాల్లో మౌలిక వసతులు • యువతకు ఉద్యోగ అవకాశాలు • నెల్లూరు జన్మభూమి సభలో చంద్రబాబు



(నెల్లూరు నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి) : ఏపీలోనే విక్రమ సింహపురి వర్సిటీని బెస్ట్ వర్సిటీగా తీర్చిదిద్దుతామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. జన్మభూమి-మావూరు కార్యక్రమంలో భాగంగా శనివారం పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం కాకుటూరులోని విక్రమ సింహపురి యూనివర్సిటీ భవనాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ రూ.50 కోట్ల నిధులు మిగతా 6లో

పనులు పూర్తి చేసి
ఓట్లడుగుతాం



- 24 వేల కోట్లతో రైతులకు రుణమాఫీ • మూడున్నరేళ్లలో 14 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు • రూ.3200 కోట్లతో 27 లక్షల వ్యక్తిగత మరుగుదొడ్లు • ఏపీ ఐటీ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేశ్

(కాకినాడ నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి) : ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి, పనులు పూర్తి చేసిన తరువాతనే ఓట్లు అడుగుతామని ఆంధ్రప్రదేశ్ ఐటి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. శనివారం కాకినాడ రూరల్ మండలం పండూరులో మంచినీటి పథకాన్ని మంత్రులు లోకేష్, చినరాజప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ ఇంటింటికీ కుళాయి ఏర్పాటు చేయడమే లక్ష్యమన్నారు. 2018లోగా పనులు పూర్తి చేసి 2019లో ఓట్లు అడుగుతామని ఆయన చెప్పారు. 157 గ్రామ పంచాయతీల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేస్తామన్నారు. 16 వేల కోట్లు రుణమాఫీ చేశామని మిగతా 6లో

దుర్గ గుడి ఇఓ సూర్యకుమారిపై వేటు



- అర్ధరాత్రి పూజలపై సిఎం చంద్రబాబు సీరియస్ • ఇఓపై అసహనం • దేవాదాయ, పోలీస్ అధికారులకు మందలింపు • దేవాదాయ కమిషనర్‌కు ఇన్‌చార్జి ఇఓ బాధ్యతలు

6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

ముస్లింలకు సబ్ ప్లాన్ తీసుకొస్తాం

- ప్రజా సంకల్ప యాత్రలో వై.ఎస్.జగన్ హామీ • రీసర్చ్‌చేసి మరీ అన్ని కులాలను దగా చేస్తున్న బాబు • ప్రశ్నిస్తే తటతీస్తా అని సీఎం హెచ్చరిక • ఇదే బాబు నిజస్వరూపం • ఇమామ్‌కు రూ.10వేలు, మౌజాన్‌కు రూ.5వేలు గౌరవ వేతనం



(పుంగనూర్ నుంచి సూర్య పొలిటికల్‌బ్యూరో ప్రత్యేక ప్రతినిధి) నవరత్నాల ద్వారా పేదలందరికీ సంక్షేమ పథకాల లబ్ధిని అందజేయటమే తన లక్ష్యమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉద్ఘాటించారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా శనివారం పుంగనూర్ నియోజకవర్గం కల్లూరులో నిర్వహించిన మైనార్టీల సదస్సులో ఆయన పాల్గొన్నారు. రాబోయే ప్రజా ప్రభుత్వంలో ముస్లింల మిగతా 6లో

అంతే ఇంతే!



ఫిర్యాదులన్నీ అమరావతి, పోలవరం మీదే వస్తున్నాయ్ సార్

పోలవరం మహా పాదయాత్ర

- పాల్గొననున్న కాంగ్రెస్ ఉద్దండులు-పుదుచ్చేరి సీఎం నారాయణస్వామి సైతం • రఘువీరారెడ్డి, కేవీపీతో సహా పలువురు నేతలు హాజరు • కేంద్ర, రాష్ట్రాలతో కేవీపీ పోరాటం



6 లో

సూర్య
హైదరాబాద్
ఆదివారం
7 జనవరి 2018
2

మంత్రి లక్ష్మారెడ్డి ముమ్మటికి మున్నాభాయే

కాంగ్రెస్‌నేత, కొడంగల్ ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి వైద్య సర్టిఫికెట్‌పై తాను చేసిన మున్నాబాయ్ అనే వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని కాంగ్రెస్ నేత, కొడంగల్ ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం గాంధీభవన్‌లో ఆయన విలేకర్ల తో మాట్లాడుతూ ఇటీవల హైదరాబాద్, కర్నాటక ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రిన్సిపల్ సంపత్‌రావు మీడియాతో మట్లాడుతూ పలు అంశాల్ని వెల్లడించారని, పలు అంశాలు అనేక అనుమానాలకు తావిచ్చేవిగా ఉన్నాయన్నారు. 2004 ఎన్నికల్లో లక్ష్మారెడ్డి ఇచ్చిన అఫిడవిట్‌లో గుల్బార్గ యూనివర్సిటీ నుంచి 1988 ఉత్తీర్ణులయినట్లు ప్రకటించారని పేర్కొన్న రేవంత్, కానీ ఆ యూనివర్సిటీకి 1990లో సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ హోమియోపతి వచ్చిందన్నారు. 2014 ఎన్నికల్లో మాత్రం 1987లో కర్నాటక యూనివర్సిటీ నుంచి ఉత్తీర్ణులయినట్లు ప్రకటించారన్నారు. కర్నాటక యూనివర్సిటీకి 1988లో అనుమతి ఇస్తే, 1987లో లక్ష్మారెడ్డి ఎలా ఉత్తీర్ణులయ్యారని ప్రశ్నించారు. యూనివర్సిటీలకు అనుమతులు రాకముందే లక్ష్మారెడ్డి ఉత్తీర్ణులయినట్లుగా అఫిడవిట్ పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. జడ్చర్ల నియోజకవర్గంలో అవాంఛలో వైద్య వృత్తి కొనసాగించానని చెబుతున్న లక్ష్మారెడ్డి, తెలంగాణ బోర్డు ఆఫ్ హోమియోపతిలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారా? అని రేవంత్ ప్రశ్నించారు. రెండు ఎన్నికల అఫిడవిట్‌లో వేర్వేరు సంవత్సరాలు పేర్కొనడం అనుమానాలకు తావినిస్తుందన్నారు. మంత్రి తన విద్యకు సంబంధించిన విషయంలో స్పష్టమైన ప్రకటన చేస్తూ, విద్యార్హత పత్రాల్ని విడుదల చేయాలని రేవంత్ డిమాండ్ చేశారు. తాను చేసిన మున్నాబాయి ఆర్ఎంపీ వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని పేర్కొంటూనే, మంత్రి లక్ష్మారెడ్డి ఈవిషయాన్ని ఇంతటితో వదిలేయాలని మధ్యవర్థిత్వం నెరిపారన్నారు. మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకే తాను విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసినట్లు పేర్కొంటూ, ఈవివాదాన్ని ముగించాలని కోరారని మధ్యవర్తిద్వారా చెప్పి పంపారని రేవంత్ అన్నారు. విలేకర్ల సమావేశంలో మాజీ ఎంపీలు మల్లురవి, రవీంద్రనాయక్,. నాయకులు కార్తీక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వచ్చే నెల 15లోగా...
మిడ్ మానేరు పనులు పూర్తి

- నిర్వాసితులకు పునరావాస చర్యలువేగవంతం చేయండి
- ఆర్ అండ్ ఆర్ పనులకు రూ. 65 కోట్ల విడుదల
- ఆర్ అండ్ ఆర్ పై ఇప్పటి వరకు రూ. 1200 కోట్ల చెల్లింపు
- బోగస్ అఫిడవిట్లు జారీ చేసిన అధికారులపై క్రిమినల్ చర్యలు : మంత్రి హరీష్ రావు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: మిడ్ మానేరు ప్రాజెక్టు గెట్ల బిగింపుతో సహా అన్నీ సివిల్, మెకానికల్, సాంకేతిక పనులన్నీ ఫిబ్రవరి 1 5లోపు పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల, మార్కెటింగ్‌శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు నీటిపారుదలశాఖ అధికారులను ఆదేశించారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ పనులు ఊపందుకున్నందున ఆ ప్రాజెక్టులో మిడ్ మానేరు పూర్తి కావడం అత్యంత కీలకమన్నారు. శనివారం జలసౌధలో మిడ్ మానేరు పనుల పురోగతిని, భూ నిర్వాసితుల నష్టపరిహారం, పునరావాస కార్యక్రమాలను మంత్రి సమీక్షించారు. మిడ్ మానేరు భూనిర్వాసితుల నష్టపరిహారం కోసం తప్పుడు అఫిడవిట్లు సమర్పించిన వారిపైన, ఇచ్చిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. తప్పుడు అఫిడవిట్లు జారీ చేసిన మండల అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టాలని మంత్రి హరీష్ రావు ఆదేశించారు.నిర్వాసితుల నష్టపరిహారం చెల్లింపుల్ సందర్భంగా ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలన్నారు. ప్రతి గ్రామంలోనూ ఫిజికల్ గా వేరిఫై చేయాలని కోరారు.ముంపునకు గురయ్యే స్ట్రక్చర్ల అంచనాలు రూపొందించడంలో అవకతవకలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిడ్ మానేరు స్పిల్ వే పనుల పురోగతిని మంత్రి తెలుసుకున్నారు. మొత్తం 25 గెట్ల ఫ్యాబ్రి కేషన్ పనులు, బిగింపు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆయన కోరారు.రివిట్ మెంట్ పనులు కూడా వేగంతంగా జరుగుతున్నట్టు ఏజెన్సీ ప్రతినిధులు మంత్రికి తెలిపారు. ఇందులో 24 గెట్ల ఫ్యాబ్రికేషన్ పనులు పూర్తయినట్టు ఏజెన్సీ ప్రతి నిధులు చెప్పారు.మరో గేటు వారం లో పనులు పూర్తవుతాయని వారు చెప్పారు.ఈ ప్రాజెక్టు పరిధిలోని ఆర్ అండ్ ఆర్ పనులను వేగవంతం చేయాలని హరీశ్ రావు ఆదేశించారు.మిడ్ మానేరులో భాగంగా నిర్వాసితులైన వారికి స్ట్రక్చర్ల నష్టపరిహారం కింద 40 కోట్లు, వారి రీ సెటిల్మెంట్ , రిహాబీలేషన్ కోసం మరో 25 కోట్లు మంజూరు చేయడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగాన్ని మంత్రి కోరారు. ఇప్పటి వరకు ఆర్ అండ్ ఆర్ కింద 1200 కోట్లు చెల్లించినట్టు మంత్రి హరీష్ రావు తెలియజేశారు. మిడ్ మానేరు కింద ముంపునకు గురవుతున్న 7419 ఇండ్ల లో ఇప్పటికే 3 వేలకు పైగా ఇండ్లు నిర్మిచ్చినట్టు సిరిసిల్ల రాజన్న జిల్లా కలెక్టర్ కృాఎష్ణ భాస్కర్ మంత్రికి వివరించారు. మరో 1500 ఇండ్లు నిర్మాణ దశలో ఉన్నట్టు కలెక్టర్ చెప్పారు. మిగతావత్తిని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి హరీష్ రావు ఆదేశించారు 74 19 ఇండ్లు కొల్పిన వారిలో 7159 ఇండ్లకు గాను పరిహారం చెల్లించినట్లు హరీష్ రావు చెప్పారు.మిగతా 260 ఇండ్ల పరిహారాన్ని వారం రోజుల్లో చెల్లించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. మిడ్ మారు కు సంబంధించిన మొత్తం ఆర్ అండ్ ఆర్ సమస్యలని వెంటనే పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు. మిడ్ మానేరు రికార్డు వ్యవధిలో పూర్తి చేసినా ఆర్ అండ్ ఆర్ సమస్యలు పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి ఆదేశించారు. ఆర్ అండ్ ఆర్ పనులలో జాప్యం చేసినా, అలక్ష్యం చేసినా సహించేది లేదని మంత్రి హరీశ్ రావు హెచ్చరించారు..మిడ్ మానేరు కింద ముంపునకు గురి కానున్న గ్రామాల్లో పరిస్థితిని మంత్రి సమీక్షించారు.కొన్ని చోట్ల ప్రజలు ఇంకా ఖాళీ చేయలేదని అధికారులు గుర్తు చేశారు. ఈ ప్రాజెక్టుకు ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నదని మంత్రి చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ పనులను సమీక్షిస్తున్నారని అన్నారు. మిడ్ మానేరు పరిధిలో ముంపునకు గురయ్యే చింతల్ ఠాణా, కోదురుపాక,శాబాసుపల్లి,కొడి ముంజ,చీర్లవంచ, అనుపురం, ఆరేపల్లి, సంకేపల్లి, రుదవ్రరం, వరదవెల్లి గ్రామాల నిర్వాసితులకు ఇప్పటివరకు జరిగిన పరిహారం చెల్లింపులను మంత్రి హరీశ్ రావు సమీక్షించారు.ఇంకా పెండింగ్‌లో ఉన్న చెల్లింపులను తక్షణమే పూర్తి చేయాలన్నారు. మిడ్ మానేరు ప్రాజెక్టు నిర్మాణంలో 12 గ్రామాలకు చెందిన నిరాశ్రయులైన కుటుంబాలకు పరిహారం చెల్లింపులు వెంటనే జరపాలని ఆ జిల్లా కలెక్టర్ కృష్ణ భాస్కర్, జాయింట్ కలెక్టర్ యాస్మిన్ బాషాను మంత్రి హరీష్ రావు ఆదేశించారు. 13 ఆర్ అండ్ ఆర్ కాలనీలలోనూ కనీస సౌకర్యాలు యుద్ధ ప్రాతిపదికన కల్పించాలని ఆదేశించారు. కొన్ని చోట్ల పెండింగ్ లో ఉన్న రోడ్లు నిర్మించాలని మంత్రి హరీశ్ రావు కోరారు.నిర్వాసితుల ఇళ్ళకు ఇందిరా ఆవాస్ యోజన పథకం కింద నిధులు మంజూరు చేయాలని హౌసింగ్ ఎం.డి.చిత్రా రామచంద్రన్ ను మంత్రి ఆదేశించారు.

12నెలల్లో యాబైశాతం పనులు పూర్తి : ఈ ప్రాజెక్టును 2006లో ప్రారంభించగా పదేళ్ళ లో యాభై శాతం పనులు పూర్తి అయితే మిగతా యాభై శాతం పనులు పన్నెండు నెలల్లో పూర్తి చేసి రికార్డు నెలకొల్పారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి సి. ఎస్. జోషి, ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి వికాసరాజ్, రాజన్న-సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కృష్ణ భాస్కర్, జె.సి .యాస్మిన్ బాషా, ఇ.ఎన్.సి.మురళీధరరావు, సి. ఈ లు అనిల్, మంత్రి ఓ.ఎస్.డి.దేశ్ పాండే పాల్గొన్నారు.

12న ప్రధాని మోడీతో చంద్రబాబు భేటీ

సూర్య, అమరావతి ప్రధాన ప్రతినిధి : ఈనెల 12వతేదీన ప్రధానమంత్రి నరేంద్రమోదీతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమావేశం కానున్నారు. ఈమేరకు ప్రధానితో చంద్రబాబు అపాయింట్‌మెంట్ ఖరారైందని పీఎంవో వర్గాలు తెలిపాయి. దాదాపు ఏడాది కాలం తర్వాత వీరిద్దరూ సమావేశం అవుతుండడంతో రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతోంది. ఈ మధ్య కాలంలో బీజేపీ, టీడీపీల మధ్య విభేదాలొచ్చాయని, అందుకే చంద్రబాబుకు ప్రధాని అపాయింట్ మెంట్ ఇవ్వడం లేదంటూ వార్తలొచ్చాయి. అంతేగాక కొందరు రాష్ట్ర బీజేపీ నేతలు కూడా టీడీపీపై పలు విమర్శలు చేశారు. కాగా 12వతేదీన సీఎం చంద్రబాబుకు ప్రధాని నరేంద్రమోడీ అపాయింట్ మెంట్ ఇవ్వడంతో వారిద్దరి మధ్య జరిగే చర్చలపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. అయితే ప్రధానంగా విభజన హామీలు, పోలవరం తదితర అంశాలు వీరిమధ్య చర్చకు వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.

మందకృష్ణను జైల్లో పెట్టడం దారుణం : కిషన్‌రెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను అరెస్టు చేసి జైలులో పెట్టడం దారుణమని బీజేఎల్పీ నేత కిషన్ రెడ్డి అన్నారు. గత 25 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం ఆయన శాంతియుతంగా పోరాటం చేస్తున్నారని చెప్పారు. చంచల్ గూడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న మంద కృష్ణ మాదిగను శనివారం కిషన్‌రెడ్డి పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వర్గీకరణపై సీఎం కేసీఆర్ అఖిలపక్షాన్ని దిల్లీకి తీసుకెళ్తానని చెప్పి ఇప్పుడు మాట తప్పారని కిషన్‌రెడ్డి విమర్శించారు. మందకృష్ణకు బెయిల్ రాకుండా కుట్రపూరితంగా ప్రభుత్వమే అడ్డుకుంటోందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం తక్షణమే ఆయనపై పెట్టిన కేసులను ఉపసంహరించుకొని విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణకు తమ పార్టీ కట్టుబడి ఉందని ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి స్పష్టంచేశారు.

టీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటం చేస్తాం : ఇ.పెద్దిరెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: టీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటం చేస్తామని టీటీడీపీ నేత ఇ.పెద్దిరెడ్డి తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల వైఫల్యాలు, రాష్ట్రంలో జరుగుతున్న అవినీతిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కార్యకర్తలకు శిక్షణ తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. శనివారం పార్టీ గ్రేటర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెన్ శ్రీనివాస్‌తో కలిసి పెద్దిరెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో 10వేల మంది కార్యకర్తలకు శిక్షణ తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పల్లె పల్లెకు, గ్రేటర్ హైదరాబాద్‌లో బస్తి బస్తీకి టీడీపీ కార్యక్రమాన్ని ఎన్టీఆర్ వర్ధంతి రోజు జనవరి 18నుండి పార్టీ ఆవిర్భావ రోజు వరకు 70 రోజులపాటు చేపట్టనున్నట్లు వారు వెల్లడించారు. రాబోయే 2019 ఎన్నికలల్లో ప్రాంతీయ పార్టీలే కీలకం కాబోతున్నాయని తెలిపారు. ఒక జాతీయ పార్టీ చేసిన సర్వేలో రాష్ట్రంలో టీడీపీకి 8నుంచి 26శాతం వరకు ఓటింగ్ ఉందని తేలిందని, నాయకులు వీడిన నియోజకవర్గాలలోనే ఈ ఓటింగ్ శాతం ఉందని ఆ సర్వేలో తెలిందని చెప్పారు. టీడీపీ జాతీయ స్థాయిలో కీలకం కాబోతున్నదని జాతీయ నేతలతో చర్చ జరుగుతున్నదని వారు వెల్లడించారు. ఎంపీ నియోజకవర్గాలకు పరిశీలకులు, కో-ఆర్డినేటర్లను నియమించుకున్నామని, రెండు పార్లమెంటు స్థానాలకొరకు కేంద్ర కార్యాలయంలో ఒక కో-ఆర్డినేటర్‌ను నియమించామని, వారికి సహాయకులుగా 20మంది యువకులను నియమిస్తున్నామని తెలిపారు. ఇంచార్జీలు లేనిచోట్ల పరిశీలకులుగా నియమించి పార్టీ కార్యక్రమాలను చేపడతామని వారు వెల్లడించారు. ఈ సమావేశంలో పార్టీ నేతలు వనం రమేష్, బద్రినాథ్, నల్లెల కిషోర్, హుస్సేన్, ధనుంజయ, కోరేపు శ్రీనివాస్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

2019 నాటికి 3 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం



రాజమహేంద్రవరం, సూర్య ప్రతినిధి : రాష్ట్రంలో ఐటీ, తయారీ రంగాల ద్వారా 2019 నాటికి 3 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనకు కృషి చేస్తున్నామని ఏపీ పంచాయితీ రాజ్, ఐటీ శాఖ మంత్రి లోకేష్ తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా పర్యటనలో ఉన్న ఆయన పెద్దాపురంలోని ఏపీఐఐసీ పారిశ్రామిక వాడలో 250 కోట్లతో నూతనంగా ఏర్పాటుచేసిన అపర్ణ వెటిరో సిరామిక్స్ పరిశ్రమను ప్రారంభించి ప్రసంగించారు. అనంతరం పెద్దాపురం మండలం వాలుతిమ్మాపురంలో నూతనంగా నిర్మిస్తున్న పేదల గృహ సముదాయాలను మంత్రి పరిశీలించారు. లోకేష్ పర్యటనలో హోంమంత్రి చినరాజప్ప, ఎంపీ తోట నరసింహం, కలెక్టర్ కార్తికేయ మిశ్రా, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఆయన జగ్గంపేట నియోజకవర్గంలో పర్యటనకు బయలుదేరి వెళ్లారు. అంతకుముందు కాకినాడ గ్రామీణంలోని పండూరులో రూ.15 కోట్లతో నిర్మించిన రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభించారు. దీనిద్వారా 16 గ్రామాలకు నీరందించనున్నారు. స్వాతంత్రం వచ్చి ఇన్నేళ్లు గడిచినా ఇంకా తాగునీటి సమస్య గురించి మాట్లాడుకుంటుండటం బాధాకరమేనన్నారు. 2019 నాటికి రాష్ట్రంలో తాగునీటి సమస్య లేకుండా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి లోకేష్ వివరించారు.

రూ. 500 కోట్ల ఉపాధి పనులే లక్ష్యం

- ప్రతి కూలీకి 100 రోజుల పని
- గ్రామాభివృద్ధి, పౌరసేవలు మార్చిలోగా పూర్తి చేయాలి
- డిసెంబర్‌లోగా ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మాణమే లక్ష్యం
- ఉపాధి కింద పండ్ల తోటల లక్ష్యాన్ని అధిగమించాలి
- నాటిన మొక్కలను సంరక్షిస్తూ, వచ్చే ఏడాదికి అవసరమైన నర్సరీలను పెంచాలి
- ఉపాధి హామీ, హరిత హారం కార్యక్రమాలపై మంత్రి జూపల్లి దిశానిర్దేశం

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన మూడు మాసాల్లో కనీసం రూ.500 కోట్ల విలువైన ఉపాధిహామీ పనులను పూర్తి చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. శనివారంనాడు గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ కార్యాలయంలో డీఆర్‌డీఓ (జిల్లా గ్రామీణాభివృాఎద్ధి అధికారులు) మంత్రి జూపల్లి సమీక్ష నిర్వహించారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ కింద చేపట్టాల్సిన కార్యక్రమాలపై అధికారులకు మంత్రి దశ, దిశానిర్దేశించారు. ఉపాధీహామీ జాబ్ కార్డ్ ఉన్న ప్రతి ఒక్క కూలీకి 100 రోజుల పనిదినాలు కల్పించే లక్ష్యంతో కార్యక్రమాలను రూపొందించుకోవాలని సూచించారు. రాబోయే మూడు నెలల కాలంలో (జనవరి, ఫిబ్రవరి, మార్చి) కనీసం రూ.500 కోట్ల విలువైన వేతన పనులు చేయించాలని ఆదేశించారు. ఉపాదిహామీ పథకం క్రింద చేపట్టిన గ్రామ పంచాయతీ భవనాలు, వైకుంఠ దామాలు, స్కూల్ టాయిలెట్స్, ఫార్మ్ పాండ్స్ వంటి కార్యక్రమాలన్నింటిని మార్చి 31వ తేదీలోగా పూర్తి చేయాలన్నారు. ఈ సంవత్సరం చివరి నాటికి ప్రతి ఇంటికి మరుగుదొడ్డి వుండేలా లక్ష్యం పెట్టుకొని పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

ఉపాధిహామి కూలీలకు సంబంధించి సస్పెండ్ అకౌంట్స్ లో జమ అయిన డబ్బులను బ్యాంకు లేదా పోస్టాఫీసు ఖాతాలు తీయించి డబ్బులు కూలీల ఖాతాల్లో జమ చేయాలని సూచించారు.



పండ్ల తోటల పూర్తి చేయాలి

ఉపాధిహామీ పథకంలో భాగంగా చేపట్టిన పండ్ల తోటల పెంపకం లక్ష్యాన్ని పూర్తి చేయాలని అందుకు ప్రజల్లో చైతన్యం తీసుకరావాలని సూచించారు. ఉపాధిహామీ పనుల గురించి ప్రతి గ్రామం లో మైక్ సెట్ ద్వారా ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు.

మొక్కల సంరక్షణతో పాటు నర్సరీలు

హరిత హారం లో నాటిన మొక్కలను సంరక్షించడంతో పాటు వచ్చే సంవత్సరం లో మొక్కలను నాటడానికి కావలసిన నర్సరీలను పెంచేందుకు ఇప్పటినుండే ప్రణాళికలు రూపొందించాలని మంత్రి జూపల్లి ఆదేశించారు. అలాగే రూర్బన్ పథకం కింద మంజురైన అన్ని క్లస్టర్ లలో పనులు ప్రారంబించి, త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో భూగర్భజలాల పరిరక్షణకుగాను గ్రామాలలో వాటర్ షెడ్ కార్యక్రమంలో చేపట్టిన పనులను వేగంగా పూర్తి చేసి భూగర్భ జలాలను పెంపొందించే ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశములో కమిషనర్ నీతూ కుమారి ప్రసాద్, అధికారులు సైదులు, జాన్ వెస్లీ తదితరులు పాల్గొన్నారు.

సీఎం మాట రామబాణం

- ఈనెల చివరి నాటికి భగీరథ ఫలాలు
- మిషన్ భగీరథ వీసీ వేముల



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: ముఖ్యమంత్రి కేసీఆర్ మాట రామబాణం లాంటిదని వెనక్కి తీసుకునే అవకాశం లేదని మిషన్ భగీరథ వైస్ ఛైర్మెన్ వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఆడబిడ్డలు గోస పడొద్దని కేసీఆర్ తలపెట్టిన దైవకార్యం మిషన్ భగీరథ ఫలాలు ఈ నెల చివరినాటికి రాష్ట్రమంతటికి అందుతాయన్నారు.శనివారంనాడు పాత ఖమ్మం,వరంగల్, కరీంనగర్ జిల్లాల మిషన్ భగీరథ పనులను ప్రశాంత్ రెడ్డి పరిశీలించారు. మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, సిఎంఓ కార్యదర్శి స్మితసభర్వాల్, ఈ.ఎన్.సి సురేందర్ రెడ్డితో కలిసి ఉదయం బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించారు. ముందుగా గోదావరి దుమ్ముగూడెం సెగ్మెంట్ లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కుమ్మరిగూడెం దగ్గర నిర్మిస్తున్న ఇంటేక్ వెల్ పనులను ప్రశాంత్ రెడ్డి పరిశీలించారు. సివిల్ పనులు బ్యాలెన్స్ ఉండడంపై మెగా ఏజెన్సీ ప్రతినిధులపై సీరియస్ అయ్యారు. దాంతోపాటు ఎలక్ట్రో మెకానికల్ పనులకు ఎలాంటి ఏర్పాట్లు చేసుకోలేదని ఆ పనులు చేస్తున్న కంపెనీ ప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ తర్వాత అశ్వాపురం మండలం పాములపల్లి దగ్గర రథంగుట్ట పై నిర్మిస్తున్న 40ఎంఎల్‌డీ పనులను మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుతో కలిసి ప్రశాంత్ రెడ్డి పరిశీలించారు. అధికారులు, వర్క్ ఏజెన్సీ ప్రతినిధులతో కలిసి పాత ఖమ్మం జిల్లా భగీరథ పనుల పై అక్కడే సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో ప్రశాంత్ రెడ్డి మాట్లాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఊసూరు సెగ్మెంట్ లోని 147 గ్రామాలకు జనవరి 10 నాటికి బల్క్ వాటర్ సప్లై, పాలేరు సెగ్మెంట్ లోని 370 గ్రామాలకు ఈ నెల 20 వ తారీఖు నాటికి బల్క్ వాటర్ సప్లై , వైరా సెగ్మెంట్ లోని 460 గ్రామాలకు ఈ నెల చివరి నాటికి బల్క్ గా నీటిని సరాఫరా చేస్తామన్నారు. నీళ్లు ఇవ్వకుంటే ఓట్లు అడగనని చెప్పిన రాజకీయనాయకుడు దేశంలో ఎవరూ లేరని ప్రశాంత్ రెడ్డి చెప్పారు. అక్కడి నుంచి ఖమ్మం జిల్లా తిరుమలాయ పాలెం మండలం మాదరిపురం దగ్గర నిర్మిస్తున్న 170ఎంఎల్‌డీ ట్రీట్ మెంట్ ప్లాంట్ పనులను మంత్రి తుమ్మల నాగేశ్వర్ తో కలిసి ప్రశాంత్ రెడ్డి పరిశీలించారు. అక్కడే పాత వరంగల్ జిల్లా భగీరథ పనులపై సమీక్ష నిర్వహించారు. పనులు ఆలస్యంగా చేస్తున్నారని ఏజెన్సీ ల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పని చేయడం చేతకాకుంటే వెళ్లిపోండి, వేరే వాళ్ళతో చేపించుకుంటామని సీరియస్ అయ్యారు. టీంలను పెంచి, పనిగంటలను పెంచి పనిచేయాలని ఆదేశించారు. పాత వరంగల్ జిల్లాలోని దాదాపు 2000 గ్రామాలకు ఈ నెల చివరి నాటికి బల్క్ గా నీటిని సరాఫరా చేయాల్సిందే అన్నారు ప్రశాంత్ రెడ్డి. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ , మిషన్ భగీరథ లాంటి దైవ కార్యంలో భాగం అయ్యే అదృష్టం కొందరికే దక్కుతుందన్నారు. తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఇలాంటి ప్రాజెక్టును, ఇంత తపన ఉన్న ముఖ్యమంత్రిని చూడలేదన్నారు.

అధికారులకు ఇలాంటి అవకాశం ఇక ముందు రాదని,ముఖ్యమంత్ర గారి ఆశయాన్ని నెరవేర్చి దాన్ని సద్వినియోగపరుచు కోవాలన్నారు. ఆ తర్వాత కరీంనగర్ జిల్లా ఎల్.ఎం.డి దగ్గర నిర్మిస్తున్న రా వాటర్ కలెక్షన్ వెల్ ను ప్రశాంత్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు లు పరిశీలిం చారు. ఎల్.ఎం.డి కాలనీలో పాత కరీంనగర్ జిల్లా పనులను సమీక్షించారు. రా వాటర్ పంప్ హౌజ్ తో పాటు ఎల్.ఎం.డి కాలనీలో ట్రీట్ మెంట్ ప్లాంట్ దగ్గర ఈ నెల 15 నాటికి మోటార్ల బిగింపు ప్రక్రియ పూర్తయి ట్రయల్ రన్ జరుగుతుందని అధికారులు చెప్పారు.అధికారుల వివరాలపై సంతృాఎప్తి వ్యక్తం చేసిన ప్రశాంత్ రెడ్డి, బల్క్ వాటర్ సప్లై ప్రారంభం అయ్యాక యుద్ధ ప్రాతిపదికన ఇంట్రా విలేజ్ పనులు చేయాలని ఆదేశించారు. ఇంట్రావిలేజ్ పనుల్లో ఎం.ఎల్.ఏ ల సహకారం తీసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో మంత్రులు ఈటెల రాజేందర్, ప్రభుత్వ చీఫ్ విప్ కొప్పుల ఈశ్వర్, ఆర్.టి.సి ఛైర్మెన్ సోమారపు సత్యనారాయణ,సాంస్కృతిక సారథి రసమయి బాలకిషన్, కరీంనగర్, కోరుట్ల, మంథని, పెద్దపల్లి ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, విద్యాసాగర్ , పుట్ట మధు, దాసరి మనోహర్ రెడ్డి, మహబూబాబాద్ ఎమ్మెల్యే రెడ్యానాయక్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లతో పాటు ఆయా జిల్లాల కలెక్టర్లు, భగీరథ చీఫ్ ఇంజనీర్ జగన్మోహన్‌రెడ్డి ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ హితైషి చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ అధ్యక్షుడు వేమూరి ఆనంద్ సూర్య



హైదరాబాద్, సూర్య బ్యూరో : బ్రాహ్మణుల సంక్షేమం కోసం తెలుగు దేశం పార్టీ కట్టుబడి ఉందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరే రాష్ట్రంలో లేని విధంగా తొలిసారిగా దేశంలో బ్రాహ్మణుల సంక్షేమం కోసం వారి అభివృద్ధి కోసం బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి అనేక సహాయ కార్యక్రమాలు చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ అధ్యక్షులు వేమూరి ఆనంద్ సూర్య తెలిపారు. హైదరాబాద్‌లో జరుగుతున్న అఖిల భారత బ్రాహ్మణ ఫెడరేషన్ జాతీయ కార్యవర్గ సమావేశంలోశనివారం ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. విద్య, ఉపాధి, నైపుణ్య అభివృద్ధి కోసం, వృద్ధులు, వికలాంగులకు, విదేశాలలో చదువుకునే విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఒంటరి మహిళలకు, వృద్ధాశ్రమాలలో నివసిస్తున్న వృద్ధులకు పెన్షన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. బడ్జెట్లో మంచి కేటాయింపులు చేసి బ్రాహ్మణాభ్యుదయానికి పాటు పడుతున్న చంద్రబాబుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబు నెలకొల్పిన ఈ సంస్థ మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచి, ఆయా రాష్ట్రాలలో ఇటువంటి సంస్థల ఏర్పాటుకు స్ఫూర్తిగా నిలిచారని ఆయన పేర్కొన్నారు. సభలో ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అఖిల భారత బ్రాహ్మణ ఫెడరేషన్ అధ్యక్షులు కోట శంకర శర్మ, శాసనసభ్యుడు భన్వర్ లాల్ శర్మ, తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ అధ్యక్షులు కె.వి రమణాచారి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
హైదరాబాద్
ఆదివారం
7 జనవరి 2018
3

నెలరోజుల్లో తెలంగాణ నాలుగవ తరగతి ఉద్యోగులు వెనక్కి

ఏపీలో విధులు నిర్వహిస్తున్న నాలుగవ తరగతి ఉద్యోగులు

హైదరాబాద్, మేజర్‌న్యూస్: రాష్ట్ర పునర్విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో విధులు నిర్వహిస్తున్న తెలంగాణ ప్రాంతానికి చెందిన నాలుగోతరగతి ఉద్యోగులను వెనిక్కి తీసుకొచ్చే ప్రక్రియను అధికారులు ప్రారంభించారు. పునర్విభజన చట్టం నిబంధనల ప్రకారం ఏపీ సర్కార్‌తో సంప్రదింపులను ప్రారంభించిన అధికారులు, నెలరోజుల్లో నిబంధనలన్నింటినీ పూర్తి చేసి తెలంగాణకు చెందిన నాలుగోతరగతి ఉద్యోగులను సొంత రాష్ట్రానికి తీసుకొచ్చే విధంగా ప్రయత్నాలను ముమ్మరం చేశారు. రాష్ట్రానికి చెందిన ఉద్యోగులను ఇక్కడికి తీసుకొచ్చేందుకు ఉన్న సాంకేతిక సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు ప్రయత్నాలను చేస్తున్నామని, నెల రోజుల వ్యవధిలో సమస్యలన్నీ పరిష్కారమవుతాయని టీఎన్జీవో అధ్యక్షుడు కారం రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మామిళ్ల రాజేందర్ తెలిపారు. రాష్ట్ర విభజన జరిగి మూడున్నర ఏళ్లు అవుతున్నా ఏపీ ఉద్యోగులు కొందరు తెలంగాణలో, తెలంగాణ ప్రాంత ఉద్యోగులు ఏపీలో విధులు నిర్వహిస్తున్నారు. ఉద్యోగుల పంపిణీలో భాగంగా తెలంగాణ ప్రాంతానికి చెందిన నాల్గవ తరగతి ఉద్యోగుల్ని ఏపీకి కేటాయించడంతో, తమని సొంత రాష్ట్రానికి పంపించాలని వారు మొదటి నుంచి కోరుతూ వస్తున్నారు. అయితే సాంకేతిక సమస్యల కారణంగా ఇప్పటి వరకూ ఈసమస్య పరిష్కారం కాలేదు. అయితే అధికారుల ప్రయత్నాల వల్ల నెలరోజుల్లో పరిష్కారం అయ్యే అవకాశాలున్నాయని టీఎన్జీవో నేతలు అంటున్నారు.

అహంకారంతో మాట్లాడితే ప్రజలు హర్షించరు

హైదరాబాద్, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీ వల్ల అధికార భోగాలు అనుభవిస్తున్న మంత్రి కేటీఆర్, అహంకారంతో మాట్లాడితే ప్రజలు సహించరని టీ-పీసీసీ అధికారప్రతినిధి నిరంజన్ అన్నారు. పాత బస్తీ మెట్రో రైల్ గురించి మంత్రి కేటీఆర్ ఎందుకు మాట్లాడ లేదని ఆయన ప్రశ్నించారు. శనివారం గాంధీభవన్‌లో నిరజంన్ విలేకర్లతో మాట్లాడుతూ ఫ్లెక్సీల ఏర్పాటు చేసిన సొంతపార్టీ నేతలకు జరిమానా విధించినట్లుగా చెప్పుకుని కేటీఆర్ క్రొత్త డ్రామాకు తెరలేపారని విమర్శించారు.

జన్మభూమితో మారనున్న గ్రామాల రూపురేఖలు

- మూడున్నరేళ్ల నిరంతర శ్రమ ఫలితాలు
- జన్మభూమి-మావూరు 5వరోజు నిర్వహణపై టెలికాన్ఫరెన్స్ లో సీఎం చంద్రబాబు

సూర్య, వెలగపూడి ప్రధాన ప్రతినిధి : జన్మభూమితో ప్రతి వూరు రూపురేఖలు మారిపోతున్నాయి. రోడ్లు, డ్రయిన్లు, తాగునీరు, విద్యుత్, విద్య, వైద్యం అన్ని మౌలిక వసతులు ఏర్పడుతున్నాయి. మనం చేస్తున్న పనుల పట్ల ప్రజల్లో పూర్తి సంతృప్తి ఉంది. మూడున్నరేళ్ల నిరంతర శ్రమ ఫలితాలు అన్నిచోట్ల కనిపిస్తున్నాయి అని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. శనివారం తన నివాసం నుంచి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. సమస్యల పట్ల ప్రజల్లో అవగాహన పెరిగిందని, అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం పెరిగిందని, స్పష్టత వచ్చిందని, వారిలో సానుకూలత హెచ్చిందంటూ, ఇది ఎంతో శుభపరిణామంగా ముఖ్యమంత్రి తెలిపారు. జన్మభూమి తొలిరోజున 3లక్షల మంది పాల్గొంటే 4వరోజున 6.54లక్షల మంది పాల్గొన్నారని, మిగిలిన రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తి కనిపించాలని ఆకాంక్షించారు. గత 4రోజుల్లో 4,68,063 ఫిర్యాదులు వచ్చాయంటూ, వాటిలో 1,52,444 ఫిర్యాదులు మాత్రమే అప్ లోడ్ చేయడంపై అసంతృప్తి ప్రకటించారు. అనంతవురంలో 85శాతం ఫిర్యాదులు అప్ లోడ్ చేశారని, మిగిలిన జిల్లాలు కూడా ఆ స్థాయికి చేరాలన్నారు. వచ్చిన ప్రతి ఫిర్యాదును రియల్ టైంలో అప్ లోడ్ చేయాలని, రియల్ టైంలో పరిష్కరించాలని ఆదేశించారు.

ప్రజా భాగస్వామ్యం డెడ్లీ కాంబినేషన్

వ్యవస్థల సామర్థ్యం పెంపు, ప్రజా భాగస్వామ్యం డెడ్లీ కాంబినేషన్‌గా ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఎంతమందికి వీలైతే అంతమందికి న్యాయం చేయాలన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే అసంతృప్తికి దారితీస్తుందని, సమస్యలు, ఫిర్యాదుల పరిష్కారమే ప్రజా సంతృప్తికి కొలమానంగా పేర్కొన్నారు. ఇప్పటివరకు 34,060 పశువైద్య శిబిరాలు నిర్వహించారు. 6,24,000 పశువులకు చికిత్స అందించారు. వీటివల్ల రైతులకు, పశుపోషకులకు ఎంతో ప్రయోజనం ఉంటుంది. అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేసి ప్రజల ఆదరాభిమానాలు పొందాలి. కేవలం వైద్య శిబిరాలు నిర్వహణతో సరిపెట్టుకోవద్దు. ఆయా గ్రామాలలో ఏ వ్యాధి ఎక్కువగా ఉందో పరిశీలించి అందుకు కారణాలు అన్వేషించి,వ్యాధుల సమూల పరిష్కారం కోసం కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

వినూత్నంగా ఆలోచిస్తే సుసాధ్యం

మాకు మంచి జరుగుతుందనే భావన ప్రజల్లో రావడం శుభపరిణామం. బాధ్యతతో పనిచేస్తే ఊహించని ఫలితాలు వస్తాయి. సమర్థంగా పనిచేస్తే ఏదీ అసాధ్యం ఉండదు, ప్రతిదీ సాధ్యమే అని ముఖ్యమంత్రి అన్నారు. నరేగా ఎన్నో ఏళ్లుగా అమల్లో ఉన్నా సక్రమంగా వినియోగించు కోలేక పోయిన విషయం గుర్తుచేశారు. కన్వర్జన్స్ తో నరేగా ద్వారా 22శాఖల్లో అద్భుత ఫలితాలు సాధించామని,ప్రతి గ్రామంలో ఆస్తులు సృష్టించామని ప్రస్తావించారు. వినూత్నంగా ఆలోచిస్తే అసాధ్యాలను కూడా సుసాధ్యం చేయవచ్చునంటూ, అందుకు నరేగా సమర్ధ వినియోగమే ఉదాహరణగా పేర్కొన్నారు.

దేశంలో మనమే ముందుండాలి

విద్యుత్ రంగంలో, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ రంగంలో దేశంలో ఆంధ్రప్రదేశ్ ముందుండాలన్నదే తన ఆకాంక్షగా ముఖ్యమంత్రి పేర్కొన్నారు. నూరు శాతం గృహాలు విద్యుదీకరణ జరిగిన 3వ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. 8,500 మెగావాట్ల విద్యుత్ అదనంగా ఉత్పత్తిచేశాం. అందులో 5వేల మెగావాట్లు సౌర, పవన విద్యుత్ ఉంది. ప్రపంచంలో అతిపెద్ద సోలార్ పార్క్ కర్నూలులో నెలకొల్పాం. రైతులపై భారం పడకుండా ఎనర్జీ పంప్ సెట్స్ లక్ష ఇవ్వాలని టార్గెట్ పెట్టుకున్నాం. ఇప్పటికే 10వేలు ఇచ్చాం. సోలార్ పంప్ సెట్స్ 25వేలు పంపిణీ చేశాం. టి అండ్ డి లాసెస్ 9.7శాతానికి తగ్గించాం. దీనిని 6 శాతానికి తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం అని ప్రస్తావించారు. రాజధాని అమరావతితో రాయలసీమ జిల్లాలకు రోడ్ కనెక్టివిటీ పెంచుతున్నాం. అమరావతి చుట్టూ అవుటర్ రింగ్ రోడ్ వస్తోంది. ఓర్వకల్, దగదర్తి విమానాశ్రయాలు 2019కల్లా పూర్తికానున్నాయి. భోగాపురం భూసేకరణ పురోగతిలో ఉంది. ఫైబర్ గ్రిడ్ లక్ష కనెక్షన్లు ఇచ్చారు. కోటి ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రాష్ట్రంలో ఇన్ ఫ్రాస్ట్రక్చర్ పెంవునకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చి కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు.



4వరోజు జన్మభూమిపై ప్రజాభిప్రాయం ఇదే

జన్మభూమిలో అధికారులు పాల్గొన్నారా అని అడిగితే 95శాతం అవునని, 5శాతం లేదని జవాబిచ్చారు. సమస్యలపై అధికారుల స్పందన బాగుందా అని అడిగితే 73శాతం అవునని, 27శాతం లేదని అన్నారు. డిబేట్ అంశంపై చర్చ అర్ధమైందా అంటే 87శాతం అవునని, 13శాతం లేదని అన్నారు. జన్మభూమి మీకు ఉపయోగంగా ఉందా అన్న ప్రశ్నకు 86శాతం అవునని, 14శాతం లేదని అన్నారు. పింఛన్లు సక్రమంగా అందుతున్నాయా అంటే 69శాతం అవునని,31శాతం లేదని అన్నారు.రేషన్ కార్డులు వచ్చాయా అని అడిగితే 67శాతం అవునని, 33శాతం లేదని అన్నారు.చంద్రన్న బీమాపై సంతృప్తిగా ఉన్నారా అంటే 71శాతం అవునని, 29శాతం లేదని జవాబిచ్చారు.వైద్య శిబిరాలు బాగున్నాయా అంటే 56శాతం అవునని, 44శాతం లేదని అన్నారు. పశువైద్య శిబిరాలపై 52శాతం బాగుందని, 48శాతం బాగాలేదని అన్నారు. జన్మభూమి కమిటీల భాగస్వామ్యంపై 61శాతం బాగుందని, 17శాతం బాగాలేదని, 22శాతం జరగలేదని అన్నారు. అర్జీల పరిష్కారంపై సంతృప్తిగా ఉన్నారా అంటే 50శాతం అవునని, 50శాతం లేదని అన్నారు. దీనినిబట్టి ఫిర్యాదుల పరిష్కారంపై ప్రజల్లో మరింత సంతృప్తి తీసుకురావాల్సి వుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.ప్రజలనుంచి అందుతున్న ప్రతి ఫిర్యాదును రియల్ టైంలో పరిష్కరించాలని ఆదేశించారు.



4వరోజు టాప్ టెన్ మండలాలు,గ్రామాలు ఇవే

ఆచంట, ముమ్మిడివరం, పెద్దాపురం, రాజోలు, వెలిగోడు, చాగల్లు, తణుకు, అనపర్తి, రాయవరం, కొండాపురం, బి.కొత్తకోట, ములకలచెరువు,లక్ష్మీ నరసంపేట, బ్రహ్మంగారి మఠం మండలాలు 4వరోజు ముందున్నాయని అన్నారు. వాటి స్థాయికి మిగిలిన మండలాలు కూడా చేరాలని, పరస్పరం పోటీబడాలని అన్నారు. నిడదవోలు, గరిసపూడి, కశింకోట, కలిగిరి, బొమ్మన కొండూరు, రాచర్ల, సంతమాగులూరు, తంగెడమల్లి గ్రామాలు 4వరోజు జన్మభూమిలో ముందున్నాయని తెలిపారు. మిగిలిన గ్రామాలు కూడా ఒకదానితో మరొకటి పోటీబడాలని అన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో ప్రణాళికా శాఖ, విద్యుత్, ఐటి, రియల్ టైం గవర్నెన్స్ శాఖల అధికారులు సంజయ్ గుప్తా, అజయ్ జైన్, విజయానంద్, అహ్మద్ బాబు తదితరులు, వివిధ జిల్లాల కలెక్టర్లు, నోడల్ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

'పదవి పొడిగింపు కోసం గవర్నర్ పాట్లు'



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఉమ్మడి తెలుగు రాష్ట్రాల గవర్నర్ నర్సింహన్ తన పదవికాలాన్ని పొడగించుకునేందుకు ఇరు రాష్ట్రాల ముఖ్య మంత్రులకు వంత పాడుతున్నారని ఏఐసీసీ కార్యదర్శి వీ.హన్మంతరావు విమర్శించారు. తన పదవికాలం పొడగింపు కోసం ఇంతలా దిగజారి వ్యవహరించిన గవర్నర్‌ను తన రాజకీయజీవితంలో చూడలేదని అన్నారు. శనివారం వీహెచ్ గాంధీభవన్‌లో విలేకర్లతో మాట్లాడుతూ గతంలో అనేక విషయాలపై గవర్నర్‌కు ఫిర్యాదు చేసినా, ఏనాడు స్పందించలేదన్నారు. మంత్రి కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకోవాలని వీహెచ్ హెచ్చరించారు. ప్రతిపక్షనేతల్ని చులకన చేసి మాట్లాడడం కరెక్టు కాదన్నారు. తెలంగాణ ఏర్పాటు కోసం కాంగ్రెస్‌పార్టీ త్యాగం చేసింది తప్పిస్తే, ఏనాడు ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబం త్యాగాలు చేసింది లేదన్నారు. పాతబస్తీలో మెట్రోపై ముఖ్యమంత్రి వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. కేవలం రాజకీయాలు చేస్తూ అవార్డులు తీసుకునేందుకు సమయం సరిపోవడం లేదన్నారు. మరో మారు అధికారంలోకి వచ్చేందుకు ఇప్పుడు రైతులకు నాలుగువేల నజరానా ప్రకటించారన్నారు.

'ప్రధానితో భేటీ తరువత చాలా స్పష్టత వస్తుంది'



విజయవాడ, మేజర్‌న్యూస్: ప్రధాని మోదీతో చంద్రబాబు భేటీ తర్వాత చాలా అంశాలపై స్పష్టత వస్తుందని టీడీపీ ఎంపీ కేశినేని నాని అన్నారు. హామీల అమలుకు టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుకు ప్రధాని సిద్ధంగా ఉన్నారన్నారు. ఏబీఎన్‌తో ఆయన మాట్లాడుతూ సంక్రాంతికి కేంద్రం నుంచి తీపి కబురు వచ్చే అవకాశముందన్నారు. పోలవరంపై నితిన్ గడ్కరీ సానుకూలంగా ఉన్నారని ఆయన చెప్పారు. నియోజకవర్గాల పునర్విభజన ప్రధాని చేతిలో ఉందన్నారు. రైల్వేజోన్ ఒరిస్సా రాష్ట్రంతో ముడిపడివుందని కేశినేని పేర్కొన్నారు

'శ్రీకాళహస్తిలో క్షుద్ర పూజలు జరిగాయి'



హైదరాబాద్, మేజర్‌న్యూస్: విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గాదేవి గుడిలో జరిగిన తాంత్రిక పూజల వ్యవహారంపై సిట్టింగ్ జడ్జిపై విచారణ జరిపించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత అంబటి రాంబాబు డిమాండ్ చేశారు. శనివారం పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి కుటుంబంపై తాంత్రిక పూజలు చేయించారనే ఆరోపణలు వచ్చాయని అన్నారు. శ్రీకాళహస్తిలో క్షుద్రపూజలు కూడా చేయించారని ఆరోపణలు విస్తుపోయేలా చేశాయని చెప్పారు. రాష్ట్రంలోని అనేక ప్రముఖ దేవాలయాల్లో కూడా ఈ పూజలు జరిగాయన్న ఆరోపణలు వినవస్తున్నాయని అన్నారు. తాంత్రికపూజలపై నిజనిర్ధారణ కమిటీ ప్రభుత్వానికి అనుకూలంగా నివేదిక ఇచ్చేందుకు ప్రయత్నాలు జరగుతున్నాయని ఆరోపించారు. సిట్టింగ్ జడ్జితో ఈ వ్యవహారంపై విచారణ జరిపితేనే నిజా నిజాలు బయటకు వస్తాయని చెప్పారు. ప్రభుత్వం వేసిన కమిటీ వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండబోదని పేర్కొన్నారు. సాక్ష్యాత్తు ముఖ్యమంత్రి కుటుంబమే తాంత్రిక, క్షుద్ర పూజలు చేయించడం దుర్మార్గమని అన్నారు. ముఖ్యమంత్రి తనయుడు, ఐటీ శాఖ మంత్రి లోకేశ్‌ను సీఎంగా చేసేందుకే ఇలాంటి పూజలు చేయించారని ఆరోపించారు. ఇలాంటి వ్యవహారంపై విచారణ మాత్రం తూతూ మంత్రంగా సాగుతోందన్నారు. దోషులను కాపాడేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు.



2018 సంవత్సరం 'సూర్య' డైరీని శనివారం 'సూర్య' పత్రిక ప్రధాన కార్యాలయంలో విడుదల చేసిన 'సూర్య' చైర్మన్ నూకారపు సూర్యప్రకాశరావు. చిత్రంలో పత్రిక డైరెక్టర్ కూనిరెడ్డి శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు

11వరకు వివరాలు సవరించుకోవచ్చు

టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి వాణీప్రసాద్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం నిర్వహిస్తున్న టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ (టీఆర్టీ)కి దరఖాస్తుచేసిన అభ్యర్థులు తమ వివరాలను ఈ నెల 8 నుంచి 11వ తేదీ వరకు సవరించుకోవచ్చని టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి వాణీప్రసాద్ వెల్లడించారు. దరఖాస్తులు సమర్పించిన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో పీడీఎఫ్ సవరించుకోవాలని ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. గడువుతీరిన తర్వాత అభ్యంతరాలు స్వీకరించబోమని చెప్పారు. దరఖాస్తుల స్వీకరణకు తుదిగడువు ఆదివారంతో ముగియనుండడంతో, ఈనెల 11వతేదీలోగా తమ వివరాల్ని సవరించుకోవచ్చునని అన్నారు.

ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు లేదా? : బీజేపీ

హైదరాబాద్, మేజర్‌న్యూస్: ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రజలకు ఉందని బీజేపీ నేత మామిడి అంజన్ కుమార్ తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ నిరసన దీక్ష చేపట్టితే అక్రమంగా ఆయనను నిర్భందించి జైల్లో పెట్టడం ఏ రకమైన ప్రజాస్వామ్యమో సీఎం కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మంద కృష్ణకు మద్దతుగా సంఘీభావాన్ని వ్యక్తం చేసేందుకు నిర్వహించే సమావేశాలకు అనుమతి నిరాకరించడం అప్రజాస్వామ్యం అన్నారు. ప్రశ్నించే గొంతుకను ఈ ప్రభుత్వం నొక్కి పెడుతోందని , తెలంగాణలో ప్రజాస్వామిక ఉద్యమాలపై అంకుశాన్ని బిగిస్తుందన్నారు. ఎమర్జెన్సీ కాల రాత్రుల్లో ఇందిరా గాంధీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేస్తే ఏ గతి పట్టిందో, సీఎం కేసీఆర్‌కు కూడా అదే గతి పడుతుందన్నారు. తెలంగాణలో జరుగుతున్న నైజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా మరో పోరాటానికి సన్నద్దం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఇంటర్ మీడియట్ విద్యార్థుల పూర్తి ఫీజులు చెల్లించాలి

- గత బకాయిలు రూ.1600 కోట్లు వెంటనే విడుదల చేయాలి
- బి.సి లకు 500 బిసి రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేయాలి
- వేలాదిమంది బిసి. విద్యార్థులతో భారీ ప్రదర్శన

హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఇంజనీరింగ్, మెడిసిన్, ఫార్మసీ, పి.జి., డిగ్రీ, ఇంటర్ కోర్సులు చదివే విద్యార్థులు పూర్తి ఫీజులు చెల్లించాలని బీసీ విద్యార్థులు డిమాండ్ చేశారు. గత సంవత్సరం ఫీజుల బకాయిలు బిల్లు ట్రెజరీలో పెండింగులో ఉన్న 1600 కోట్లు వెంటనే విడుదల చేయాలని, బి.సి. కాలేజీ హాస్టళ్ళకు స్వంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి జిల్లాలో బి.సి. స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేయాలని, 500 బి.సి. రెసిడెన్సియల్ పాటశాలలు ఏర్పాటు చేయాలని, భారీ ప్రదర్శనతో వేలాదిమంది బి.సి. విద్యార్థులు, బి.సి విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ అధ్వర్యంలో శనివారం తెలుగు సంక్షేమ భవనాన్ని ముట్టడించారు. ఈ ముట్టడికి ఆర్.కృష్ణయ్య ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో విద్యార్థులనుద్దేశించి కృష్ణయ్య మాట్లాడుతూ, బి.సి.లలో ఉన్న 5 గ్రూపులలో ముస్లింలకు, క్రిస్టియన్లకు, దూదేకుల, లద్దాప్, నూర్ భాషలకు అలాగే జైన్ లకు, జోరాస్ట్రియన్ల కు పూర్తి ఫీజులు ఇస్తున్నారు. కాని హిందూ మతానికి చెందినా బి.సి.లకు ఇవ్వడం లేదు. హిందువులలో పుట్టడమే నేరమా..? అని ప్రశ్నించారు. ఇది హిందూ బి.సి ల పట్ల ప్రభుత్వ వివక్షా కాదా..?యని ప్రశ్నించారు. పూర్తి ఫీజులు ఇవ్వకపోవడం వలన వేలాది మంది బీద బి.సి విద్యార్థులు ఫీజులు కట్టలేక చదువు మానుకుంటున్నారు. 2008 లో ఫీజుల రియంబర్స్ మెంటు స్కీము ప్రవేశపెట్టిన పూర్తి ఫీజులు ట్యూషన్, మరియు స్పెషల్ ఫీజులు, పరీక్షా ఫీజులతో సహా మంజూరు చేసేవారు. 2013 వరకు ఈ స్కీము పూర్తి స్థాయిలో అమలు చేశారు. కాని 2013 లో ఇంజనీరింగ్ కోర్సు వారికి 10 వేల ర్యాంకు మొత్తం ఫీజులు, ఆ తర్వాత ర్యాంకు వారికి 35 వేల గరిష్ట పరిమితి విధించడంతో బీసీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. గత బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత సంవత్సరం ఫీజుల బకాయిలు 1600 కోట్లు వెంటనే విడుదల చేయాలనీ డిమాండు చేశారు. బి.సి లకు 500 బి.సి రెసిడేన్షియల్ పాటశాలలు ఏర్పాటు చేయాలనీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీసీ నేతలు గుజ్జ కృష్ణ, నీలం వెంకటేష్, నందగోపాల్, రాజేందర్, అనంతయ్య, కుమార్, శ్రీను, సదానందం, పవన్, జి.కృష్ణ, భిక్షపతి, మహేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



'ఎకోసెన్సిటివ్ జోన్ ఎవరి ఆస్తుల విలువల కోసం?'

హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఎకోసెన్సిటివ్‌జోన్ ప్రతిపాదనతో రంగారెడ్డి జిల్లా అభివృద్ధిని కుదేలు చేయదలచుకున్నారా? అని చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ నేత కార్తీక్‌రెడ్డి ప్రశ్నించారు. ఎవరి బంధువుల భూములకు లాభం చేయడం కోసం ఈ ప్రతిపాదన చేశారని ఆయన ప్రశ్నించారు. శనివారం గాంధీభవన్‌లో కార్తీక్‌రెడ్డి విలేకర్లలతో మాట్లాడుతూ కోకాపేట, నార్సింగ్ ప్రాంతాలను ఎకో సెన్సిటివ్ జోన్ చేస్తే హైదరాబాద్ అభివృద్ధిపై ప్రభావం పడుతుందని హెచ్చరించారు. జిల్లా పరిధిలో ఉన్న జీవో నెంబర్ 111 రద్దు చేస్తామని చెప్పిన టీఆర్ఎస్ సర్కార్, ఇప్పుడు మరికొన్ని గ్రామాల్ని ఏకో సెన్సిటీవ్ జోన్ కిందకు తీసుకురావడంలో అంతర్యమేమిటనీ ప్రశ్నించారు. జీవో 111 కారణంగా ఇప్పటికే రంగారెడ్డి జిల్లా ప్రజలు నష్టపోతున్నారని, ప్రభుత్వ తాజా నిర్ణయం వల్ల రియల్ వ్యాపారం దెబ్బతినడంతోపాటు ప్రజలు ఇబ్బందులు పడుతారని కార్తీక్‌రెడ్డి అన్నారు.

పల్లె పల్లెకూ టీడీపీ

- టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేద్దాం
- పార్టీని తిరుగులేని శక్తిగా రూపొందించుకుందాం
- కార్యకర్తలే పార్టీకి కొండంత అండ
- 17 ఎంపీ, 119 ఎమ్మెల్యే స్థానాల్లో పోటీ చేద్దాం
- 2019లో తెలంగాణాలో అధికారం మనదే
- ఎన్టీఆర్ ట్రస్టు భవన్‌లో జరిగిన టీటీడీపీ సర్వసభ్య సమావేశంలో ఆ పార్టీ అధ్యక్షుడు ఎల్.రమణ

హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణాలో పల్లె పల్లెకు తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని చేపట్టి రాష్ట్రంలోని 119 శాసనసభ నియోజకవర్గాలల్లో, 17 పార్లమెంటు స్థానాల్లో పోటీ చేస్తామని టీటీడీపీ అధ్యక్షుడు ఎల్.రమణ వెల్లడించారు. పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లి తిరుగులేని శక్తిగా తయారు చేసే విధంగా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. పల్లె పల్లెకు తెలుగుదేశం పార్టీ కార్యక్రమ సన్నాహకంలో భాగంగా శనివారం ఎన్టీఆర్ భవన్‌లో ఎల్.రమణ అధ్యక్షతన రాష్ట్ర పార్టీ సర్వసభ్య సమావేశంలో పొలిట్‌బ్యూరో సభ్యులు, కేంద్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అధికార ప్రతినిధులతో పాటు పలవురు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ వర్ధంతి జనవరి 18నుండి పార్టీ ఆవిర్భావ రోజు మార్చి 29వరకు పల్లె పల్లెకు టీడీపీ కార్యక్రమాన్ని తీసుకోవాలని గత డిసెంబర్‌లో నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా టీటీడీపీ కార్యక్రమాలపై చంద్రబాబు టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడినట్లు రమణ తెలిపారు. గ్రామాలల్లో పల్లె పల్లెకు, మున్సిపాల్టీలలో వాడవాడకు, డివిజన్‌లలో బస్తీ బస్తీకి తెలుగుదేశం పార్టీ ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించడం జరిగిందన్నారు.తెలంగాణలో తెలుగుదేశం ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఒక వైపు వివరిస్తూనే..మరోవైపు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేద్దామని పార్టీ నేతలకు సూచించారు. ఖాళీగా ఉన్న పదవులను ఏకాభిప్రాయం ద్వారా నిర్ణయిస్తామని తెలిపారు. టీటీడీపీ మంచి కార్యక్రమాలను చేస్తుందని, తన సహకారం పూర్తిగా ఉంటుందని చంద్రబాబు చెప్పినట్లు తెలిపారు. పల్లె పల్లెకు తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని విజయవంతం చేసుకుందామని రమణ పిలుపునిచ్చారు. మోత్కుపల్లి నర్సింహులు మాట్లాడుతూ సమస్యలతో ఉన్నవాడే లీడర్ అవుతారని అన్నారు. ఏ నాయకుడు పోయినా...పార్టీకి జరిగిన నష్టం ఏమీలేదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం 40లక్షల ఇళ్లు కడితే..టీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం 1746ఇళ్లను మాత్రమే నిర్మించిందని మోత్కుపల్లి చెప్పారు. టీడీపీ పుట్టిందే అణగారిన వర్గాల కోసమని, అలాంటి పార్టీని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లమన్నందుకు మందకృష్ణను అరెస్టు చేసి జైల్లో పెట్టిన టీఆర్ఎస్ ప్రభుత్వం దళితుల ఉసురుపోసుకుంటోందని అన్నారు. గవర్నర్ కూడా మందకృష్ణపై ఆరోపణలు చేయడం బాధాకరం అన్నారు. అందరినీ మోసం చేసిన టీఆర్ఎస్ పార్టీ ఏ విధంగా మళ్లీ అధికారంలోకి వస్తుందని ఆయన ప్రశ్నించారు. రమణ నాయకత్వంలోని పార్టీ ఏ నిర్ణయం ప్రకటించినా అందరు ముందుకు వచ్చి పనిచేయాలని మోత్కుపల్లి సూచించారు. జాతీయ పార్టీ ఉపాధ్యక్షుడు, ఎంపీ గరికపాటి మోహన్‌రావు మాట్లాడుతూ 2019 ఎన్నికలల్లో ప్రాంతీయ పార్టీలే కీలకం కాబోతున్నాయని తెలిపారు. ఒక జాతీయ పార్టీ చేసిన సర్వేలో రాష్ట్రంలో టీడీపీకి 8నుంచి 26శాతం వరకు ఓటింగ్ ఉందని తేలిందన్నారు. నాయకులు వీడిన నియోజకవర్గాలలోనే ఈ ఓటింగ్ శాతం ఉందని ఆ సర్వేలో తెలిందని చెప్పారు. టీడీపీ జాతీయ స్థాయిలో కీలకం కాబోతున్నదని జాతీయ నేతలతో



చర్చ జరుగుతున్నదని మోహన్‌రావు వెల్లడించారు. దేశ, రాష్ట్ర రాజకీయాలు టీడీపీ చుట్టూ తిరిగే రోజులు రాబోతున్నాయని ఆయన జోస్యం చెప్పారు. 14 ఏళ్లుగా రాష్ట్రంలో పార్టీ అధికారంలో లేకున్నా 500మందికి పైగా సర్వసభ్య సమావేశానికి హాజరయ్యారంటే అదీ తెలుగుదేశం పార్టీ గొప్పతనమని ఆయన స్పష్టం చేశారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ ప్రభుత్వానికి తోడుగా గవర్నర్ కూడా ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. గవర్నర్ ప్రభుత్వానికి అంబాసిడర్‌గా పనిచేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ కార్యకర్తల్లో నూతనోత్తేజం వచ్చే విధంగా పల్లె పల్లెకు తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని చేపడదామని ఆయన తెలిపారు. జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇ.పెద్దిరెడ్డి మాట్లాడుతూ పల్లె పల్లెకు టీడీపీ కార్యక్రమ విధివిధానాలను వివరించారు. 17పార్లమెంటు నియోజకవర్గాలకు పరిశీలకులు, కో-ఆర్డినేటర్లను నియమించుకున్నామని, రెండు పార్లమెంటు స్థానాలకొరకు కేంద్ర కార్యాలయంలో ఒక కో-ఆర్డినేటర్‌ను నియమించామని, వారికి సహాయకులుగా 20మంది యువకులను నియమిస్తున్నామని తెలిపారు. ఇంచార్జీలు లేనిచోట్ల పరిశీలకులుగా నియమించి పార్టీ కార్యక్రమాలను చేపడతామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, బక్కని నర్సింహులు, కొత్తకోట దయాకర్ రెడ్డి, లక్ష్మణ్ నాయక్, చాడ సురేష్ రెడ్డి, ఎం.అమర్‌నాథ్ బాబు, సామ భూపాల్ రెడ్డి, పాల్వాయి రజనీకుమారీ, బుచ్చిలింగం, మల్లయ్య యాదవ్, డి.శ్రీశైలం, రమాదేవి, బండ్రు శోభారాణి, నన్నూరి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంకల్పయాత్ర 54వ రోజు సాగిందిలా...



చిత్తూరు, మేజర్‌న్యూస్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర చిత్తూరు జిల్లాలో విజయవంతంగా కొనసాగుతోంది. శనివారం 54వ రోజు వైఎస్ జగన్ పాదయాత్ర గొడ్లవారిపల్లి శివారు నుంచి ప్రారంభమైంది. వైఎస్ జగన్ వెంట నడిచేందుకు వైసీపీ కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. వారందరితో కలిసి జగన్ ముందుకు సాగారు. శ్రీనివాస పురం, చాల్లవారిపల్లి మీదగా కల్లూరు వరకూ వైఎస్ జగన్ ప్రజా సంకల్పయాత్ర కొనసాగింది. కల్లూరులో మైనార్టీల ఆత్మీయ సదస్సులో వైఎస్ జగన్ పాల్గొని ప్రసంగించారు.

సంపాదకీయం

editpage@suryaa.com

"ట్రంప్ ఇంతవరకు ఆఫ్ఘన్‌లో టెర్రరిజం గూర్చి తప్ప భారత్‌లోకి సీమాంతర ఉగ్రవాదం గూర్చి మాట్లాడిన సందర్భం లేదు. ట్రంప్ ఈ ప్రకటన చేయుడానికి ముందు అమెరికా, పాకిస్థాన్ అధికారుల మధ్య తీవ్రవాగ్వివాదం చెలరేగింది. అంతేగాక టెర్రరిజంతో పాకిస్థాన్‌కున్న సంబంధాల నేపథ్యంలో ఆ దేశంతో తమకున్న మైత్రిస్థాయిని తగ్గించుకుంటున్నామని అమెరికా స్పష్టంచేసింది. ఆఫ్ఘనిస్థాన్‌లో టెర్రరిజంపై పోరులో తమకు సహకరిస్తూ, మరోవైపు అదే టెర్రరిస్టు వర్గాలను ప్రోత్సహించడం ద్వారా పాకిస్థాన్ ద్వంద్వవైఖరితో వ్యవహరిస్తోందని ఐక్యరాజ్యసమితిలో అమెరికా రాయబారి నిక్కి హేలీ ఆరోపించారు. గత ఒకటిన ట్రంప్ చేసిన ట్వీట్‌లో కొంత సరళత్వం కనిపించింది. పాకిస్థాన్ అసత్యాలతో తమను మోసగిస్తోందని ట్రంప్ వ్యాఖ్యానించారు. తద్వారా అమెరికా నేతలను మూర్ఖులుగా భావించిందని అన్నారు. కాగా, అమెరికా ప్రకటన పట్ల పాక్ తీవ్ర విచారం వ్యక్తంచేసింది. ఆఫ్ఘనిస్థాన్‌లో అమెరికా సైన్యంతో కలిసి చేసిన పోరాటంలో తమ సైనికుల్ని కూడా నష్టపోయిన విషయాన్ని సమావేశం గుర్తుచేసింది."

పాక్ ఉగ్రవాదంపై ట్రంప్ ఉక్కుపాదం

'అమెరికా గడచిన 15 సంవత్సరాల్లో పాకిస్థాన్‌కు తెలివితక్కువగా 33 బిలియన్ డాలర్లపైగా సహాయం అందజేసింది. వారు అబద్ధాలు, దగా తప్ప మనకు మరేమీ బదులివ్వలేదు, మన నాయకులను అవివేకులనుకున్నారు. వారు టెర్రరిస్టులకు సురక్షిత స్వర్గం కల్పించారు. మనం ఆఫ్ఘనిస్థాన్‌లో ఎటువంటి తోడ్పాటు లేకుండా వేటాడుతున్నాం...' ఇదీ ట్రంప్ నూతన సంవత్సర ఆరంభంలో చేసిన ట్వీట్. అమెరికా పాకిస్థాన్‌లది ఏడు దశాబ్దాల అనుబంధం. ఆఫ్ఘనిస్థాన్‌పై బుష్ ప్రభుత్వం దురాక్రమణ యుద్ధానికి ఒడిగట్టిన 2001 నుండి ఇచ్చిన సహాయాన్నే ట్రంప్ ప్రస్తావించారు. ఆఫ్ఘన్‌లోని అమెరికా, దాని మిత్రదేశాల సైన్యాలకు ఆయుధాలు, ఆహారం తదితర సరఫరాలు పాకిస్థాన్ గుండా వెళుతుండేవి. అందుకుగాను అమెరికా ప్రభుత్వం పాకిస్థాన్‌కు ఆర్థిక సహాయం అందించేది. అది క్రమంగా తగ్గుతూ వచ్చింది. పాకిస్థాన్ భూభాగం ఉపయోగించుకుంటూ ఆఫ్ఘన్‌లో టెర్రరిస్టు చర్యలకు పాల్పడుతున్న హక్కానీ గ్రూపును ఏరివేయాలన్న అమెరికా ఆదేశాన్ని పాక్ పాలకులు పాటించకపోగా, ఆఫ్ఘన్‌లో తమ వ్యూహాత్మక ప్రయోజనాల సాధనకై ఆ గ్రూపును ఉపయోగించుకుంటుందనేది వాషింగ్టన్ ప్రధాన ఆరోపణ. ట్రంప్ ప్రభుత్వం ప్రకటించిన జాతీయ భద్రత వ్యూహాత్మక పత్రంలో పాకిస్థాన్ భూభాగంనుంచి పనిచేస్తున్న మిలిటెంట్లతో సహకరించటంలో ఉన్న ప్రమాదాల గూర్చి పాకిస్థాన్‌ను హెచ్చరించింది. తన భూభాగం నుంచి కార్యకలాపాలు సాగిస్తున్న మిలిటెంట్, టెర్రరిస్టు గ్రూపులపై నిర్ణయాత్మక చర్య తీసుకునేటట్లు పాకిస్థాన్‌పై ఒత్తిడి తేవాలని ఆ పత్రం కోరింది. టెర్రరిజాన్ని అణచివేయటంలో తమ ఆదేశాలను పాకిస్థాన్ పాటించటం లేదని ఆగ్రహించిన ట్రంప్ తన ఉపాధ్యక్షుడు మైక్ పెన్స్ ద్వారా పాకిస్థాన్‌కు బహిరంగంగా హెచ్చరిక జారీ చేయించారు. ఈ మధ్యలో వాషింగ్టన్‌లో అమెరికాపాకిస్థాన్ అధికారుల మధ్య చర్చలు జరిగాయి. అయినా బహిరంగ హెచ్చరిక జారీ చేయటం మిత్రుల మధ్య మంచి పద్ధతి కాదని పాకిస్థాన్ ప్రతిస్పందించింది. అమెరికా భారత్‌పట్ల పక్షపాతం వహిస్తోందని పాకిస్థాన్ జాతీయ భద్రతా సలహాదారుల నస్సీర్‌ఖాన్ జంజువా ఆరోపించారు. తమ సైనిక సహాయాన్ని తన సొంత సైన్యం ఆధునికీకరణకు పాకిస్థాన్ ఉపయోగించుకుంటుందనేది మరో ఆరోపణ. ట్రంప్ హెచ్చరికకు తక్షణ కవ్వింపు ఏమిటో తెలియకపోయినా, ఆఫ్ఘన్ విషయంలో పాకిస్థాన్ తమను దగా చేస్తున్నదన్న భావన నుండి ఇది ఉత్పన్నమైనట్లు కనిపిస్తున్నది. ఇదిలావుండగా బలమైన వ్యూహాత్మక, రక్షణ భాగస్వామిగా భారత్ ఆవిర్భావాన్ని మేము స్వాగతిస్తున్నాం. భారత్‌తో మా వ్యూహాత్మక, రక్షణ సహకారాన్ని విస్తరించుకుంటాం. భారత్‌ను అమెరికాకు ప్రధానమైన రక్షణ భాగస్వామిగా పరిగణిస్తూ ఆ ప్రాంతమంతటా వృద్ధి చెందుతున్న భారత్ సంబంధాలను బలపరుస్తాం అని జాతీయ భద్రతా పత్రం చెప్పింది. ఆర్థిక, సైనిక శక్తిగా ఎదుగుతున్న చైనాను ఎదుర్కొనే వ్యూహంలోకి భారత్‌ను లాగటం అమెరికా అసలు ఎత్తుగడ. టెర్రరిజం విషయమై పాకిస్థాన్‌కు ట్రంప్ హెచ్చరిక జారీచేయగానే అది మోడీ దౌత్యానికి విజయమంటూ కొందరు సంబరపడుతున్నారు. ట్రంప్ ఇంతవరకు ఆఫ్ఘన్‌లో టెర్రరిజం గూర్చి తప్ప భారత్‌లోకి సీమాంతర ఉగ్రవాదం గూర్చి మాట్లాడిన సందర్భం లేదు. ట్రంప్ ఈ ప్రకటన చేయుడానికి ముందు అమెరికా, పాకిస్థాన్ అధికారుల మధ్య తీవ్రవాగ్వివాదం చెలరేగింది. అంతేగాక టెర్రరిజంతో పాకిస్థాన్‌కున్న సంబంధాల నేపథ్యంలో ఆ దేశంతో తమకున్న మైత్రిస్థాయిని తగ్గించుకుంటున్నామని అమెరికా స్పష్టంచేసింది. ఆఫ్ఘనిస్థాన్‌లో టెర్రరిజంపై పోరులో తమకు సహకరిస్తూ, మరోవైపు అదే టెర్రరిస్టు వర్గాలను ప్రోత్సహించడం ద్వారా పాకిస్థాన్ ద్వంద్వవైఖరితో వ్యవహరిస్తోందని ఐక్యరాజ్యసమితిలో అమెరికా రాయబారి నిక్కి హేలీ ఆరోపించారు. గత ఒకటిన ట్రంప్ చేసిన ట్వీట్‌లో కొంత సరళత్వం కనిపించింది. పాకిస్థాన్ అసత్యాలతో తమను మోసగిస్తోందని ట్రంప్ వ్యాఖ్యానించారు. తద్వారా అమెరికా నేతలను మూర్ఖులుగా భావించిందని అన్నారు. కాగా, అమెరికా ప్రకటన పట్ల పాక్ తీవ్ర విచారం వ్యక్తంచేసింది. ఆఫ్ఘనిస్థాన్‌లో అమెరికా సైన్యంతో కలిసి చేసిన పోరాటంలో తమ సైనికుల్ని కూడా నష్టపోయిన విషయాన్ని సమావేశం గుర్తుచేసింది. అయితే, అమెరికా ఆర్థికసాయం నిలిపివేయడం పాక్‌కు అనూహ్యమైనది కాదు. గత మే నెలలోనే 2018లో అందించాల్సిన వార్షిక సాయంలో 100 మిలియన్ అమెరికా డాలర్ల సాయాన్ని నిలిపివేసిన విషయం విదితమే. అయితే, అమెరికా ఆర్థికసాయం నిలిపివేయడం పాకిస్థాన్‌కు కలవరం కాకపోయినా పాక్‌తో సంబంధాలు తగ్గించుకోవాలని అమెరికా నిర్ణయం మాత్రం కలవరం కలిగించే అంశమే. ఆధిపత్యం కోసం తహతహలాడుతున్న ట్రంప్ అధికారం స్వీకరించిన నాటి నుంచి శాంతి పంథాను వదిలి సమరపంథానే ఎన్నుకుంటున్నారు. అమెరికా సొత్తు మొత్తాన్నీ చైనా ఎగరేసుకుపోతోందని ఆక్రోశించారు. అందుకే అమెరికాలో చైనా వస్తువుల్ని బహిష్కరించాలని పిలుపునిచ్చారు. పాకిస్థాన్ వ్యవహారైశెలిపై భారత్ ఎంత మొత్తుకున్నా మొదట వినిపించుకోకుండా పాకిస్థాన్ కొమ్ముకాచిన ఆయన ప్రస్తుతం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. అధికారం స్వీకరించినప్పటి నుంచి ఆయన ఎన్నో ఏక పక్ష నిర్ణయాలతో అమెరికాను బోనులో నిలిపే యత్నాలు చేస్తూనే ఉన్నా రు. భారత్, రష్యాలతో మైత్రికి చైనా ఎదురుచూస్తున్న సమయంలో మారే భౌగోళిక ఆధిపత్యాన్ని సహించలేక వేస్తున్న ఎత్తుల్లో పాకిస్థాన్‌కు సాయాన్ని నిలిపేయడం ఒక భాగంగానే పరిగణించాలి. జెరూసెలంలో రాయబార కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించిన నేపథ్యంలో ఐక్యరాజ్యసమితిలో చైనా, భారత్, రష్యాల వాణితో అమెరికాకు దిమ్మతిరిగింది. తాను తీసుకున్న నిర్ణయం ఇంత తీవ్ర పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తుందని తెలుసుకుని ట్రంప్ ఈ మూడుదేశాల మధ్య మైత్రికి చిచ్చుపెట్టాలనే ఎత్తులో భాగం గానే పాక్‌పై నిర్ణయాన్ని తీసుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రపంచంలో చైనా అన్నిరంగాల్లోను ఎదురులేని శక్తిగా పెరగడం అమెరికా గుర్తించింది. తమపై ఆంక్షలు విధించాలని ఐక్యరాజ్యసమితిలో తీర్మానం ప్రవేశపెడితే చైనా, రష్యా వీటో అధికారాన్ని ప్రదర్శిస్తామని హామీ ఇచ్చినట్టు పాక్ స్పష్టంచేసింది. అయితే ఆర్థిక సాయాన్ని నిలిపివేసినంత మాత్రాన పాకిస్థాన్‌లో టెర్రరిస్టుల ప్రభావం తగ్గుముఖం పడుతుందనీ చెప్పలేం. మూడు దశాబ్దాలుగా టెర్రరిస్టులతో పెనవేసుకున్న బంధాన్ని వదులుకునేందుకు పాకిస్థాన్ సంసిద్ధంగా ఉంటుందనుకోవడం భ్రమేనని అమెరికాలో పాకిస్థాన్ మాజీ రాయబారి హుస్సేన్ హక్కనీ వ్యాఖ్యానించడం కొసమెరుపు.

విలువలు కోల్పోతున్న విశ్వవిద్యాలయాలు

మోటె చిరంజీవి, సెల్ : 9949194327

- ప్రపంచ ఆర్థిక వేదికలో భారత్‌ది 81వ స్థానం
- విద్యాప్రమాణాలు తగ్గుతున్నా పట్టని ప్రభుత్వాలు
- పార్ట్‌టైం, తాత్కాలిక ఉద్యోగులతోనే కాలయాపనలు
- విశ్వ విద్యాలయాల ప్రక్షాళన ఎప్పటికి జరిగేను?
- విసిల నియామకంలోనూ అవకతవకలేనా?



విశ్వవిద్యాలయం అనగా ఉన్నత విద్యాభ్యాసం మరియు పరిశోధనలు జరిపే విద్యాలయం.అయితే విశ్వవిద్యాలయాల్లో విద్య మరియు విద్యా ప్రమాణాలు చాలా వరకు దిన దినము తగ్గిపోతూ విశ్వ విద్యాలయాల ప్రాధాన్యత తగ్గిపోతుంది. విశ్వ విద్యాలయాలు విద్యార్థుల యొక్క ఉన్నత భవితవ్యానికి, ఉన్నత విద్యను అందించడంలో పాటుపడుతున్నాయి.

ఉన్నత విద్యను అందించడంలో మన దేశంలో ఉన్న విశ్వ విద్యాలయాలకు మంచి గుర్తింపు ఉంది. అది ఇప్పటిది కాదు ఉన్నత విద్యకు సంబంధించి ప్రపంచ ఆర్థిక వేదిక (వరల్డ్ ఎకానమిక్ ఫోరమ్) ర్యాంకింగుల్లో 138 దేశాల్లో భారత్ 81వ స్థానం సాధించింది. ఒకప్పుడు మనదేశం యావత్ ప్రపంచానికే దిక్సూచిగా వెలుగొందింది. నలందా, తక్షశిల వంటి విశ్వవిద్యాలయాలు 500 ఏళ్ళ క్రితమే ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుండి విద్యార్థులను ఆకర్షించాయి. అవుడు ఉన్న అత్యున్నత స్థాయి విద్యాప్రమాణాలు ఇవుడు చాలా వరకు తగ్గిపోతున్నాయి.నేటి విశ్వవిద్యాలయాల్లో విద్యా విధానం చూసినట్లైతే సమయానికి పరీక్షలు నిర్వహించక, సమయానికి ఫలితాలను అందించక విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. నేటి విద్యా విధానంలో నాణ్యత లోపించింది. సమయపాలన పాటించకుండా వారికి తోచిన సమయంలో వచ్చి పాఠాలు బోధించడం ఒకటైతే, సిలబస్ పూర్తి కాకముందే పరీక్షలు నిర్వహించడానికి టైంటేబుల్ ఇవ్వడం, దానిని పలుమార్లు వాయిదాలు వేయడం వల్ల విద్యార్థులు చాలా నష్టపోతున్నారు. అంతేకాకుండా విశ్వవిద్యాలయాల పనితీరు కూడా అధ్వాన్నంగా తయారైంది. సరియైన ఇంచార్జి లేక సరియైన పాలనాధికారులు లేక విద్యా విధానం రోజు రోజుకి తగ్గిపోతుంది.

విశ్వ విద్యాలయాలు విజ్ఞాన కేంద్రాలని పిలుస్తున్న తరుణంలో విద్యా బుద్ధులు నేర్పే అధ్యాపకుల కొరత వల్ల పార్ట్ టైం, కాంట్రాక్టు అధ్యాపకులతో విద్యా విధానం గావించి నెట్టుకొస్తున్నారు. అంటే విశ్వ విద్యాలయాలు ఎంత దీన స్థితిలో ఉన్నాయో మనము అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా విశ్వవిద్యాలయాల్లో పరిపాలన అధికారులు సరిగా లేక తరచూ యూనివర్సిటీ పరిధిలో ఏదో ఒక అల్లరి, అలజడులు జరుగుతున్నాయి. దీనికి యూనివర్సిటీలో గల ప్రొఫెసర్‌లు ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా వ్యవహరిస్తున్నారు.

విద్యా విధానంను మనం పరిశీలించనట్లయితే ఉదా జెఎన్‌యు మరియు హెచ్‌సియు వంటి వాటిలో సంవత్సరాకాలానికి సంబంధించి అకాడమిక్ ఇయర్ క్యాలెండర్స్‌ను విడుదల చేయడం, ఏ బంద్‌లు వచ్చినా దానికి అనుకూలంగా తరగుతులు నిర్వహించడం, సిలబస్ పూర్తి చేసి పకడ్బంధీగా పరీక్షలు నిర్వహించి సకాలంలో వాటి ఫలితాలను అందివ్వడం జరుగుతుంది. అయితే మిగతా యూనివర్సిటీలలో ఆ పరిస్థితి కనబడదు. ఏ బంద్ లు వచ్చినా యూనివర్సిటీలకు బంద్ ప్రకటించడం, పరీక్షలు వాయిదా వేయడం ద్వారా విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఇబ్బంది పడడం మనకు కనిపిస్తుంది. పనితీరులో కూడా చాలా తప్పులుంటున్నాయి. ప్రస్తుతం డిగ్రీ విధానంలో సిబిసిఎస్ ద్వారా సెమిస్టర్ దేశవ్యాప్తంగా నడపడం జరుగుతుంది. అయితే ఇందులో ఆయా డిపార్ట్‌మెంట్‌లలో అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది. కొన్ని డిపార్ట్‌మెంట్‌లలో అవగాహన సదస్సులు నిర్వహించలేదు. అలాంటి తరుణంలో ఆయా సబ్జెక్టులలో ఎలా పరీక్ష ఉంటుంది. ఎలా పరీక్షను నిర్వహిస్తారు. ఇంటర్నల్ మార్క్స్ మరియు ఇంటర్నల్ పరీక్షలు ఎలా నిర్వహించాలి, ఎన్ని నిర్వహించాలి, ప్రాక్టికల్స్‌లో ప్రశ్నాపత్రం ఏ విధంగా ఇవ్వాలి అనే అంశాన్ని మరిచిపోయారు. అయినా ఇంటర్నల్ పరీక్షలు ప్రాక్టికల్ పరీక్షలు అయిపోయాయి. థియరీ పరీక్షలలో కూడా అవగాహన కల్పించలేదు.వర్సిటీ ప్రాంగణాల్లో అందిస్తున్న కోర్సుల్లో విద్యార్థులు పూర్తిస్థాయిలో చేరుతున్న విశ్వవిద్యాలయ పిజి కళాశాలల్లో మాత్రం చాలా సీట్లు ఖాళీగానే ఉంటున్నాయి. ఎంబిఎ, ఎంసిఎ సీట్లు నిండటం లేదు. ఇలా చాలా కోర్సుల్లో చాలా సీట్లు ఖాళీగానే ఉన్నాయి.అడ్మిషన్ల ప్రక్రియ కూడా ఒక పద్ధతిగా జరగడం లేదు అని చెబుతున్నారు. ఒక సారి వారి సమయం ఇవ్వడం ఒకసారి సమయాన్ని తీసివేయడం అలాగే పక్కా షెడ్యూలు లేక కూడా అడ్మిషన్ ప్రక్రియలో నాణ్యత లోపించింది. పిహెచ్.డి. విషయానికొస్తే 2013 లో జరిగిన పిహెచ్.డి. ఎంట్రన్స్ ఎగ్జామ్స్‌కి కొద్ది రోజుల క్రితం అడ్మిషన్లు ప్రారంభించడం జరిగింది, కాకతీయ విశ్వవిద్యాలయంలో పిహెచ్.డి. వ్రాత పరీక్షల జరిగిన 3 సం॥ల తర్వాతే అడ్మిషన్ల ప్రక్రియ మొదలైంది అంతే కాదు పిహెచ్.డి. కోసం కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌ను పెడదామంటే విద్యార్థులు దానిని వ్యతిరేకిస్తున్నారు. అంటే మంచి జ్ఞానం కలిగిన విద్యార్థులు కాకుండా ఎవరికి పడితే వారికి పిహెచ్.డి. అడ్మిషన్ ఇచ్చే సంస్కృతి విడనాడాలి. విద్యానాణ్యత ఎందుకంటే యూనివర్సిటీలలో చాలా మట్టుకు సరియైన అధ్యాపకులు లేక పార్ట్ టైం, కాంట్రాక్టు అధ్యాపకులచే గత 1520 సంవత్సరాల నుండి విద్యాబోధనను గావిస్తున్నారు. అలాగే విద్యార్థులలో కమ్యూనికేషన్ స్కిల్స్ కూడా లేవు. ఆ దిశగా అనగా అవి పెంపొందించే దిశగా విద్యా విధానం సాగడం లేదు. క్లాసులు తీసుకున్నామా ? జీతాలు వచ్చాయా ? అనేది ఆలోచిస్తున్నారు తప్పితే యూనివర్సిటీలలో ర్యాంకులు వచ్చే దిశగా ప్రయత్నాలు చేయడం లేదు. ప్రభుత్వ కళాశాలలు, ప్రభుత్వ విశ్వ విద్యాల్లోకి తమ పిల్లలను పంపని సంపన్నులు సహజంగానే వాటిలో నాణ్యమైన విద్య అవసరాన్ని గుర్తించడంలేదు. అసలు ఆ విషయాన్ని పట్టించుకోవడం లేదు. తమ పిల్లలు చదువుకునే ఉన్నత విద్యా సంస్థలో మాత్రం ప్రామాణిక విద్యా బోధనను కోరుకుంటున్నారు. అయితే నేటి విశ్వవిద్యాలయాలలో అధ్యాపకుల కొరత నైపుణ్యాలు లేని అధ్యాపకులతో బోధన, విద్యార్థులకు విశ్వవిద్యాలయాల్లో సరియైన వసతులు లేక, వారికి మంచి బోధన అందడం లేదు అత్యధిక మార్కులు, ఉన్నత విద్యా సంస్థల్లో ప్రవేశాలే ఏకైక లక్ష్యంగా మారడంతో విద్యార్థులు శారీరకంగా, మానసికంగా కుంగిపోతున్నారు. ఈ పరిస్థితిని మెరుగు పరచడానికి అధ్యాపకులు గాని, సంబంధిత అధికారులు గాని ప్రయత్నిస్తున్న దాఖలాలు లేవు. ఉన్నత విద్యాసంస్థలు ఇలా తయారయ్యాయి. కనుకే దేశంలో గొప్ప వైజ్ఞానికులు మేధావులు రాను రాను విశ్వవిద్యాలయాల్లో కనుమరుగవుతున్నారు. విశ్వ విద్యాలయాల్లో అధ్యాపకుల కొరత చాలా ఉంది. ఉస్మానియా యూనివర్సిటీ ప్రస్తుత బోధకులు 595 ఉంటే ఖాళీలు 669, కాకతీయ యూనివర్సిటీలో 182 మంది బోధకులు ఉంటే 209 ఖాళీలు ఉన్నాయి. జెఎన్‌టియు హైదరాబాద్‌లో 210 మంది ప్రస్తుతానికి బోధకులుగా ఉంటే 199 మంది అవసరం ఉంది అనగా 199 ఖాళీలు ఉన్నాయి. జీచీఫీ ప్రస్తుతానికి 28 మంది బోధకులున్నారు. ఇంకా 28 ఖాళీలు ఖాళీగా ఉన్నాయి. మహాత్మాగాంధీ యూనివర్సిటీలో ప్రస్తుతానికి పనిచేస్తున్న శాశ్వత బోధకులు 36 మంది ఉంటే ఇంకా 34 ఖాళీలున్నాయి. పాలమూరు యూనివర్సిటీలో 63 మంది, శాతవాహన యూనివర్సిటీలో 40 మంది, తెలుగు యూనివర్సిటీలో 32 మంది, ఆర్‌జియుకెటి యూనివర్సిటీలో 146, తెలంగాణ యూనివర్సిటీలో 54 మంది అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో 30 మంది బోధకులకు ఖాళీలున్నాయి. ఇవన్నీ భర్తీ చేసేది ఎప్పుడు అనే ప్రశ్నకు సమాధానం లేదు. ఒకవేళ భర్తీ చేస్తే నిరుద్యోగులకు నీడనిచ్చిన వారవుతారు. విద్యార్థులకు మంచి విద్యాబోధన అందుతుంది. ఈ పోస్టులను భర్తీ చేస్తే నాణ్యమైన విద్యను విద్యార్థులకు మనం అందించవచ్చు. ఇప్పుడున్న గణాంకాల ప్రకారం దేశం మొత్తం మీద 759 విశ్వవిద్యాలయాలు, 37000 కళాశాలలున్నాయి. కాని యుజిసి ద్వారా నిధులు పొందియున్నది 217 విశ్వవిద్యాలయాలు అయితే, కళాశాలలు మాత్రం 28% మాత్రమే సరిపడ నిధులు కూడా విశ్వవిద్యాలయాలకు రాకపోవడం వల్ల విశ్వవిద్యాలయాల్లో సమయానికి పరీక్షలు నిర్వహించక, సరైన సమయంలో వాటి ఫలితాలను అందించక విద్యార్థులు ఒక సంవత్సర కాలాన్ని పోగొట్టుకుంటున్నారు. పరిశోధనలకు, పరిశోధక విద్యార్థులకు నిధులను చాలా తక్కువగా కేటాయించడం వల్ల మనదేశ యువత బయటి దేశాలలో పరిశోధనలు చేసి మంచి పేరు తెచ్చుకుంటున్నారు. కానీ మనదేశంలో ఆ పరిస్థితి లేదు. ఉన్నా కాని అర కొర వసతులతో తన పరిశోధనను పూర్తి చేస్తున్నాడు. (తరువాయి రేపు)

చరిత్రలో ఈరోజు

జనవరి 7


జననాలు
1935: శశికళ కకొడ్కర్, గోవా రాజకీయ నాయకురాలు.
1937: దొడ్డపనేని ఇందిర, ప్రముఖ రాజకీయవేత్త
1950: శాంతా సిన్హా, సంఘ సంస్కర్త, బాల కార్మికుల సేవకురాలు
1972: ఎస్.పి.బి.చరణ్, చలనచిత్ర నేపథ్యగాయకుడు, నటుడు,

మరణాలు
1950: పెండ్యాల వేంకట సుబ్రహ్మణ్యశాస్త్రి, పండితులు
2008: ప్రమోద్ కరణ్ సేథీ, జైపూర్ పాదం సృష్టికర్త.
2016: ముఫ్తీ మహమ్మద్ సయ్యద్ జమ్మూకాశ్మీర్ ముఖ్యమంత్రి.

పెండ్యాల వెంకట సుబ్రహ్మణ్యశాస్త్రి

పెండ్యాల వెంకట సుబ్రహ్మణ్యశాస్త్రి (నవంబరు 5, 1877–జనవరి 7, 1950) ప్రముఖ సంస్కృతాంధ్ర పండితులు, విమర్శకులు, పరిశోధకులు. సంస్కృతంలో పాండిత్యాన్ని సంపాదించారు. కాకినాడలోని పిఠాపురం మహారాజావారి కళాశాలలో ఆంధ్రోపన్యాసకులుగా నియమితులయ్యారు. పిఠాపురం మహారాజారావు వేంకట కుమార మహీపతి సూర్యారావు పెండ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రిని ప్రాచీనాంధ్రగ్రంథ సంపాదనకై నియమించారు. మైసూరు, మద్రాసు, తంజావూరువంటి ప్రాంతాలతో పాటుగా పలుతెలుగు ప్రాంతాల్లో తిరిగి విలువైన గ్రంథాల నెన్నిటినో సంపాదించారు. వీరు ప్రాచీన సంస్కృత వాఙ్మయాన్ని ఒక నూతనరీతిలో పరిశోధన చేసి మంచి విమర్శకులుగా పేరుపొందారు. వీరి కృషి ఫలితంగా మహాభారత చరిత్ర (1923) అనే విమర్శన గ్రంథం వెలువడింది.

ఎస్‌పి చరణ్



శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం చరణ్‌ను ప్రముఖంగా ఎస్.పి.బి.చరణ్‌గా పిలుస్తారు. జననం జనవరి 7, 1972. ఈయన భారతీయ చలనచిత్ర నటుడు, నిర్మాత, మరియు నేపథ్యగాయకుడు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఈయన ప్రధానంగా తమిళ చిత్ర పరిశ్రమలో పనిచేస్తున్నారు. ఇతను ప్రముఖ భారతీయ గాయకుడు ఎస్.పి. బాల సుబ్రహ్మణ్యం కుమారుడు, అతను మొదట తమిళ, తెలుగు సినిమా పరిశ్రమ నేపథ్య గాయకునిగా పనిచేసారు.

ఇతను 2000 కన్నడ చిత్రం హుడుగిగాగితో నటుడిగా మారాడు. 2008 చిత్రం సరోజలో నటనకు బాగా గుర్తింపు పొందారు. ఇతను స్థాపించిన చిత్ర నిర్మాణ సంస్థను కాపిటల్ సినిమా వర్క్స్ అంటారు. 2007లో కల్ట్ (సూపర్) హిట్ కొట్టిన చెన్నై 600028 చిత్రంతో సహా అనేక చిత్రా లను నిర్మిం చారు.

శాంతాసిన్హా



ఆచార్యిణి శాంతా సిన్హా, సామాజిక సేవికురాలు, సంఘ సంస్కర్త. బాల కార్మికులపై చేసిన కృషికి రామన్ మెగస్సే అవార్డు గ్రహీత. నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్‌కు చైర్ పర్సన్. పద్మశ్రీ అవార్డు గ్రహీత శాంతాసిన్హా, ఎంవీ ఫౌండేషన్ స్థాపకురాలు. శాంతాసిన్హా ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లాకు చెందినవారు. జనవరి 7వ తేదీ 1950లో పుట్టారు. బాల్యంలో సికింద్రాబాద్ సెయింట్ ఆన్స్ హైస్కూలులోనూ, కీస్ హైస్కూల్లోనూ విద్యాభ్యాసం చేశారు. 1972 సంవత్సరంలో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో రాజనీతిశాస్త్రంలో పీజీ చేసారు. 1976లో ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ అందుకున్నారు. హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా చేరారు. 1981 సంవత్సరంలో ఎంవీ ఫౌండేషన్ (మామిడిపూడి వెంకట రంగయ్య ఫౌండేషన్) స్థాపించారు.

మొదట్లో సామాజిక మార్పు కోసం, పేదలకు విద్యనందించే దృక్పథంతో ఆరంభించిన ఈ ఫౌండేషన్ 1991 తర్వాత బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం వీధిబాలలకు విద్యా బుద్ధులు చెప్పించింది. ఈ సంస్థలో 80 వేలకు పైగా స్వచ్ఛందసేవకులు ఉన్నారు.

హిందూ మహా సమాజంలో బలపడుతున్న కుల గండాలు


–డా.డి.వి.జి.శంకరరావు, మాజీఎంపీ, పార్వతీపురం

భారత సమాజం అభివృద్ధి కుల నిర్మూలన తోనే సాధ్యమని రాజ్యాంగ నిర్మాతలు అభిప్రాయపడ్డారు. ఆధునికత పెరిగేకొద్దీ కులం గోడలు బలహీనపడతాయని ఆశించారు. అయితే దురదృష్టవశాత్తూ దేశం ఆ దిశగా పయనించడం లేదు. అందుకు పూర్తి వ్యతిరేక దిశలో కుల స్థిరీకరణ దిశగా సాగుతోంది.కులాన్ని కానీ,మతాన్ని కానీ ఒక అస్తిత్వ చిహ్నంగా భావించినంతవరకూ ఏ గొడవా లేదు.ఎవరి అభిప్రాయం వారిది అని సరిపెట్టుకో వచ్చు.అయితే ఆ పేరుతో సమాజంలో ద్వేషం పెరిగేలా చర్యలుంటే సామాజిక శాంతికి భంగకరం. అలాంటి పెడ ధోరణులు తలెత్తకుండా ప్రభుత్వాలు తగు జాగ్రత్తలు తీసు కోవాలి.అయితే ప్రభుత్వాల్ని నడిపే పార్టీలకు గానీ,ఎదురు నిలిచే పార్టీలకు గానీ ఆ చిత్తశుద్ధి లేదు.రాజకీయ పక్షాలు నిలవడానికైనా,నడవడానికైనా కులం అన్నది ఒక ఊతకర్రలా తయారైంది.అభివృద్ధి,సేవ తదితర మార్గాల ద్వారా మనగలగలడం కన్నా,సులభమార్గంలో కులాల కూడికలు,తీసివేతల కార్యక్రమాల ద్వారా అధికారం అందుకోవడమే ముఖ్యమైపోయింది.అందువల్ల దేశాన్ని కులనిర్మూలన దిశగా ముందుండి నడిపించాల్సిన రాజకీయ పార్టీలు,భాధ్యతా రహితంగా కులాల కుంపట్లను రాజేసి,తాత్కాలికంగా చలి కాచుకొంటున్నాయి.దేశానికి శాశ్వత నష్టాన్ని కలుగజేస్తున్నాయి. ఉపాధి అవకాశాలు తగ్గినపుడు సాధారణంగానే పౌరుల్లో అభద్రత నెలకొంటుంది.విద్యా,ఉద్యోగ అవకాశాలు అందరికీ పెంచేందుకు అవసరమైన వనరులు దేశంలో ఉన్నాయి. అవినీతిలేకుండా,సమర్ధవంతంగా వనరుల్ని ఉపయోగించుకోగలిగితే దేశంలో అందరికీ అభివృద్ధి ఫలాల్ని అందజెయ్యొచ్చు.ఆ రకమైన భరోసా ప్రభుత్వాలు ప్రజల్లో కలిగించాలి.ఆ నమ్మకం లోపించడం వల్లనే అభివృద్ధి చెందిన వర్గాలు కూడా రిజర్వేషన్ల కోసం అడిగే పరిస్థితులు ఉత్పన్నమౌతున్నాయి. సామాజిక సమానత్వం సాధించ డానికి ఉద్దేశించబడిన వెసులుబాట్లు రాజకీయ పక్షాల హామీలుగా మారుతున్నాయి.ఈ ధోరణి ప్రమాదకరం. మహారాష్ట్రలో కోరేగాం సంబంధిత ఆందోళనలు పూర్తిగా నివారించతగ్గవి.నిష్పక్షపాత ధోరణిలో,కొంచెం ముందుచూపుతో అక్కడి ప్రభుత్వం వ్యవహరించి వుంటే సమస్య ఏర్పడేదే కాదు.సమాజంలో కుల మతాలవారీ గొడవలు పెరగకుండా ఉండాలంటే ముందుగా రాజకీయ పక్షాల ఆలోచనా దృక్పథంలో మార్పు చాలా అవసరం.

భారతావనిని చీల్చే కుట్ర

సుద్దాల వినోద్‌కుమార్, రీసెర్చ్ స్కాలర్, ఉస్మానియా 9908312949

- భారత వాదనని చాడీలుగా భావిస్తున్న అగ్రరాజ్యం
- నైపుణ్యాన్ని కొల్లగొట్టే ప్రయత్నాలు చేస్తున్న అమెరికా
- కాశ్మీర్ నిత్య కల్లోలానికి పాక్ కారకం
- పాక్ మద్దతుతో పేట్రేగిపోతున్న ఉగ్రవాదులు
- ఐరాస శాశ్వత సభ్యత్వానికి మద్దతు హుళక్కే




అఖండ భారతాన్ని మత ప్రాతిపదికగా చీల్చుటకు కారణమైన బ్రిటిషువారి వ్యూహ చతురత మరియు జిన్నా లక్ష్యమైన మత రాజ్య స్థాపన పోరాటం ఫలితంగా భారత్–పాకిస్తాన్ రెండు దేశాలుగా ఆవిర్భవించడం జరిగింది. అప్పటినుండి ఈ రెండు దేశాల నడుమ పలు యుద్ధాలు జరగటమే గాక ఉపఖండం నిత్య ఉద్రిక్తతలకు నిరంతర కలహాలకు వేదికవుతున్నది. ముఖ్యంగా ప్రజాస్వామ్యంపై నమ్మకం లేని మతపోకడల ఆధారంగా సైనిక నియంత పాలన లోనే ఎక్కువగా కొనసాగిన ఆ దేశ వైఖరి ఆ దేశానికే కాదు, ప్రపంచానికి ప్రమాదకరమేనన్న భారత వాదనని అగ్రరాజ్యం తో సహా అనేక దేశాలు 'దాయాది దేశం పై చాడీ'గానే భావించాయే తప్ప అందులోని నిజాన్ని గ్రహించే ప్రయత్నం చేయలేదు. మారుతున్న అంతర్జాతీయ పరిస్థితుల దృష్ట్యా, అధికంగా ఉన్న మానవ వనరులను ఉత్పత్తిరంగంలో విరివిగా వాడుకొని, ప్రపంచమంతా తన చౌక ఉత్పత్తులతో ముంచెత్తుతూ విపరీతంగా ఆర్జించి, అనతి కాలంలోనే అగ్ర రాజ్యానికి వీలుగా అన్ని రంగాల్లోనూ దూసుకుపోతున్న డ్రాగన్ దేశం చైనా సవాలు విసురుతున్నది. గడచిన కొంతకాలంగా చైనా కూడా సైనిక, రక్షణ రంగ, ఆయుధ, అంతరిక్ష, వస్తూత్పత్తి రంగాలలో మంచి వృద్ధితోపాటు మంచి ఆర్థికాభివృద్ధితో ఆసియాలో పెద్దన్న పాత్రకై ఉబలాటపడుతూనే, ప్రపంచములోనే తనకంటూ ప్రత్యేక స్థానానికీ ఉవ్విళ్లూరుతున్నది. అంతేకాకుండా సోవియట్ యూనియన్ పతనానంతరం అగ్రరాజ్యం అమెరికాకు ఎదురు లేని స్థితి క్రమంగా చైనా ఎదుగుదలతో మారుతున్నది. ముఖ్యంగా చైనా కూడా పాకిస్తాన్ పట్ల అమితమైన ప్రేమను చూపుతూ అన్ని విషయాల్లోనూ వెన్నుదన్నుగా ఉండి (భారత్ కు ఇబ్బంది కలిగించినా సరే) ఐరాసలో ప్రధాన రక్షకుడిగా పాక్ కోసం తన వీటో అధికారం కూడా వినియోగించడం జరిగింది. అదే సమయంలో చిరకాల మిత్రులుగా వ్యవహరించిన అమెరికా పాకిస్థాన్ దేశాలు తమ వైఖరిని మార్చుకుంటున్నవి. ఉగ్రవాద నిర్మూలనకు అగ్రరాజ్యం ఏళ్లుగా అందిస్తున్న వితరణను అన్ని విధాలుగా వాడుకున్న పాకిస్తాన్ ప్రస్తుతం చైనా కు అన్ని విధాలుగా దగ్గరవుతూ అమెరికాను దూరం చేసుకుంటున్నది. అమెరికా ఒత్తిడి మరియు ఏకపక్ష పోకడలతో ఒకవైపు, అంతర్గతంగా మతవాదుల ఒత్తిడికి తట్టుకోలేక పాకిస్తాన్ ప్రభుత్వం కూడా అందుకు విరుద్ధంగా చైనాకు దగ్గరైంది. కొత్త సంవత్సరం ప్రారంభంలోనే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పాకిస్తాన్ కు చేసిన సాయం(పదిహేను సంవత్సరాలు– 2లక్షల 10 వేల కోట్లు)పై చేసిన ప్రకటన రెండు దేశాల మధ్య సంబంధాలపై కమ్ముకున్న నీలి మేఘాలను బయటపెట్టింది. దానికి స్పందనగా పాకిస్తాన్ కూడా సైనిక స్థావరంగా అంతకు ఎక్కువే అమెరికాకు సాయపడ్డామని చెపుతూనే, అవసరమైతే సాయాన్ని తిరిగి ఇచ్చేస్తామని ప్రకటించడం అసంభవమే కాని అక్కడి పరిస్థితులకు అనుగుణంగా చేసిన ప్రకటనగా దానిని భావించవచ్చు. ఆదినుండి పాకిస్తాన్ భారత్ పట్ల శతృవైఖరిని అలవరచుకొని, కాశ్మీర్ అంశాన్ని వాడుకుంటూ, అభివృద్ధి ఎజెండాను వదిలిపెట్టి, వారి పదవీ భద్రత కై భారత వ్యతిరేక వ్యాఖ్యలతో కాలం గడుపుతున్నదన్నది వాస్తవం. అందుకనుగుణంగానే అక్కడి ఉగ్రవాద స్థావరాలు, ఉగ్రవాద అగ్ర నాయకులకు అండదండలు , ఐఎస్ఐ సహకారం, కాశ్మీర్లో నిత్య కల్లోలానికి మద్దతు బయల్పడుతూనే ఉన్నవి. పాక్ పరోక్ష మద్దతుతో పేట్రేగిపోతున్న ఉగ్రవాదులతో దశాబ్ద కాలంగా భారత్ బాధపడుతున్నా, పాక్ ద్వంద్వ వైఖరి ఎండగడుతున్నా పట్టించుకోకుండా వారికే మద్దతిస్తూ వచ్చిన అగ్రరాజ్యం అమెరికా ఒక్కసారి గా మారిపోవడం భారత అనుకూల అంశమే అయినప్పటికీ పరిస్థితులపై భారత్ మరింత ఆచితూచి వ్యవహరించవలసిన అవసరం ఎంతైనా ఉంది. నిజానికి చైనా పాక్ ఎకనామికల్ కారిడార్, గ్వదర్ ఓడరేవులో చైనా స్థావరం లాంటి అంశాలతో పాటు ఉగ్రవాది హఫీజ్ సయీద్ పై చర్యలకు మోకాలడ్డుతూ పాక్ కి అభయహస్తం ఇస్తూ వస్తున్న చైనా, భారత్– చీనీ భాయి భాయి అన్న నినాదాన్ని నీళ్లకొదులుతూ, పంచశీల సూత్రాలను (1954) తుంగలో తొక్కుతూ లో సభ్యత నిరాకరణ, ఐరాస శాశ్వత సభ్యత్వానికి మద్దతు ఇవ్వక పోవడం (నిజానికి చైనా కు అవకాశమిచ్చింది భారతే), ఈశాన్య భారత్ లో నిరంతరం చొరబాట్లు, అరుణాచల్ పై పేచీ, నేపాల్ ను భారత దేశానికి వ్యతిరేకంగా చేసే ప్రయత్నం, బ్రహ్మపుత్ర నదీ జలాలపై వివాదం లాంటి అంశాలతో చైనా భారత్ కి ఇస్తున్న ప్రాధాన్యం బహిర్గతమవున్నది. నిజం నిలకడమీద తెలుస్తుంది అన్న చందంగా, మారుతున్న అగ్రరాజ్య వైఖరి మంచిదే అయినప్పటికీ దాని యొక్క పర్యవసానాలు ఉంటాయనేది భవిష్యత్తులో బోధపడుతుంది. ముఖ్యంగా ఉగ్రవాదులకు రక్షణ కవచంలా మారి(ఏ రూపంలో ఉన్నా ఉగ్రవాదం ఉగ్రవాదమే అన్న నిజం మరువరాదు) అణ్వాయుధాలను కలిగివున్న ఆ దేశానికి మరింత ఆయుధబలాన్ని అందచేసి, ఆర్థిక తోడ్పాటు అందజేసినట్లయితే, 'అగ్నికి ఆజ్యంలా' అక్కడి పాలన ఎప్పుడు ప్రజాస్వామ్య వ్యవస్థలో నుండి సైనిక నియంతల చేతిలోకి మారుతుందో చెప్పలేని పరిస్థితిలో అణ్వాయుధాల భద్రత అనేది అయోమయమే. అంతే కాకుండా ఇప్పటికే నిత్యం కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి మరీ దాడులు చేస్తున్న పాక్ మరింతగా కవ్వింపు చర్యలకు పాల్పడితే రెండు దేశాల సంబంధాలు మరింత దిగజారిపోవటం తథ్యం. కావున మారిన అగ్రరాజ్యం అమెరికా వైఖరి అటొచ్చి ఇటొచ్చి అన్న మాదిరిగా మారే పరిస్థితి ఉన్నందున భారత్ మరింత జాగరూకతతో పాటు, అంతర్జాతీయ యవనికపై పాక్ దుందుడుకు వైఖరిని, చైనా దొంగచాటు ఆక్రమిత బుద్ధిని తుత్తునియలు చేయాల్సిన అవసరం ఎంతైనా కాలేదు.

ప్రపంచ నేతల ఖాతాలు బ్లాక్ చేయం : ట్విటర్

వాషింగ్టన్ : ప్రపంచ దేశాల నేతల ఖాతాలు బ్లాక్ చేయబోమని ట్విటర్ ప్రకటించింది. వారి వ్యాఖ్యలు వివాదాస్పదంగా ఉన్నప్పటికీ దేశాధినేతల ఖాతాలు బ్లాక్ చేయబోమని, రాజకీయ అంశాలపై ప్రజల చర్చను ప్రోత్సహించవలసిన అవసరం ఉన్నది కాబట్టి ఆ పని చేయబోమని ట్విటర్ తెలిపింది. వివాదాస్పద వ్యాఖ్యలు, ఉగ్రవాదం, అభ్యంతకర, రెచ్చగొట్టే తదితర వ్యాఖ్యలను పోస్ట్ చేస్తే ట్విటర్ ఆ ఖాతాలను బ్లాక్ చేస్తుంది. అయితే, ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్‌కు దీటుగా 'శక్తిమంతమైన అణు బాంబు బటన్ నా టేబుల్‌పైనా ఉంది, అది పనిచేస్తుంది కూడా' అని ట్వీట్ చేశారు. దీనితో అభ్యంతకర వ్యాఖ్యలు పోస్ట్ చేసిన ట్రంప్ ఖాతాను ట్విటర్ ఎందుకు బ్లాక్ చేయడం లేదని కొందరు నెటిజన్లు ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో ట్విటర్ ఈ మేరకు ప్రకటన చేసినట్లు తెలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ప్రజల సంభాషణకు సహకరించడానికే ట్విటర్ ఉందని, ఈ ప్రజల సంభాషణలో ఎన్నికైన దేశాధినేతలది కీలక పాత్ర అని, ఎందుకంటే వారి ప్రభావం సమాజంలో అధికంగా ఉంటుందని ట్విటర్ తన బ్లాగ్‌లో పేర్కొన్నది. ప్రపంచ నేతల ఖాతాలు బ్లాక్ చేయడం, వల్ల ప్రజలు తెలుసు కోవలసిన ముఖ్యమైన విషయాలు దాచి ఉంచిన ట్లవుతుం దని, అవి ప్రజలు తెలుసుకోవలసిన, చర్చకు దారి తీయ వలసిన అంశాలు అని సంస్థ తెలిపింది. ఖాతా బ్లాక్ చేసినంత మాత్రాన సదరు నేత మౌనంగా ఉండరు కదా అని ట్విటర్ వ్యాఖ్యానించింది.

మోడీ సర్కార్ గొప్పలు ఏమయ్యాయి?


- ఆర్థిక వ్యవస్థ మందగమనం నిజమైంది
- జిడిపి వృద్ధి రేటు పతనం
- సిఎస్‌ఒ నివేదికపై చిద్దూ వ్యాఖ్య



మోడీ సర్కార్‌ను చిదంబరం నిలదీశారు.

న్యూఢిల్లీ: నాలుగేళ్ల కనిష్ఠానికి జిడిపి వృద్ధి రేటు పడిపోయిందని, తయారీ రంగంపై జిఎస్‌టి ప్రభావం, వ్యవసాయోత్పత్తులు తగ్గిపోవడమే ఈ పరిస్థితికి కారణమని కేంద్ర అర్థగణాంక శాఖ (సిఎస్‌ఒ) శుక్రవారం విడుదల చేసిన అంచనాలపై కేంద్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి పి చిదంబరం స్పందించారు. ఆర్థిక మంద గమనం మునుపెన్నడూ లేనంత తీవ్ర స్థాయిలో ఉందన్న భయాందోళనలు నిజమని సిఎస్‌ఒ అంచనాతో తేలిందని మోడీ సర్కార్‌ను ఆయన ఎద్దేవా చేశారు. అభివృద్ధి ఇబ్బడిముబ్బడిగా జరిగిపోతోందంటూ చాలా పెద్ద పెద్ద కబుర్లే చెప్పారని, అవన్నీ ఇప్పుడు ఆవిరైపోయాయని చిదంబరం అన్నారు. 'చక్కెర పూతలు, తెచ్చిపెట్టుకున్న ధైర్యం, హెడ్‌లైన్స్ మేనేజ్‌మెంట్ వంటివి వాస్తవం ముందు తల వంచక తప్పదు' అని చిదంబరం అన్నారు. 2015-16, 2016-17, 2017-18 సంవత్సరాల జిడిపి వృద్ధి వరుసగా 8.0, 7.1, 6.5గా ఉన్నాయని, ఈ గణాంకాలో ఆర్థిక వృద్ధి మందగించిందనడానికి నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. 'కొత్త ప్రాజెక్టుల ప్రకటనలు తగ్గిపోయాయి. తాజా పెట్టుబడులు తగ్గాయి. పెద్ద నోట్ల చలామణీ రద్దు ప్రభావం ఇప్పటికీ ఇన్‌ఫార్మల్ సెక్టర్‌పై దుష్ప్రభావం చూపుతోంది. ఉద్యోగాల కల్పన పాతాళ లోకానికి పడిపోయింది. ఎగుమతులు పడిపోయాయి. తయారీ రంగం వృద్ధి పడిపోతోంది. వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం పడింది' అని చిదంబరం గుర్తు చేశారు. గత నవంబర్‌లో 4.88గా ఉన్న రిటైల్ ద్రవ్యోల్బణం 15 నెలల గరిష్ఠానికి చేరుకుందని, పారిశ్రామిక ఉత్పత్తి మూడు నెలల కనిష్ఠానికి పడిపోయిందని ఆయన చెప్పారు. ఉద్యోగాల కల్పన అనేది బిజెపి ప్రభుత్వం అతిపెద్ద వైఫల్యంగా నిలిచిందని ఆయన తప్పుపట్టారు. 'ఇంతటి ఆర్థిక మందగమన పరిస్థితుల్లో ఉద్యోగాల సృష్టి ఎలా సాధ్యం? ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఎలా వాగ్దానం చేశారు?' అని

గోవాలో బీఫ్ వ్యాపారుల సమ్మె



ఎణజీ : గోవా రాష్ట్రంలో అధికారుల వేధింపులు, గోవధకు వ్యతిరేకంగా దాడులు చేస్తున్న ఆందోళనకారులతో విసిగిపోయిన బీఫ్ వ్యాపారులు శనివారం నుంచి సమ్మెకు శ్రీకారం చుట్టారు. బీఫ్ తినే క్రైస్తవులు, ముస్లిములు 30 శాతం మంది జనాభా నివసిస్తున్న గోవా రాష్ట్రంలో రోజుకు 30 టన్నుల వరకు బీఫ్ విక్రయించేవారు. గోవాలో విదేశీ పర్యాటకుల సంఖ్య కూడా పెరుగుతుండడంతో బీఫ్‌కు డిమాండ్ ఏర్పడింది. ప్రభుత్వం తమపై వేధింపులకు స్వస్తి చెప్పి ఆందోళనకారుల బారి నుంచి తమకు రక్షణ కల్పిస్తేనే బీఫ్ విక్రయిస్తామని గోవా రాష్ట్ర మాంసం వ్యాపారుల సంఘం అధ్యక్షుడు మన్నాబేపారి చెప్పారు. ప్రభుత్వం దిగి వచ్చే వరకూ తాము సమ్మె చేస్తామని, బీఫ్ విక్రయించేది లేదని ఆయన స్పష్టం చేశారు.

మెయ్‌జు నుంచి ఎస్6 స్మార్ట్ ఫోన్



న్యూఢిల్లీ : మెయ్‌జు తన కొత్త స్మార్ట్ ఫోన్ ఎస్6 ను త్వరలో విడుదల చేయనున్నది. దీని ధర వివరాలను సంస్థ ఇంకా ప్రకటించలేదు.మెయ్‌జు ఎస్6 విశిష్టతలు : 5.7 అంగుళాల హెచ్‌డి ప్లస్ డిస్‌ప్లే, 1440/720 పిక్సల్స్ స్క్రీన్ రిజల్యూషన్, హెగ్జాకోర్ ప్రాసెసర్, 3/4 జిబి ర్యామ్, 32/64 జిబి స్టోరేజ్, 128 జిబి ఎక్స్‌పాండబుల్ స్టోరేజ్, ఆండ్రాయిడ్ 7.0 నూగట్, డ్యుయల్ సిమ్, ఫింగర్‌ప్రింట్ సెన్సార్, 4జి వీవోఎల్‌టిఇ, బ్లూటూత్ 4.2, 2930 ఎంఎహెచ్ బ్యాటరీ.

ఆ 8 ఫోన్లపై రూ. 8 వేల వరకు క్యాష్‌బ్యాక్

న్యూఢిల్లీ : స్మార్ట్ ఫోన్లపై ఈ-కామర్స్ కంపెనీలు భలే భలే ఆఫర్లను ప్రకటిస్తూ ఉన్నాయి. ఇ-కామర్స్ వెబ్‌సైట్లు మాత్రమే కాకుండా టెలికమ్ ఆపరేటర్లు సైతం మొబైల్ ఫోన్లపై క్యాష్‌బ్యాక్‌లకు తెర లేపాయి. ఈ నేపథ్యంలో ఇ-కామర్స్ వెబ్‌సైట్లు, మొబైల్ కంపెనీలు అందజేస్తున్న క్యాష్‌బ్యాక్ ఆఫర్ల వివరాలు ఏ విధంగా ఉన్నాయంటే...

ఐఫోన్ ఎక్స్ : పేటీఎంలో రూ. 4000 క్యాష్‌బ్యాక్

ఆపిల్ అత్యంత ఖరీదైన స్మార్ట్ ఫోన్ ఐఫోన్ ఎక్స్. ఈ ఫోన్ 256జిబి వేరియంట్‌పై రూ. 4000 క్యాష్‌బ్యాక్‌ను పేటీఎం ప్లాట్‌ఫామ్‌పై పొందవచ్చు. రూ. 1,01,498గా లిస్టు అయిన ఈ ఫోన్‌ను క్యాష్‌బ్యాక్ అనంతరం రూ. 97,498కే కొనుగోలు చేయవచ్చు. అదే విధంగా 88,698 రూపాయల 64జిబి వేరియంట్ కూడా రూ. 4000 క్యాష్‌బ్యాక్‌తో రూ. 84,698కే వినియోగదారులకు అందుబాటులో ఉన్నది. ఈ ఆఫర్‌ను పొందడానికి యూజర్లు ప్రోమోకోడ్ ఎ4కె ఎంటర్ చేయవలసి ఉంటుంది.

శాంసంగ్ నోట్8 : అమెజాన్‌లో రూ. 8000 క్యాష్‌బ్యాక్

అమెజాన్ పేను వాడుతూ నోట్ 8ను కొనుగోలు చేసిన వారికి రూ. 8000 క్యాష్‌బ్యాక్ అందుబాటులో ఉంటుంది. ఫోన్‌ను కస్టమర్‌కు పంపిన తరువాత 72 గంటల వ్యవధిలో అమెజాన్ పేలో ఈ క్యాష్‌బ్యాక్ మొత్తాన్ని క్రెడిట్ చేస్తారు. ఈ నెల 10 వరకే ఇది చెల్లుబాటులో ఉంటుంది.

ఐఫోన్ 7, ఐఫోన్ 7 ప్లస్ : పేటీఎంపై రూ. 6000 వరకు క్యాష్‌బ్యాక్



2016లో లాంచ్ అయిన ఈ రెండు ఐఫోన్లపైనా రూ. 6000 వరకు క్యాష్‌బ్యాక్ లభ్యమవుతోంది. రూ. 57,690గా ఉన్న ఐఫోన్ 7, 256జిబి వేరియంట్ రూ. 51,690కి అందుబాటులోకి వచ్చింది. ఈ ఆఫర్‌ను సద్వినియోగం చేసుకోవడానికి ఎ6కె కోడ్‌ను అప్లయ్ చేయవలసి ఉంటుంది. అదే విధంగా 32జిబి వేరియంట్ ఐఫోన్ 7 ప్లస్ స్మార్ట్ ఫోన్‌కు కూడా రూ. 5,500 వరకు క్యాష్‌బ్యాక్ వర్తిస్తుంది. క్యాష్‌బ్యాక్ అనంతరం ఐఫోన్ 7 ప్లస్ రూ. 51,604కు దిగివచ్చింది.

మోటో జి5ఎస్ ప్లస్ : పేటీఎంలో రూ. 1,625 క్యాష్‌బ్యాక్

రిటైల్ ధరపై 10 శాతం క్యాష్‌బ్యాక్‌ను మోటో జి5ఎస్ ప్లస్ స్మార్ట్ ఫోన్‌పై పేటీఎం ఆఫర్ చేస్తుంది. ఈ ఆఫర్ కింద ఒక్కొక్క యూజర్ మూడు ఆర్డర్లను బుక్ చేసుకోవడానికి అవకాశం ఉన్నది. ఇది కూడా ప్రీపెయిడ్ కస్టమర్లకు మాత్రమే. ఫోన్ షిప్ అయిన 24 గంటల వ్యవధిలో యూజర్ అకౌంట్‌లోకి ఈ క్యాష్‌బ్యాక్ మొత్తాన్ని జమ చేస్తారు.

శాంసంగ్ గెలాక్సీ జు7 మ్యాక్స్ – వొడాఫోన్ ద్వారా రూ. 1500 క్యాష్‌బ్యాక్

ఇటీవల శాంసంగ్‌తో జత కట్టిన వొడాఫోన్ గెలాక్సీ జె7 మ్యాక్స్ కొత్త, పాత యూజర్లకు రూ. 1500 క్యాష్‌బ్యాక్ ఆఫర్ చేస్తున్నది. ఎం-పైసా వాలెట్ల ద్వారా ఈ క్యాష్‌బ్యాక్‌ను అందిస్తోంది. ప్రీ పెయిడ్, పోస్ట్ పెయిడ్ కస్టమర్లు అందరికీ ఇది అందుబాటులో ఉంటుంది.

వివో వి7 ప్లస్ : పేటీఎంలో రూ. 1,100 క్యాష్‌బ్యాక్

రూ. 21,990 ధర కలిగిన ఈ హ్యాండ్‌సెట్‌పై రూ. 1100 క్యాష్‌బ్యాక్ పొందవచ్చు. క్యాష్‌బ్యాక్ అనంతరం ఈ స్మార్ట్ ఫోన్ ధర రూ. 20,890కి తగ్గింది.

10.ఆర్‌డి స్మార్ట్ ఫోన్ : జియో ద్వారా రూ. 1500 క్యాష్‌బ్యాక్

10.ఆర్‌డి స్మార్ట్ ఫోన్ శుక్రవారం నుంచే విక్రయానికి వచ్చింది. ఈ స్మార్ట్ ఫోన్‌పై జియో ప్రైమ్ కస్టమర్లకు అమెజాన్‌లో రూ. 1500 క్యాష్‌బ్యాక్ లభిస్తోంది. అయితే, యూజర్లు కనీసం రూ. 199తో రీచార్జ్ చేయించుకోవలసి ఉంటుంది.

అదిరిపోయే ఫీచర్లతో హానర్ వ్యూ 10 స్మార్ట్ ఫోన్



న్యూఢిల్లీ : హువావే తన కొత్త స్మార్ట్ ఫోన్ హానర్ వ్యూ 10ను తాజాగా విడుదల చేసింది. రూ. 29,999 ధరకు ఈ ఫోన్ వినియోగదారులకు అమెజాన్ సైట్ ద్వారా ప్రత్యేకంగా లభిస్తున్నది. ఈ నెల 8 నుంచి ఈ ఫోన్‌ను విక్రయించనున్నారు. హానర్ వ్యూ 10 ఫీచర్లు : 5.99 అంగుళాల హెచ్‌డి ప్లస్ డిస్‌ప్లే, 2160/1080 పిక్సల్స్ స్క్రీన్ రిజల్యూషన్, ఆక్టాకోర్ ప్రాసెసర్, 6 జిబి ర్యామ్, 128 జిబి స్టోరేజ్, 256 జిబి ఎక్స్‌పాండబుల్ స్టోరేజ్, ఆండ్రాయిడ్ 8.0 ఓరియో, హైబ్రిడ్ డ్యుయల్ సిమ్, 16, 20 మెగాపిక్సల్ డ్యుయల్ బ్యాక్ కెమెరాలు, 13 మెగాపిక్సల్ సెల్ఫీ కెమెరా, 4జి వీవోఎల్‌టిఇ, డ్యుయల్ బ్యాండ్ వైఫై, బ్లూటూత్ 4.2 ఎల్‌ఇ, యుఎస్‌బి టైప్ సి, ఎన్‌ఎఫ్‌సి, 3750 ఎంఎహెచ్ బ్యాటరీ, ఫాస్ట్ చార్జింగ్.

నోకియా 6 (2018) స్మార్ట్ ఫోన్ విడుదల



న్యూఢిల్లీ : హెచ్ఎండి గ్లోబల్ సంస్థ తన నోకియా 6 స్మార్ట్ ఫోన్‌కు గాను 2018 వేరియెంట్‌ను చైనా మార్కెట్‌లో తాజాగా విడుదల చేసింది. ఈ నెల 10 నుంచి చైనా యూజర్లకు ఈ ఫోన్ లభ్యం కానున్నది. త్వరలో భారత్‌లోనూ ఈ ఫోన్ విడుదల కానున్నది. రూ. 14,655 ప్రారంభ ధరకు ఈ ఫోన్ లభించనున్నది. నోకియా 6 (2018) ఫీచర్లు : 5.5 అంగుళాల పూర్తి హెచ్‌డి 2.5డి కర్వ్‌డ్ గ్లాస్ డిస్‌ప్లే, గొరిల్లా గ్లాస్ 3 ప్రొటెక్షన్, 1920/1080 పిక్సల్స్ స్క్రీన్ రిజల్యూషన్, 2.2 గిగాహెడ్జ్ ఆక్టాకోర్ స్నాప్‌డ్రాగన్ 630 ప్రాసెసర్, 4 జిబి ర్యామ్, 32/64 జిబి స్టోరేజ్, 128 జిబి ఎక్స్‌పాండబుల్ స్టోరేజ్, ఆండ్రాయిడ్ 7.1.1 నూగట్ (అప్‌గ్రేడబుల్ టు ఆండ్రాయిడ్ 8.0 ఓరియో), హైబ్రిడ్ డ్యుయల్ సిమ్, 16 మెగాపిక్సల్ బ్యాక్ కెమెరా, 8 మెగాపిక్సల్ సెల్ఫీ కెమెరా, ఫింగర్‌ప్రింట్ సెన్సార్, 4జి వీవోఎల్‌టిఇ, బ్లూటూత్ 5.0, యుఎస్‌బి టైప్ సి, 3000 ఎంఎహెచ్ బ్యాటరీ, ఫాస్ట్ చార్జింగ్.

80 వేల మందిని ఆధార్ పట్టించేసింది



న్యూఢిల్లీ : తమ అనుబంధ కళాశాలల్లో పని చేసే ఉపాధ్యాయులు, చదువుకునే విద్యార్థులు తప్పనిసరిగా ఆధార్‌ను సమర్పించాలని విశ్వవిద్యాలయ నిర్వాహకులు కోరారు. దీనితో వారంతా తమ ఆధార్‌ను అందజేశారు. తీగ లాగితే డొంక అంతా కదిలినట్లు ఈ ఆధార్ సమర్పణ ద్వారా నమ్మలేని నిజాలు బయటికి వచ్చాయి. సుమారు 80 వేల మంది ఉపాధ్యాయులు ఒకటి కంటే ఎక్కువ చోట్ల పని చేస్తున్నట్లు ఇందులో తేలింది. డూప్లికేషన్‌ను తగ్గించాలన్న పథకంతో కేంద్రం దేశవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాలకు తమ ఆధీనంలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న, చదువుతున్న విద్యార్థుల ఆధార్‌ను తీసుకోవలసిందిగా ఆదేశాలు జారీ చేసింది. దీనితో ఉపాధ్యాయులు, విద్యార్థులు తమ ఆధార్‌ను అందజేశారు. ఇందులో ఏమని తెలిసిందంటే, సుమారు 80 వేల మంది ఉపాధ్యాయులు ఒకటి కంటే ఎక్కువ చోట్ల విధులు నిర్వహిస్తున్నారన్నది. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి ప్రకాశ్ జావడేకర్ తెలిపారు. కేంద్రీ య విశ్వవిద్యాలయాల్లో పని చేసేవారు ఎవరూ ఈ జాబితాలో లేరని, రాష్ట్రాలకు సంబంధించిన విశ్వవిద్యాలయాల్లో ఎక్కువ మంది ఉన్నారు అని మంత్రి తెలియజేశారు. 'ఆధార్‌ను సమర్పిం చేందుకు అపోహల కారణంగా కొందరు అనుమా నాలు వ్యక్తం చేస్తున్నారు. మీ మొబైల్ నంబర్ ఎలా ఇతరులతో పంచుకుంటున్నారో ఇదీ అంతే. ఆధార్ నంబర్ ఇస్తే మీ వ్యక్తిగత సమాచారం అంతా తెలుస్తోంది అన్నది అపోహ మాత్రమే. ఇలాంటివి నమ్మవద్దు' అని మంత్రి ఈ సందర్భంగా సూచించారు.

దేశంలో పుస్తక ప్రియులు ఎక్కువగా బెంగళూరులోనే ఉన్నారట వెల్లడించిన అమెజాన్

న్యూఢిల్లీ : దేశంలో ఎక్కువ మంది పుస్తక ప్రియులు బెంగళూరులో ఉన్నారని అమెజాన్ ఇండియా వెల్లడించింది. 2017 సంత్సరానికి గాను వార్షిక రీడింగ్ ట్రెండ్స్ నివేదికను సంస్థ విడుదల చేసింది. ఈ నివేదికలో బెంగళూరు మొదటి స్థానంలో ఉండగా ముంబయి, ఢిల్లీ నగరాలు తరువాతి స్థానాల్లో ఉన్నాయి. అలాగే పరీక్ష సన్నద్ధ పుస్తకాలను ఎక్కువ మంది కొన్నారని, వాటిలో ఎక్కువగా 'ఇండియన్ పాలిటీ (ఐదో సంచిక)' పుస్తకం మొదటి స్థానంలో ఉందని అమెజాన్ ఇండియా కేటగరీ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ నూర్ పటేల్ తెలిపారు. ఇక ఎక్కువ మంది కొన్న వాటిలో రెండవ స్థానంలో ఫిక్షన్ రచనలు,, మూడవ స్థానంలో వ్యక్తిత్వ వికాసం పుస్తకాలు నిలిచాయి. అమెజాన్ వెల్లడించిన వివిధ కేటగరీ జాబితాల్లో 'సీతా- వారియర్ ఆఫ్ మిథిలా', 'వర్డ్ పవర్ మేడ్ ఈజీ', 'ద పవర్ ఆఫ్ యువర్ సబ్‌కాన్షియస్ మైండ్', 'థింక్ అండ్ గ్రో రిచ్' పుస్తకాలు ట్రెండింగ్‌లో ఉన్నాయి. అదే విధంగా గత ఏడాది బెస్ట్ సెల్లర్‌గా నిలచిన చేతన్ భగత్ 'వన్ ఇండియన్ గర్ల్' పుస్తకం ఈ ఏడాది కూడా టాప్ 10 పుస్తకాలలో నిలచినట్లు అమెజాన్ ఇండియా నివేదిక తెలియజేసింది.

క్రిప్టో కరెన్సీ మీద దృష్టి సారించబోతున్న ఫేస్‌బుక్?

- ఓ పోస్ట్‌లో వెల్లడించిన మార్క్ జుకర్‌బర్గ్
- ఉపయోగాలను అధ్యయనం చేస్తామని ప్రకటన
- ఫేస్‌బుక్ రంగంలోకి దిగితే మంచి రోజులే



కాలిఫోర్నియా : ఇటీవల చర్చనీయంగా మారిన క్రిప్టోకరెన్సీ మీద సోషల్ మీడియా దిగ్గజం ఫేస్‌బుక్ దృష్టి పడినట్లు తెలుస్తోంది. క్రిప్టోకరెన్సీ మీద అధ్యయనం చేసి, దాని వల్ల కలిగే ఉపయోగాలను, నష్టాలను అంచనావేసి, అందుకు తగిన విధంగా తమ మాధ్యమంలో అందుబాటులోకి తీసుకువస్తామని ఫేస్‌బుక్ వ్యవస్థాపకుడు మార్క్ జుకర్‌బర్గ్ తెలిపారు. 2018కి గాను తమ కంపెనీ లక్ష్యాలను తెలియజేస్తూ ఆయన చేసిన పోస్టులో ఈ విషయాన్ని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఫేక్ న్యూస్‌ను, అసభ్యకర పోస్టులను, రాజకీయాల్లో ఫేస్‌బుక్ దుష్ప్రభావాన్ని అరికట్టడానికి కృషి చేయనున్నట్లు ఆయన పోస్ట్‌లో తెలియజేశారు. ఒకవేళ ఫేస్‌బుక్ కనుక క్రిప్టోకరెన్సీ లాభాలను గుర్తించగలిగి, అందుబాటులోకి తీసుకువస్తే ప్రపంచ ద్రవ్య విధానం రూపురేఖలు మారిపోయే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

గూగుల్ తేజ్ - రిలయన్స్ ఎనర్జీ జత

న్యూఢిల్లీ : రిలయన్స్ ఎనర్జీ తన మొబైల్ అప్లికేషన్ ఉపయోగించి బిల్లు చెల్లింపులను ప్రారంభించడానికి గూగుల్‌తో జత కట్టింది. గూగుల్‌కు చెందిన యుపిఐ ఆధారిత చెల్లింపుల యాప్ గూగుల్ తేజ్‌తో రిలయన్స్ ఎనర్జీ ఒక ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఇందు నిమిత్తం గూగుల్ తేజ్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని తమ బ్యాంకు ఖాతా, రిజిస్టర్డ్ ఫోన్ బ్యాంకింగ్ మొబైల్ నంబర్ నమోదు కావలసి ఉంటుంది. దీనితో రిలయన్స్ ఎనర్జీ ద్వారా విద్యుత్ బిల్లు చెల్లింపులు సులువుగా చేసుకోవచ్చు. కాగా గూగుల్ తేజ్‌తో జత కట్టిన తొలి సంస్థగా రిలయన్స్ ఎనర్జీ నిలిచింది. ఈ డీల్‌పై రిలయన్స్ ఎనర్జీ ప్రతినిధి మాట్లాడుతూ, గూగుల్ తేజ్ యాప్ సహాయంతో ఇల్లు, కార్యాలయంలో నుంచే ఫింగర్ టిప్స్ ద్వారా అతి సులువుగా విద్యుత్ బిల్లు చెల్లింపులు చేసుకోవచ్చని సూచించారు. ఇతర ఆన్‌లైన్ చెల్లింపు ఎంపికలతో పోలిస్తే చెల్లింపులను జరపడానికి గూగుల్ తేజ్‌లో తక్కువ సమయం పడుతుంది. కార్డు వివరాలు, సివివి నంబర్, ఒటిపి వంటి ఇతర ప్రక్రియలను నమోదు చేయవలసిన అవసరం లేదని ఆయన వెల్లడించారు. తద్వారా 25 లక్షల వినియోగదారులకు ప్రయోజనం చేకూరుతుంది. దీనితో పాటు గూగుల్ సహకారంతో వివిధ ఆఫర్లు కూడా అందిస్తున్నట్లు ఆ ప్రతినిధి ప్రకటించారు. కాగా రిలయన్స్ ఎనర్జీ చెల్లింపులో సుమారు 35 శాతం డిజిటల్ మోడ్‌లో జరుగుతుండగా, పేటిఎం, పే ఎమనీ, ఫ్రీచార్జ్, బిల్ డెస్క్, యుపిఐ బేస్డ్ ఫోన్‌పేతో ఇప్పటికే భాగస్వామ్యం ఉంది. గత నెలలో అనిల్ అంబానీ గ్రూప్‌నకు చెందిన రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (ఆర్‌ఇన్‌ఫ్రా) రిలయన్స్ ఎనర్జీని అదానీ దక్కించుకున్నది. ముంబయిలోని విద్యుదుత్పత్తి, పంపిణీ, పంపిణీ వ్యాపారంలోని 100 శాతం వాటాను మొత్తం రూ. 18,800 కోట్లకు తమ గౌతమ్ అదాని నాయకత్వంలోని అదాని ట్రాన్స్‌మిషన్‌కు విక్రయించింది.

అమరావతి మారథాన్‌తో జియో భాగస్వామ్యం



సూర్య, అమరావతి ప్రధాన ప్రతినిధి : నూతన రాష్ట్ర రాజధాని అమరావతిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా అమరావతి మారథాన్ తో రిలయన్స్ జియో మరోసారి భాగస్వామ్యం అవుతోంది. ఆదివారం ఉదయంమారథాన్ రన్ విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియం నుంచి ప్రారంభం కానుంది. మారథాన్ రన్ లో 21 కిమీ, 10 కిమీ, 5కిమీ, కిమీ పరుగును వివిధ కేటగిరీలలో నిర్వహించనున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాటు నగర ప్రముఖులుపలువురు ఈ రన్‌ను ప్రారంబించనున్నారు. ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం అత్యంత అవసరమని, రాజధాని ప్రాంతంలోఈ విషయంపై మరింత అవగాహన కలిగించే ఉద్దేశంతోనే డీప్ సంస్థ అమరావతి మారథాన్‌కు శ్రీకారం చుట్టింది. డిజిటల్ భారత్ కు జియో కృషి మండపల్లి మహేష్ కుమార్, రిలయన్స్ జియో ఆంధ్రప్రదేశ్ సీఈఓ అమరావతి మారథాన్ రన్ లో తాము భాగాస్వాములవడం ఆనందంగా ఉందని రిలయన్స్ జియో ఆంధ్రప్రదేశ్ సీఈఓ మండపల్లి మహేష్ కుమార్ తెలిపారు. అమరావతి నగరం అభివృద్ధి కొరకు నిర్వహించే ఈ రన్ లో, నగర వాసులతో పాటు, దేశంలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా 4జీ టెలికాం సేవలను అందిస్తూ రిలయన్స్ జియో బ్రాండ్ ఇప్పటికే ప్రతి ఒక్కరికీ చేరువైందన్నారు. నూతన రాష్ట్ర రాజధాని అమరావతిలోపౌరులకు మరిన్ని డిజిటల్ సేవలను విస్తరించాలనే ఉద్దేశంతోనే మారథాన్‌తో భాగస్వాములమైనట్లు వివరించారు. దేశంలో ఉన్న ప్రతి ఒక్కరికి డిజిటల్ లైఫ్ అందించాలన్నదే తమ ప్రధాన ఉద్దేశమన్నారు. ఇందులో భాగంగా అనేక విధాలుగా కార్యక్రమాలను నిర్వహిస్తూ, భాగస్వాములమవుతున్నామని తెలిపారు. మారథాన్లో విజేతలందరికీ జియోఫోన్‌లను అందివ్వనున్నారు. దేశ్యాప్తంగా, ముఖ్యంగా గ్రామీణ భారతంలో జియో ఫోన్ కొత్త శ్కాన్ని తీసుకొచ్చిన విషయం తెలిసిందే. గ్రామీణ భారతంలో ఫీచర్ ఫోన్ వాడుతున్న 60లక్షల్ల మంది వినియోగ్దారులు ఇప్పు జియో ఫోన్ అందించే జియో డిజిట్ల్ లైఫ్‌ను సాధికారికంగా వినియోగిస్తున్నారు. గతంలో వాయిస్ నెట్‌వర్క్‌ను మాత్రమే వినియోగించే ఫీచర్ ఫోన్ వినియోగదారులు ఇప్పుడు అందుబాటులో ఉన్న జియో ఫోన్ , ఉండే జియో ఎల్‌టీఈ టారిఫ్ ప్లాన్స్ ద్వారా వీడియో కాల్స్ చేస్తూ అంతులేని మధురానుభూతికి లోన్వుతున్నారు.

వాకింగ్ చేస్తే బీమా ప్రీమియంలో మీకు ప్రత్యేక డిస్కౌంట్

- వ్యక్తిగత ఆరోగ్యాన్ని బట్టే ప్రీమియం
- బీమా కంపెనీల కొత్త ప్రతిపాదన పరిశీలిస్తున్న కమిటీ
- ఐఆర్‌డిఎ ఆమోదిస్తే అమలులోకి



న్యూఢిల్లీ : మీరు ఫిట్‌నెస్ ప్రియులా? రోజా శారీరక ఆరోగ్యంపై శ్రద్ధ చూపిస్తుంటారా? అయితే మీకు కచ్చితంగా బీమా ప్రీమియంలో డిస్కౌంట్ వచ్చేస్తుంది. కానీ, ఇప్పుడు కాదు, ఈ ప్రతిపాదనకు బీమా నియంత్రణ, అభివృద్ధి సంస్థ (ఐఆర్‌డిఎ) ఆమోద ముద్ర వేసిన తరువాతే. చేతికి ఫిట్‌నెస్ బ్యాండ్ వేసుకుని వాకింగ్ చేయడం ద్వారా అందులో రికార్డయ్యే సమాచారమే బీమా ప్రీమియం తగ్గింపునకు ఆధారం కానున్నది. ఈ విధంగా వంటికి ధరించే ఫిట్‌నెస్ పరికరాలను, పోర్టబుల్ డివైజెస్‌ను బీమా రంగంలో ప్రవేశపెట్టే విషయాన్ని అధ్యయనం చేసేందుకు ఐఆర్‌డిఎ ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ముందుకే పాలసీలో ప్రీమియం తగ్గింపు ప్రతిపాదన వచ్చింది. 'ప్రస్తుతం పాలసీదారులు అందరినీ వారి శారీరక ఫిట్‌నెస్‌తో సంబంధం లేకుండా ఒకే గాటన కడుతున్నాం. ఇలా కాకుండా విడిగా ఒక్కొక్కరి ఆరోగ్య పరిస్థితులకు అనుగుణంగా బీమా ప్రీమియంలో మార్పులు చేయాలని సూచించాం' అని ఒక బీమా కంపెనీ సిఇఒ వెల్లడించారు. అన్ని అంశాలను పరిశీలించిన మీదట ఈ కమిటీ తన సిఫారసులను ఐఆర్‌డిఎ ముందు ఉంచుతుంది.

ప్రాంగణ నియామకాలు పెంచుతాం ఎస్కేయు ఉపకులపతి రాజ గోపాల్



అనంతపురం,సూర్యప్రతినిధి: ప్రతి విభాగంలోనూ ప్రాంగణ నియామకాలు నిర్వహించి విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఉపకులపతి రాజగోపాల్ తెలిపారు. శనివారం ఎస్కేయూలోని రసాయన శాస్త్ర విభాగంలో ప్రాగంణ నియామకాల సమన్వయకర్త డాక్టర్ అనిత అధ్వర్యంలో ప్రాగంణ నియామకాలు నిర్వహించారు. డాక్టర్ రెడ్డీస్‌లో ఉద్యోగాల నియాబకాలకు రెండు రోజుల పాటు మౌఖిక పరీఓ నిర్వహించారు.పీజీ ,డిగ్రీ స్థాయిలో మెత్తం 24మంది విద్యార్థులు ఎంపిక అయ్యారు.

సూర్య
విజయవాడ
ఆదివారం
7 జనవరి 2018
6

సామాజిక న్యాయం కోసం చావడానికైనా సిద్ధం



న్యూఢిల్లీ: సామాజిక న్యాయానికి తాను నత్యం కట్టుబడి ఉన్నానని, బీజేపీకి తలవంచడం కంటే చావడానికైనా తాను సిద్ధమైనని ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ అన్నారు. పశుగ్రాసం కుంభకోణంలో లాలూకు ప్రత్యేక కోర్టు మూడున్నరేళ్ల జైలు, రూ.5 లక్షల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చిన కొద్దిసేపటికే రాంచీ నుంచి ఆయన ఓ ట్వీట్ చేశారు.

మమ్మల్ని అనుసరించండి లేదంటే మిమ్మల్ని వెంటాడుతాం అనేదే బీజేపీ సింపుల్ రూల్. అయితే సామాజిక న్యాయానికే నేను కట్టుబడి ఉంటాను.

బీజేపీకి తలొగ్గడం కంటే సామాజిక న్యాయం కోసం జరిపే పోరాటంలో చావుకైనా సిద్ధం అని లాలూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రత్యేక కోర్టు తీర్పుకు కొద్ది ముందు లాలూ తనయుడు, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ సైతం మీడియా సమావేశంలో లాలూ ఎవరికీ తలవంచే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. బీజేపీ, నితీష్ కుమార్ కలిసి లాలూపై కుట్ర పన్నినట్టు ఆయన ఆరోపించారు. బీజేపీతో లాలూ రాజీపడి ఉంటే...రాజా హరిశ్చంద్ర తరహాలో ఆయనను సచ్ఛీలుడంటూ కీర్తించేవారని ఎద్దేవా చేశారు. ప్రత్యేక కోర్టు తీర్పును సవాలు చేస్తూ బెయిలు కోసం హైకోర్టును ఆశ్రయిస్తామని చెప్పారు.

దుర్గ గుడి ఇఒ సూర్యకుమారిపై వేటు



అమరావతి : దుర్గ గుడి కార్యనిర్వాహక అధికారి (ఇఒ) సూర్యకుమారిని బదలీ చేయాలని నిర్ణయించినట్లు ఆంధ్ర ప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి మాణిక్యాలరావు తెలియజేశారు. దుర్గ గుడిలో అర్ధరాత్రి పూజల వ్యవహారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు నివేదిక అందించిన తరువాత మంత్రి మీడియాతో మాట్లా డారు. దుర్గ గుడి ఇన్‌చార్జి ఇఒగా దేవాదాయ శాఖ కమిషనర్ అనురాధను నియమిస్తున్నట్లు ఆయన తెలిపారు. దుర్గ గుడిలో అర్ధరాత్రి పూజల వ్యవహారంపై విచారణ కొనసాగుతుందని మంత్రి చెప్పారు. పాలనా పరమైన లోపాల వల్లే సూర్యకుమారిని బదలీ చేస్తున్నామని ఆయన తెలిపారు. దుర్గ గుడిలో ఎటువంటి పూజలూ జరగలేదని నమ్ముతున్నామని మాణిక్యాలరావు చెప్పారు. దేవాలయాల్లో భద్రతపై సమీక్ష చేయాలని సిఎం ఆదేశించినట్లు మంత్రి తెలిపారు.

ఇఒపై చంద్రబాబు సీరియస్

ఇది ఇలా ఉండగా, దుర్గ గుడిలో అర్ధరాత్రి పూజల వ్యవహారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా ఈ పూజల వ్యవహారంపై విచారణ కమిటీ ఇచ్చిన నివేదికను మంత్రి తనకు అందజేసినప్పుడు ఆ విషయమై చంద్రబాబు సీరియస్ అయ్యారు.

నేటి నుంచి కాంగ్రెస్ పోలవరం మహా పాదయాత్ర

- **పాల్గొననున్న కాంగ్రెస్ ఉద్దండులు-పుదుచ్చేరి సీఎం నారాయణస్వామి సైతం**
- **రఘువీరారెడ్డి, కేవీపీతో సహా పలువురు నేతలు హాజరు**
- **పోలవరంపై కేంద్ర, రాష్ట్రాలతో పోరాడుతున్న కేవీపీ**



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ఏపీ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆదివారంనుంచి పోలవరం మహా పాదయాత్రకు శ్రీకారం చుట్టనున్నది. దవళేశ్వరంలోని ఆర్థర్ కాటన్ బ్యారేజీ నుంచి ఈ పాదయాత్ర ప్రారంభంకానున్నది. ఈ పాద యాత్రలో పాండిచ్చేరి ముఖ్యమంత్రి వి.నారాయణస్వామి, ఏపీ పీసీసీ అధ్యక్షులు ఎన్.రఘువీరారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నేత, రాజ్యసభసభ్యులు కేవీపీ రామచంద్రరావు, ఏపీ పీసీసీ ఉపాధ్యక్షులు ఎన్.తులసిరెడ్డి తదితరులు ఈ యాత్రలో పాల్గొనున్నారు. ఆర్థర్ కాటన్ బ్యారేజీ వద్ద మొదలైన ఈ పాదయాత్ర మురళీకృష్ణ హాల్, అక్కడి నుంచి ఎఫ్ సీఐ గౌడన్, దుర్గాటెంపుల్, ఐఎల్‌టిడి, రిలయన్స్‌మార్ట్, కోటిపల్లి బుస్‌స్టాండ్ యాత్ర సాగుతుంది. అక్కడే మధ్యాహ్న భోజనం, ఆ తరువాత వెస్ట్ బ్రిడ్జ్ టౌన్ మీదగా నెలూవారి సత్రం-కోవ్వూరుమీదగా సాగుతుంది. రాత్రి అక్కడే బసచేస్తారు. తొలి రోజు 12 కిలోమీటర్లు యాత్ర సాగిస్తారు. 8వ తేదీన కోవ్వూరులోని నల్లు వెంకటరత్నం సత్రం మొదలుకొని బంక్ గెయిల్ గ్యాస్, మోడల్ మిల్క్ డైరీ వరకు సాగి అక్కడి టీ బ్రేక్ తీసుకొంటారు. అక్కడే బహిరంగసభలో కాంగ్రెస్ నేతలు మాట్లాడుతారు. అక్కడినుంచి తిరిగి యాత్ర ప్రారంభమై దామవరం, బల్లిపాడు వద్ద యాత్ర ముగుస్తుంది. అక్కడే రాత్రి బసచేస్తారు. ఆ రోజు 29కిలోమీటర్ల యాత్ర చేస్తారు. 9వ తేదీన బల్లిపాడులో తిరిగి యాత్ర ప్రారంభమవుతుంది. అక్కడి నుంచి తాళ్లపుడి, తాళ్లపూడి ఎటిగట్టు వద్ద బహిరంగసభ నిర్వహిస్తారు. గుటాటా, కోవ్వాడ సుజయ్ వరకు సాయత్ర సాగుతుంది. తొమ్మిదో తేదీ 43.20కిలోమీటర్లు యాత్ర సాగుతుంది. 10వ తేదీన రివర్ ఇన్ నుంచి ప్రారంభమై పట్టిసీమ ప్రాజెక్టు, పోలవరం ప్రాజెక్టును చేరుకొంటారు.

నాణ్యతకు పెద్దపీట వేయండి



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః రాష్ట్రంలో రహదారులు, భవనాల నిర్మాణంలో నాణ్యతకు పెద్దపీట వేయాలని పంచాయితీరాజ్ ఇంజనీర్-ఇన్-చీఫ్ ఎం. సత్యనారాయణరెడ్డి ఇంజనీర్లను కోరారు. శుక్రవారంనాడు ఇఎన్‌సీ ఛాంబర్‌లో పంచాయితీరాజ్ డిప్లొమా ఇంజనీర్ల రాష్ట్ర సంఘం 2018సంవత్సరానికి గాను రూపొందించిన డైరీ, క్యాలెండర్‌ను ఈఎన్‌సీ సత్యనారాయణరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలోని గ్రామీణ రహదారులు అద్దంటా ఉండాలన్న కలను సాకారం చేసేందుకు ప్రతి ఒక్క ఇంజనీర్ పాటుపడాలని కోరారు. పీఆర్ విభాగం ద్వారా చేపడుతున్న రహదారుల నిర్మాణం, భవనాల నిర్మాణంలో నాణ్యతపాటించి, నిర్ణీతగడువులోగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్ డిప్లొమా ఇంజనీర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, అధ్యక్షుడు చంద్రారెడ్డి, ఉపాధ్యక్షుడు పులి ప్రభాకర్, కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి పాండురంగారెడ్డి, కోశాధికారి రాజబాబు, ప్రచారకార్యదర్శి జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

లాలూకు మూడున్నరేళ్లు జైలు



మధ్యాహ్నం శిక్ష ఖరారుకు సంబంధించిన వాదనలు ముగిశాయి. అనంతరం న్యాయమూర్తి మాట్లాడుతూ.. ఇటువంటి దోషులకు ఓపెన్ జైలు సరిగా సరిపోతుంది. ఎందుకంటే వాళ్లు ఇంతకముందే.. ఆవుల పెంపకం చేసిన అనుభవం ఉంది అని వ్యాఖ్యానించారు. గత మూడు రోజుల నుంచి శిక్షల ఖరారుకు సంబంధించిన తీర్పు వాయిదా పడుతూ వస్తున్న విషయం తెలిసిందే. శిక్షల ఖరారుకు సంబంధించిన తీర్పు వెలువడనుండటంతో రాంచీలోని సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం పరిసరాల్లో పెద్ద ఎత్తున పోలీసు బలగాలు మోహరించాయి. బీహార్‌లో 21ఏళ్ల క్రితం పశు దాణా కుంభకోణం కేసులో లాలూప్రసాద్ యాదవ్‌తో పాటు మరో 15 మందిని దోషులుగా తేలుస్తూ గత నెల 23న సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించి జనవరి 3న శిక్ష ఖరారు చేయాల్సి ఉంది. కానీ ఓ న్యాయవాది మృతితో తీర్పును వాయిదా వేశారు. అనంతరం మరో రెండు సార్లు తీర్పు వాయిదా పడింది. తన వయసు, ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని శిక్ష ఖరారు చేయాల్సిందిగా లాలూప్రసాద్ యాదవ్ న్యాయస్థానం శుక్రవారం పిటిషన్‌ను దాఖలు చేశారు. బిహార్‌లో 21ఏళ్ల క్రితం పశు దాణా కుంభకోణం వెలుగులోకి వచ్చింది. 1991-94 మధ్య దేవ్‌గఢ్ ఖజానా నుంచి రూ.89.27లక్షల మొత్తాన్ని తప్పుడు వివరాలతో కాజేయడానికి సంబంధించిన కేసులో సీబీఐ విచారణ జరిపి 38 మందిపై అభియోగపత్రాలు నమోదు చేసింది. వీరిలో 11 మంది ఇప్పటికే చనిపోయారు. ఇద్దరు తమ నేరాన్ని అంగీకరించడంతో శిక్షలు పడ్డాయి. ముగ్గురు నిందితులు సాక్షులుగా మారారు. మాజీ ముఖ్యమంత్రి జగన్నాథ్ మిశ్రాతో పాటు ఆరుగురిని న్యాయస్థానం నిర్దోషులుగా తేల్చింది. శిక్షపడిన వారిలో ఐఏఎస్ అధికారులు బెక్ జూలియస్, ఫూల్‌చంద్ సింగ్, మహేశ్ ప్రసాద్, ప్రభుత్వాధికారులు కృష్ణకుమార్, సుబీర్ భట్టాచార్య తదితరులు ఉన్నారు. పశుదాణా కుంభకోణంలో సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం ఇచ్చిన తీర్పుపై హైకోర్టు, సుప్రీం కోర్టులో సవాల్ చేస్తామని లాలూ ప్రసాద్ యాదవ్ తనయుడు, బిహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్ అన్నారు. లాలూ సహా ఏడుగురికి శిక్ష ఖరారు చేసిన నేపథ్యంలో తన తల్లి రబ్రీదేవితో కలిసి విలేకర్లతో మాట్లాడారు. తన తండ్రిని అనవసరంగా ఈ కేసులో ఇరికించారని తేజస్వీ యాదవ్ ఆరోపించారు. ఒకవేళ భాజపాతో సఖ్యతగా ఉండి ఉంటే తన తండ్రికి రాజా హరిశ్చంద్ర బిరుదు ఇచ్చేవారని విమర్శించారు. బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ సైతం ఆ పార్టీతో కలిసి కుట్ర పన్నారని ఆరోపించారు. తమకు న్యాయవ్యవస్థపై నమ్మకం ఉందని, సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం తీర్పుపై హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో సవాల్ చేస్తామని చెప్పారు. తన తండ్రి ఎక్కడ ఉన్నా ఏ మాత్రం భయపడరని, తన భావజాలానికి కట్టుబడి ఉంటారని అన్నారు. లాలూ మరో తనయుడు తేజ్ ప్రతాప్ యాదవ్ తనకు న్యాయవ్యవస్థపై నమ్మకం ఉందని, త్వరలోనే తన తండ్రికి బెయిల్ వస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

అమెరికా సాయం చాలా స్వల్పం



ఇస్లామాబాద్: అగ్రరాజ్యం అమెరికా నుంచి పాకిస్థాన్‌కు అందుతున్న సాయం చాలా చాలా తక్కువని పాక్ ప్రధాని షాహిద్ ఖక్వాన్ అబ్బాసీ అన్నారు. సొంత నిధులతోనే ఉగ్రవాదంపై పోరాటం చేస్తున్నామని, యూఎస్ మిలియన్ల డాలర్ల నిధులు ఇస్తున్నట్లు వస్తున్న వార్తలన్నీ అవాస్తవమని ఆయన కొట్టి పారేశారు. ఓ పత్రికకు ఆయన ఇచ్చిన ఇంటర్వ్యూలో ఇలా వ్యాఖ్యానించారు. గత ఐదేళ్లుగా అమెరికా పాక్‌కు ఇస్తున్న ఆర్థిక సాయం ఏటా 10 మిలియన్ డాలర్ల కంటే తక్కువగా ఉంది. ఇది చాలా చాలా తక్కువ సాయం. కానీ నేను పత్రికల్లో వచ్చిన వార్తలను గమనించాను. 250 మిలియన్ డాలర్లు, 500 మిలియన్ డాలర్లు, 900 మిలియన్ డాలర్లు అని ఇలా ఒక్కోరకంగా ఉంది. అదంతా అవాస్తవం అని ఆయన తెలిపారు. 2016లో అమెరికా పాక్‌కు 778 మిలియన్ డాలర్లు ఆర్థిక సాయం చేసిందని ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ఆయన కొట్టిపారేశారు. పాకిస్థాన్ సార్వభౌమ దేశం. పాక్ ఉగ్రవాదులకు స్వర్గధామంగా ఉందని కొంతమంది చేస్తున్న వ్యాఖ్యలన్నీ అసత్యాలు. మా సొంత నిధులను ఖర్చుపెట్టుకుంటూ ఉగ్రవాదులతో మేము యుద్ధం చేస్తున్నాం అని అబ్బాసీ చెప్పుకొచ్చారు. ఉగ్రవాదులపై చర్యలు తీసుకోవడం లేదన్న కారణంతో పాకిస్థాన్‌కు ఏటా ఇచ్చే 1.15 బిలియన్ డాలర్ల (దాదావు రూ.7,290 కోట్లు) భద్రత సాయాన్ని అమెరికా ప్రభుత్వం శుక్రవారం నిలిపివేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే.

ముస్లింలకు సబ్ ప్లాన్ తీసుకొస్తాం

కోసం సబ్ ప్లాన్ తీసుకొస్తామన్నారు. శనివారంనాడు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఒక్కటే చెప్పదల్చుకున్నా. నాలుగేళ్ల చంద్రబాబు పాలనలో రాష్ట్ర అభివృద్ధి మరుగున పడిపోయింది. ఇలాంటి సమయంలో మనకు కావాల్సింది సమర్థవంతమైన పాలన. రాజకీయాలంటే విశ్వసనీయత కోల్పోయేలా చేసిన వ్యక్తి చంద్రబాబు. నాయకుడు అంటే ఎలా ఉండాలి అంటే గుర్తొచ్చేది దివంగత నేత రాజశేఖర్ రెడ్డి. మహానేత వారసుడిగా ప్రజల శ్రేయస్సు కోసం ఎందాకైనా వెళ్తా. అదే నా అంతిమ లక్ష్యం అని జగన్ పేర్కొన్నారు. చంద్రబాబు తన ఎన్నికల మేనిఫెస్టోలో ఒక్కో పేజీలో ఒక్కో కులానికి హామీలు ఇచ్చారు. అన్ని వర్గాల ప్రజలను ఎలా దగా చేయాలో రీసెర్చ్ చేసిన వ్యక్తి చంద్రబాబు. హామీలు నెరవేర్చకపోగా పైగా ప్రశ్నించిన వారిని ఓ వ్యక్తి తోలు తీస్తా తాట తీస్తా అని బెదిరిస్తున్నారు. ఇక్కడే చంద్రబాబు అసలు స్వరూపం బయటపడిందని వైఎస్ జగన్ చెప్పారు. ఇంకా వైఎస్ జగన్ ఏమన్నారంటే. "చంద్రబాబు మైనార్టీలకు ఇచ్చిన హామీలను ఒక్కసారి పరిశీలిద్దాం. నిరుద్యోగ యువకులకు వడ్డీ లేని రుణాలు 5 లక్షల రూపాయలు ఇస్తామన్నారు. మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రుణ సదుపాయమన్నారు. వడ్డీ లేని ఇస్లామిక్ బ్యాంక్ ద్వారా ఆర్థిక పరిపుష్టి కల్పిస్తానని చెప్పారు. కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అన్నారు. వీటిల్లో ఏ ఒక్కటైనా నెరవేర్చాడా అని జగన్ ప్రశ్నించారు. ప్రతీ దాంట్లోనూ చంద్రబాబు మోసం స్పష్టంగా కనిపిస్తోంది. దేవుడి దీవెనలు, మీ ఆశీర్వాదంతో మన ప్రభుత్వం వస్తే ఏం చేయాలో సలహాలు, సూచనలు తీసుకుంటా. అంతకు ముందు నవరత్నాల ద్వారా వైసీపీ ఏం ఏం చేయదల్చుకుందో వివరిస్తాను పేదరికంలో ఉన్న వాళ్ల ప్రధాన సమస్యల్లో ఒకటి. పిల్లలు చదువు. లక్షల్లో ఫీజులు ఉంటే రీఎంబర్స్‌మెంట్



పేరిట చంద్రబాబు ప్రభుత్వం ముష్టి వేస్తోంది. పండగలు వస్తే ఆయా మతాల మీద చంద్రబాబు ప్రేమ కురిపిస్తారు. కానీ, నిజమైన ప్రేమంటో నేను చెబుతున్నా విను చంద్రబాబు ఎంత ఖర్చైనా సరే పిల్లల చదువులకు భరోసా ఇవ్వటమే అసలైన ప్రేమ. అది నేను అందిస్తా. చదివించటమే కాదు, వారికి ఖర్చుల కోసం 20 వేల రూపాయలను కూడా అందజేస్తాను, పేదలు అప్పులపాలు కాకుండా ఉండేందుకు సాయం చేస్తాం. ఆరోగ్యశ్రీలో అవసరమైన మార్పులు తీసుకొస్తా. ఏపీలోనే కాదు.. చుట్టుపక్కల ప్రాంతాల్లో వైద్యం చేయించుకున్న ఆరోగ్యశ్రీ కిందకు వర్తింపజేస్తాం. ఆపరేషన్ తర్వాత రెస్ట్ పీరియడ్‌లో డబ్బులు అందజేస్తాం. దీర్ఘకాలిక రోగాలతో బాధపడేవారికి 10 వేల రూపాయల పెన్షన్ అందజేస్తాం, గతంలో అనంతపురంలో చెప్పిన విధంగా ఇమామ్‌లకు రూ.5 వేల రూపాయలకు బదులు రూ.10 వేల రూపాయలు, మౌజమ్‌లకు రూ.3వేల రూపాయలకు బదులు రూ.5 వేల రూపాయలు అందజేస్తాం,

ఇక ముస్లిం సోదరులకు ఎంత చేసినా తక్కువే, తన తండ్రి ఆశయాలకు అనుగుణంగా సబ్ ప్లాన్‌ను తీసుకొస్తాను, నవరత్నాలకు అవసరమైన మార్పులను సూచించండి, మీ కష్టాలను పక్కన పెట్టి చెరగని చిరునవ్వులతో ప్రేమానురాగాలు చూపిస్తూ నా భుజాన్ని తడుతూ వెంట నడుస్తున్నా ప్రతీ ఒక్కరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నా." అని ముస్లిం సోదరులను ఉద్దేశించి వైఎస్ జగన్ తన ప్రసంగాన్ని ముగించారు.

అధికారంలోకి వస్తే రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ



నిజామాబాద్, సూర్యప్రత్యేకప్రతినిధి : తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.2లక్షల వరకు ఉన్న రుణాలను మాఫీ చేస్తామని, పంటలకు మద్దతు ధరతోపాటు బోనస్ ఇస్తామని టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. రైతుల విషయంలో సీఎం కేసీఆర్ మాట తప్పారని ఆరోపించారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మండలం ఆలూరులో ఆ పార్టీ నేతలు షబ్బీర్ అలీ, జీవన్‌రెడ్డి, మధుయాష్కీ, సుదర్శన్ రెడ్డితో కలిసి పర్యటించారు. పసుపుపంటను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆలూరు వేదికగా ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యవసాయ డిక్లరేషన్-2019ను ప్రకటించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఒకే విడతగా రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తామని ఉత్తమ్ తెలిపారు.

నాలెడ్జ్ హబ్‌గా నవ్యాంధ్ర

ఇవ్వడానికి కూడా సిద్ధమేనని, ఎక్స్ పర్ట్ కమిటీని ఏర్పాటు చేసి వర్సిటీ అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తానని అన్నారు. విద్యావ్యవస్థను మెరుగు పరిచేలా పనిచేస్తున్నామని, ప్రతి విద్యార్థి ఒక పరిశోధకుడు కావాలని, అందుకే విద్యార్థులను క్షేత్ర స్థాయి లో పరిశోధనలకు అవకాశం ఇస్తున్నామన్నారు. మొదటి సారిగా ఇనఫర్మేషన్ టెక్నాలజీకి, కళాశాలలకు ప్రాధాన్యం ఇచ్చామని, ఏపీ నాలెడ్జ్, ఎడ్యుకేషన్ హబ్ గా తయారు చేయడానికి కృషి చేస్తున్నామని, ఏడో తరగతి నుంచే విద్యార్థులు వినూత్న ఆలోచన చేసి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో అవగాహన పెంచుకోవాలని సూచించారు. నిద్ర సమయం తప్ప, మిగతా సమయమంతా పని చేస్తూనే ఉంటానని, తనకు విసుగు రాదన్నారు. కళాశాలల్లో వర్చువల్ క్లాస్ రూమ్ లు, వై ఫై ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి ఇంటికి ఫైబర్ నెట్ ద్వారా ఇంటర్నెట్, కేబుల్ టీవీ, ఫోన్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. రాష్ట్రంలో విస్తృతంగా పరిశ్రమలు వస్తున్నాయని, యువతకు ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా వస్తాయన్నారు. 2019లోపుగా ఏపీని బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. జన్మభూమి ద్వారా అనేక సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. నెల్లూరు పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి , పొంగూరు నారాయణ, సర్వేపల్లి టీడీపీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాకుటూరులో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. నెల్లూరు జిల్లాలోని కోడూరుపాడులో జన్మభూమి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, మంత్రులు సోమిరెడ్డి, నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో ప్రజలను భాగస్వాములను చేయడమే జన్మభూమి ముఖ్య ఉద్దేశమన్నారు. వివిధ రంగాల్లో బాగా పనిచేసినవారికి అవార్డులు ఇస్తామని ఆయన తెలిపారు. ఎంత ఆస్తి ఉన్నా చదువు లేకపోతే ఉపయోగం ఉండదన్నారు. మన పిల్లలు మట్టిలో మాణిక్యాలని, ప్రోత్సహిస్తే ప్రపంచాన్ని జయిస్తారని సీఎం పేర్కొన్నారు. పాఠశాలల్లో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. ఉపాధి నిధులతో గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామని, మరుగుదొడ్లు లేకపోవడం వల్ల ఆడ పిల్లలు స్కూలు మానేస్తున్నారని ఆయన చెప్పారు. అన్ని పాఠశాలల్లో మరుగుదొడ్లు నిర్మిస్తున్నామన్నారు. మరుగుదొడ్లకు రూ. 15వేలు ఇస్తున్నామని, ప్రజలు ముందుకు రావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. గ్రామాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ఆదర్శంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. డ్వాక్రా సంఘాలకు ప్రాధాన్యమిస్తున్నామని సీఎం చెప్పారు. మున్సిపాలిటీల్లో రోడ్ల పక్కన చెత్త పడేయడం వల్ల భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయన్నారు. చెత్త నుంచి సంపద తయారీకి శ్రీకారం చుట్టామని చంద్రబాబు పేర్కొన్నారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. మున్సిపాలిటీల్లో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని సీఎం హెచ్చరించారు. ఆడ పిల్లల జోలికొస్తే కఠినంగా వ్యవహరిస్తామన్నారు. అంతరించిపోతున్న గ్రామీణ క్రీడలను పునరుద్ధరిస్తామని, అన్ని మున్సిపాలిటీల్లో ఆదివారం 5కే రన్‌ను నిర్వహిస్తామన్నారు.

మొదటి పేజీ తరువాయి

రాహుల్ గాంధీకి సభాహక్కుల నోటీసు



యాదవ్ ఈ నోటీసు ఇచ్చారు. రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యుడైనందు వల్ల ఆయనపై తదుపరి చర్యలు తీసుకోవాలని కోరుతూ సదరు నోటీసును రాజ్యసభ ఛైర్మన్ వెంకయ్యనాయుడు లోక్‌సభ స్పీకర్‌కు పంపారు. కాగా భాజపా సీనియర్ నేత ఎల్‌కే అడ్వాణీ నేతృత్వంలోని ఎథిక్స్ కమిటీ వద్ద ఇప్పటికే రాహుల్‌కు సంబంధించిన ఒక ఫిర్యాదు పెండింగ్‌లో ఉంది. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీని టార్గెట్ చేస్తూ రాహుల్ చేసిన ఓ ట్వీట్ నేపథ్యంలో వెంకయ్యనాయుడు ఈ ప్రివిలేజ్ నోటీసు ఇచ్చారు. జైట్లీ పేరును రాహుల్ జైట్లైగా ఆ ట్వీట్‌లో సంబోధించారు. డియర్ మిస్టర్ జైట్లై... ప్రధాని చెప్పేదానికి చేసేదానికి ఎప్పుడూ పొంతన ఉండదని మరోసారి దేశానికి మీరు గుర్తుచేశారు అని రాహుల్ చురకలు వేశారు. ఇది ఉద్దేశపూర్వకంగానే చేసినట్టు కనబడుతుండటంతో రాహుల్‌కు రాజ్యసభ ఛైర్మన్ నోటీసులు ఇచ్చారని, దీనిని సభాహక్కుల కమిటీకి పంపించే అవకాశాలున్నాయని తెలుస్తోంది. రాహుల్ గాంధీ తన ట్వీట్‌తో పాటు ప్రధాని నరేంద్ర మోడీ గుజరాత్ ఎన్నికల వేళ చేసిన స్పీచ్‌తో కూడిన వీడియోను కూడా పోస్ట్ చేశారు. ప్రధాని మోడీతో కలిసి జైట్లీ మేథస్సు రంగరించి సాధించిన స్థూల విభజన రాజకీయాలు' (జీడీపీ)తో భారత్ తిరోగమనాన్ని రాహుల్ వివరిస్తూ....నూతన పెట్టుబడులు 13 ఏళ్ల కనిష్టానికి, బ్యాంకు పరపతి పెరుగుదల 63 ఏళ్ల కనిష్టానికి దిగజారిందన్నారు. ఉద్యోగాల కల్పన 8 ఏళ్ల దిగువకు పడిపోగా, వ్యవసాయ స్థూల విలువ వృాద్ధి 1.7 శాతం క్షీణించిందని. ద్రవ్యలోటు అయితే 8 ఏళ్ల గరిష్ఠానికి పెరిగిందన్నారు. నిలిచిపోయిన ప్రాజెక్టులయితే పైపైకి అంటూ నిలదీశారు.

పనులు పూర్తి చేసి ఓట్లడుగుతాం

అరకోటి మందికి పెన్షన్లు ఇస్తున్నామని మంత్రి తెలిపారు. 14 వేల కి.మీ మేర సీసీ రోడ్లు వేశామని, 4200 అంగన్‌వాడీ భవనాలు నిర్మించామన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఆదాయమంతా ఒకరికి ఇచ్చి అప్పులు మన నెత్తిపై పెట్టారని మంత్రి లోకేష్ అన్నారు. జగ్గంపేట నియోజకవర్గం కే.నాయకంపల్లి జన్మభూమి కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. రాష్ట్ర విభజన సమయంలో ఆదాయం ఒక రాష్ట్రానికి ఇచ్చి అప్పులు మన నెత్తి పై పెట్టారని, రాజధాని లేదు, నిధులు లేవని, అలాంటి పరిస్థితిలో మనం ప్రయాణం మొదలు పెట్టామన్నారు. ఎన్ని కష్టాలు ఉన్నా మ్యానిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చాలని ముఖ్యమంత్రి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు. 24 వేల కోట్ల తో రైతు రుణమాఫీ చేశామని, డ్వాక్రా మహిళలకు 6 వేల రుణమాఫీ చేశామని, మరో 4 వేలను త్వరలోనే అకౌంట్‌లో వేస్తామన్నారు. 2014 ముందు కరంట్ ఎప్పుడు ఉంటుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి అని, కానీ ఇప్పుడు 24 గంటల విద్యుత్ ఇస్తున్నామన్నారు. 2014 ముందు చాలీచాలని రూ. 200 పెన్షన్ వచ్చేదని, దానిని ముఖ్యమంత్రి చంద్రబాబు ఒకే సంతకంతో 5 రేట్లు పెంచి రూ.1000 ఇస్తున్నారన్నారు. ఎకరం పొలం సాగు చేసి,ఎంతో శ్రమ పడి, పెట్టుబడి పెట్టి వాతావరణం అనుకూలిస్తే వచ్చే ఆదాయం ఇప్పుడు పెన్షన్ ద్వారా వస్తుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా 50 లక్షల మందికి వెయ్యి రూపాయిల పెన్షన్ ఇస్తున్నామని, పల్లెటూరికి సేవ చేస్తే పరమాత్ముడుకి సేవ చేసినట్టే అని పెద్దలు చెప్పే వారని, అలాంటి పల్లెటూరికి సేవ చేసే అవకాశం తనకు చిన్న వయస్సులో వచ్చిందని లోకేశ్ అన్నారు. 2019 లోపు అన్ని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నానని వివరించారు. దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా గడచిన మూడున్నర సంవత్సరాల్లో 14 వేల కిలోమీటర్ల సీసీ



రోడ్లు వేశామని తెలిపారు. 1628 నూతన పంచాయతీ భవనాలను నిర్మించామని, 584 మండలి భవనాలు నిర్మించామని తెలిపారు. ఆధునిక వసతులతో కార్పొరేట్ ప్లే స్కూల్స్ కు ధీటుగా 4200 అంగన్‌వాడీ కేంద్రాలు నిర్మించామని, గ్రామాల్లో అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండా 157 గ్రామాల్లో భూగర్భ డ్రైనేజీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గ్రామాల్లో ప్లే ఫీల్డ్స్ , మినీ స్టేడియంలు నిర్మిస్తున్నావని, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, త్వరలోనే ప్రతీ ఇంటి నుండీ క్రమం తప్పంకుండా చెత్త సేకరణ చేసేందుకు ఆర్‌ఎఫ్ఐడి కార్డ్ ఏర్పాటు చేయబోతున్నామని వివరించారు. గత మూడున్నర ఏళ్లలో రూ. 3200 కోట్లు ఖర్చు చేసి 27 లక్షల వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించామని, మార్చ్ 2018 కి మరో 16 లక్షల మరుగుదొడ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని లోకేశ్ తెలిపారు. వ్యాధుల బారిన పడకుండా అందరూ మరుగుదొడ్ల ను వినియోగించాలన్నారు. త్వరలోనే గ్రామాల్లో మిగిలిన లింక్ రోడ్లు, గ్రావెల్ రోడ్లు నిర్మాణం చేస్తామన్నారు. శ్మశానాల అభివృద్ధికి నిధులు కేటాయించి స్వర్గపురిగా మారుస్తున్నామని, తాగునీటి సమస్యను పరిష్కారం చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. రూ.22 వేల కోట్లు నిధులతో వాటర్ గ్రిడ్ ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తామని, మొదటి దశగా రూ.10 వేల కోట్ల నిధులతో వాటర్ గ్రిడ్ పనులు ప్రారంభిస్తామన్నారు. వాటర్ గ్రిడ్ పథకంలో భాగంగా తూర్పుగోదావరి జిల్లాకు మొదటి దశగా రూ.800 కోట్ల నిధులతో పనులు ప్రారంభిస్తామన్నారు. ఓవర్ హెడ్ ట్యాంక్స్ లో సెన్సార్లు ఏర్పాటు చేసి నీటి నాణ్యత పర్యవేక్షించబోతున్నామన్నారు. ఒక్క జగ్గంపేట నియోజకవర్గానికే ఇప్పటి వరకూ వివిధ అభివృద్ధి పనులకు రూ.143 కోట్లు కేటాయించామన్నారు. పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా జగ్గంపేట నియోజకవర్గానికి రూ.16 కోట్లు నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని, త్వరలోనే గ్రామాలకు టెన్ స్టార్ రేటింగ్ ఇవ్వబోతున్నామని తెలిపారు. వీటి ఆధారంగా గ్రామాలకు ప్లాటినం, గోల్డ్,సిల్వర్,బ్రాంజ్ అవార్డులు ఇవ్వబోతున్నామని, 149 రూపాయిలకే ఫైబర్ నెట్ ద్వారా 250 ఛానెల్స్, వైఫై,టెలీఫోన్ అందిస్తున్నామన్నారు. మిషన్ అంత్యోదయ 50 వేల గ్రామాల్లో సర్వే చేసి 83 గ్రామాలను ఉత్తమ గ్రామలుగా ప్రకటించిందన్నారు. అందులో 33 గ్రామాలు మన రాష్ట్రానికి చెందిన గ్రామాలే ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 67 ఏళ్ల వయస్సులో యువకుడి లా మన భవిష్యత్తు కోసం కష్టపడుతున్నారని, 16 వేల కోట్లు లోటు బడ్జెట్ ఉన్నా మనకు లోటు లేకుండా పరిపాలన చేస్తున్నారన్నారు. 2019 లో ముఖ్యమంత్రి చంద్రబాబు కి మీ ఓటును కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు.

పుస్తక ప్రదర్శనలో మల్లాది వారి తెలుగు పెద్దలు పుస్తకం

విజయవాడ, సూర్య బ్యూరో : స్వరాజ్య మైదానంలో ఏర్పాటు చేసిన వుస్తక ప్రదర్శనలో మల్లాది వారి తెలుగు పెద్దలు వుస్తకం పలువురు ప్రముఖులతో పాటు యువతీ,యువకులను ఆకర్షిస్తోంది. తెలుగు పెద్దల వుస్తకంలో సమాచార పౌరసంబంధాల శాఖ అదనపు సంచాలకులు డా.మల్లాది కృష్ణానంద్ మన అధ్యాత్మికతకు, సాహిత్యానికి, సంస్కృతి, సాంప్రదాయాలకు, రాజకీయ వారసత్వానికి పేరెన్నికగన్న 41 మంది తెలుగు ప్రముఖుల జీవితాలను ఆవిష్కరించడం జరిగింది. నాటి నుంచి నేటి తరం వరకు గల తెలుగు ప్రముఖుల జీవిత విశేషాలను సవివరంగా ప్రస్తుత తరాల వారికి ఈ వుస్తకం ద్వారా అందించడం జరిగింది. తెలుగు భాషలో ఇలాంటి వుస్తకాలు రావడం చాలా అరుదుగా భావించవొచ్చు. 2012 లో డా. మల్లాది కృష్ణానంద్ తన తొలి రచన మన తెలుగు పెద్దలులో 125 మంది తెలుగు ప్రముఖుల వ్యవహారశైలి వారి సంస్కృతి, సాంప్రదాయాల పట్ల అనుసరించిన పద్ధతులను అక్షర రూపంలో మలిచి తెలుగు ప్రజలకు అందించారు. తన రెండవ రచన చరితార్ధులు తెలుగు పెద్దలు వుస్తకంలో 116 మంది తెలుగు ప్రముఖుల విశేషాలను అందించారు. స్వాతంత్ర్యానికి పూర్వం, స్వాతంత్ర్యం తరువాత ఉన్న రాజకీయ నాయకులు, ఆధ్యాత్మిక గురువులు, సాహితీవేత్తలు, శాస్త్రవేత్తలు, జర్నలిస్టులు తదితరుల గురించి సోదాహరంగా ఇందులో వివరించడం జరిగింది. రచయిత అభిప్రాయంలో తెలుగు పెద్దలు వుస్తకంతో తెలుగు భాషలో మన తెలుగువారి గురించి రాయడం చాలా ఆత్మసంతృప్తిని ఇచ్చిందని, భవిష్యత్ తరాలకు మన నాయకుల గొప్పతనాన్ని అందించడానికి ఈ ప్రయత్నం చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ఇప్పటివరకు ఇలాంటి వుస్తకాలు ఇంగ్లీష్, హిందీ మాధ్యమాలలోనే లభ్యమయ్యేవని, తెలుగులో మన తెలుగు పెద్దలు రచనతో ఆ గ్యాప్‌ను పూరించడం జరిగిందన్నారు. అనాటి వ్యక్తుల జీవిత విశేషాలు తెలుసుకోవడం వల్ల నేటి తరం వారి స్ఫూర్తితో ముందుకు వెళ్లడానికి అవకాశం ఉందన్నారు. వివిధ పోటీ పరీక్షలకు చదువుకునే అభ్యర్ధులకు తెలుగు పెద్దల వుస్తకం చాలా ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఈ రెండవ రచన చేయడంలో నా ఈ చిన్న ప్రయత్నం తెలుగు ప్రముఖుల జీవిత విశేషాలను తెలుగు వారికి అందించడమే ప్రధాన లక్ష్యమన్నారు.

పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి పరుస్తాం

- పర్యాటక అభివృద్ధికి వందల వేల కోట్లయినా ఖర్చు చేస్తాం
- తెలంగాణ పొలాలకు నీళ్లిచ్చే అడ్డా కరీంనగర్ జిల్లా కానుంది
- రాష్ట్ర ఆర్థిక, పౌర సరఫరాల శాఖ మంత్రి ఈటెల రాజేందర్

కరీంనగర్ – సూర్యప్రధానప్రతినిధి : ఉమ్మడి కరీంనగ్‌జిల్లాను గొప్ప పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి పరుస్తామని రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటెల రాజేంధర్ అన్నారు. శనివారం జగిత్యాల జిల్లాలోని వెల్గటూరు మండలం కోటలింగాలలో బోటింగ్‌ను మంత్రి ప్రారంభించారు.ఈ సందర్బంగా జరిగిన కార్యక్రమాలలో మంత్రి మాట్లాడుతు కోటిలింగాలకు ఎంతో చరిత్ర ఉందని తెలుగు మహాసభల్లో కోటిలింగాల, బొమ్మలమ్మ గుడిని ప్రస్తావించిన క వి లేదని తెలుగు కంఠపద్యం పుట్టింది కరీంనగర్‌లోనేనని అన్నారు. గతంలో గోదావరి అంటే రాజమహోత్సవం అని, కృష్ణా అంటే బెజవాడ అనే భావన ఉండేదని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యాక తెలంగాణాలో గోదావరి, కృష్ణా నదుల ప్రాముఖ్యం ప్రజల్లో తెలిసిందని కొన్ని వందల కిలమీటర్లు గోదావరి తెలంగాణాలో ప్రయాణిస్తుందని బాసర, ధర్మపురి పుణ్యక్షేత్రాలు ఉన్నాయని అన్నారు. ఎల్లంపలి, తుపాకుల గూడేం, మేడిపల్లి, సుందిళ్ల, అన్నార ం ప్రాజెక్టుల నిర్మాణం చేసి పోచంపాడు నుండి తుపాకుల గూడెం వరకు వందల కిలోమీటర్ల మేర నీరు ఆపే కార్యక్రమం స్వీకారం చేశామని, ఈ జూన్ కల్లా పూర్తి చేస్తామన్నారు. రాబోయే కాలంలో తెలంగాణ పొలాలకు నీళ్లిచ్చే అడ్డా కరీంనగర్ జిల్లా కానుందని మంత్రి అన్నారు. గ్రామ గ్రామాల్లో ఉన్న సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉందని, ధరఖాస్తు పెట్టక ముందే సమస్యలు పరిష్కారం



అవుతున్నట్లు ఆయన తెలిపారు. ఎస్సారెస్పి 1963లో కడితే కోలింగాల, ధర్మపురిలోని పంట పోలాలకు నీరు రాలేదని, ఎల్లంపల్లి ప్రాజెక్టులో ఎడారిగా మారిన పంట పొలాలకు నీర్చి జీవం పోశామన్నారు. పర్యాటక అభివృద్ధికి వందల, వేల కోట్లయిన ఖర్చు చేస్తామని, ఈ ప్రారంతంలో గెస్ట్‌హౌజ్, రెస్టారెంట్లు ఇంకా బోట్లు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గోన్న ప్రభుత్వ చీఫ్‌విఫ కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతు ఎన్నో రోజుల కల బోటింగ్ నేటితో తీరిందని అన్నారు. శాతవాహనాల మొదటి రాజధాని కోటిలింగాలు అని, శాతవాహనులు 400ఏండ్లు ఏకదాటిగా సాధించారన్నారు. గతంలో దేవాలయాలకునేరుగా నిధులిచ్చి అభివృద్ది పర్చిన దాఖలాలు లేవని అన్నారు. గత పుష్కరాల్లో 50లక్షల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారన్నారు. సౌకర్యాలు మెరుగుపర్చాలని, ప్లాట్‌ఫాం నిర్మాణం, రక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రస్తుతంశతకర్ణి,రానున్న రోజుల్లో బోట్లను పెంచుతామన్నారు. భద్రతకు అవుట్‌పోస్ట్ ఏర్పాటు చేయాలని గజ ఈత గాళ్లను సిద్దంగాఉంచాలని, సాంకేతిక సిబ్బందిని ఏర్పాటు చేయాలని, ఇంకా గొప్పగా అభివృద్ధి పర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గోన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. శరత్ మాట్లాడుతు శాతవాహనులు కాలంలో కళ కళాలాడిన విధానాకి ఇంకా గొప్పగా ఈ రోజు కోటిలింగాలకళ కళలాడుతున్నట్లు తెలిపారు. గోదావరి పర్యాటక ప్రదేశం ఇక్కడి నుండిమొదలు అవుతున్నట్లు తెలిపారు. కోటి లింగాల, ధర్మపురి రాళ్ల వాగు, పొలాస, జగిత్యాల జిల్లా ఖిలా, కొండగట్టు, వేములవాడలకు వెళ్లే విధంగా ఒక సర్కుట్ అభివృద్ధికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. పర్యాటకులు ఉల్లాసంగా గడిపే విధంగా, పార్కులు, పార్కింగ్ స్థలాల అభివృద్ధి పర్చనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పి చైర్‌పర్సన్ తుల ఉమ, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, నీటి పారుదల అభివృద్ధి సంస్థ చైర్మేన్ ఈద శంకర్‌రెడ్డి, జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మేన్ కె. చంద్రశేఖర్‌రావు, వెల్గటూరు ఎంపిపి జి నరేందర్, పి. శ్రీనివాస్ రావు, కోటిలింగాల గ్రామ సర్పంచ్ కవిత, ఎంపిటిసి శంకర్య, జిల్లా పర్యాటక అధికారి వెంకటేశ్వర్లు, ఆలయ చైర్మేన్ నారాయణరావు, ధర్మపురి నియోజకవర్గ ఎంపిపిలు, జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు మృతికి సంతాపం



భానుపురి, మేజర్‌న్యూస్: అనారోగ్యం హైద్రాబాద్‌లో చిక్సితపొందూ మృతి చెందిన సినియర్ జర్నలిస్టు గోపు జయ పత్రాప్‌రెడ్డికి శనివారం పట్టణం లోని స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జర్నలిస్టుల ఆధ్వర్యంలో సంతాపం వ్యక్తం చేశారు. ఈసందర్బంగా జర్నలిస్టులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వారి కుటుంబాని ఆదుకుంటుందన్నారు. గతంలో వివిధ పత్రిక పనిచేయడం జరిగిందని, ఉపాద్యాయ, మండల విద్యాశాఖ అధికారి, పబ్లిక్‌క్లబ్ మాజీ సభ్యులు గాపనిచేశారని గుర్తు చేశారు. ఈసందర్భంగా ఆయన చిత్రాపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళులర్పించారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక, ఏయంసీ చైర్మన్ వై. వెంకటేశ్వర్లు, జర్నలిస్టులు ఆయన నివాసంలో పార్థవ దేహనికి పూలమాల వేసి నివాళ్ళు లర్పించారు. ఈకార్యక్రమంలో జర్నలిస్టు వజ్జె వీరయ్య, బోజ్జ ఎడ్వర్డ్, జాహం గీర్, శ్యాంసుందర్‌రెడ్డి, సురేష్, మహేష్, వీరారెడ్డి, వెంకన్న, పాషా, ఉట్కూరి రవీందర్, జి. శ్రీధర్, ప్రవీణ్, కనుకు రవి, బచ్చు పురుషోత్తం, మధు, శ్రీని వాస్, బ్రహ్మచారి, అమృనాయక్, రవి, రాజు, మధు, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్‌కమల్ బార్ సీజ్



సూర్యాపేట, మేజర్‌న్యూస్: సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రాజ్‌కమల్ బార్ షాపును సీజ్ చేసిన సంఘటనలో శనివారం చోటు చేసుకుంది. సూర్యాపేట ఎక్సైజ్ సిఐ తెలిపిన వివరాల ప్రకారం మద్యం షాపులపై ఆకస్మికంగా తనిఖీలో భాగంగా శుక్రవారం రాత్రి పట్టణంలోని స్థానిక పిఎస్ఆర్ సెంటర్‌లో గల రాజ్‌కమల్ బార్ షాపులో మద్యం బాటిల్స్‌లోని మందును తనిఖీ చేయగా ఛీఫ్‌లిక్కర్ బాటిల్‌లోని మద్యం నాణ్యత లోపించి నట్లు గుర్తించి, సేకరించిన మద్యం శాంఫిల్స్‌ను నల్గొండలోని ల్యాబ్ పంపగా 25శాతం బదులుగా 35శాతం వాటర్ శాతం ఎక్కవగా ఉన్నట్లు రిఫోర్ట్ తేలిందని తెలిపారు. ఈసందర్బంగా ఎక్సైజ్ సిఐ మాట్లాడుతూ నల్గొండ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ ఆదేశాల మేరకు శనివారం రాజ్‌కమల్ బార్ షాపును సీజ్ చేయడం జరిగిందని, ఎవరైనా ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్వాలిటీ మద్యం విక్రయించాలని, ప్రభుత్వ అనుమతులు పాటించాలని, నకిలీ మద్యం అమ్మినట్లు అయితే కేసు నమోదుతో పాటు షాపులను సీజ్ చేసి వారి లైసెన్స్‌ను రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. మరల కమీషనర్ ఆదేశాల వచ్చే వరకు బార్‌షాపు సీజ్‌లో ఉంటుందని తెలిపారు. ఆయన వెంట ఎక్సైజ్ ఎస్ఐ లు ఉన్నారు.

30లోగా మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు

- జాతీయ రహదారుల నిర్మాణానికి కొత్త చట్టం ప్రకారం భూ సేకరణ చెయ్యాలి
- మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వి. ప్రశాంత్‌రెడ్డి, మంత్రులు ఈటెల, తుమ్మల

కరీంనగర్ –సూర్యప్రధానప్రతినిధి : ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అన్ని గ్రామాలకు మిషన్ భగీరథ ద్వారా జనవరి 30లోగా త్రాగునీరు అందిస్తామని మిషన్ భగీరథ వైస్ చైర్మేన్ వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం ఆయన రాష్ట్ర రోడ్డు, భవనాలశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, రాష్ట్ర సంస్కృతిక సారధి రసమయి బాలకిషన్, ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి స్మితాసబర్వాల్ మిషన్ భగీరథ ఇంజనీర్లతో కలిసి ఎల్. ఎం.డి క్రింద నిర్మించిన మిషన్ భగీరథ రా వాటర్ కలెక్షన్ వెల్‌ను పరిశీలించారు. అనంతరం తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా మిషన్ భగీరథ పనుల ప్రగతిపై సంబంధిత ఇంజనీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎవరు ఊహించని విధంగా రాష్ట్రముఖ్యమంత్రి మిషన్ భగీరథ పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టారని అన్నారు. రాష్ట్రంలొ 21వేల కోట్ల ఖర్చుతో 24వేల అవాసాలకు స్వచ్చమైన త్రాగునీరు అందించుటకు ఈ పథకాన్ని చేపట్టామని త్వరలో నీరు అందించ బోతున్నమని అన్నారు. కరీంనగర్ ఎల్ఎండి నుండి 664 హ్యాబిటేషన్లకు నీరు అందిస్తున్నామనిఅన్నారు. ఎల్ఎండి వద్ద గల వాటర్ కలెక్షన్ వెల్‌లో ఈ నెల 15లోగా మోటరు పంపుల బిగింపు పూర్తవుతుందని తెలిపారు. ఇందులో మానకొండురు నియోజకవర్గ పరిధిలోని 230 హ్యాటిటేషన్లకు జనవరి, 22న బల్క్ వాటర్ ట్రాయిల్ రన్ నిర్వహిస్తామని తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని 291హ్యాబిటేషన్లకు ఎల్ఎండి నుండి నీటి సరఫరా జరుగుతుందని అందుకు 7–8 కిలోమీటర్ల పైపులైన్లు మిగిలివుందని, అదనపు టీమ్‌లను ఏర్పాటు చేసి 25న ట్రాయిల్ రన్ నిర్వహిస్తామని తెలిపారు. హుజురాబాద్ నియోజకవరంగంలో 133 హ్యాబిటేషన్లకు త్రాగునీరు అందించుటకు జనవరి 25న ట్రాయిల్ రన్ నిర్వహిస్తామని తెలిపారు. కరీంనగర్ నియోజకవర్గంలోని 56 హ్యాటిటేషన్లో పనులు పూర్తయిన్నాయని ట్రాయిల్ రన్ కూడా నిర్వహించామని తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని 108 గ్రామాలకు త్రాగునీరు అందించుటకు 8కి.మీ పైపు మిగిలిఉన్నదని దానిని యుద్ద ప్రాతిపదికన పూర్తి చేసి జనవరి 25న ట్రాయిల్ రన్ నిర్వహించాలని ఆదేశించారు. రామగుండం నియోజకవర్గంలో 50హ్యాబిటేషన్లకు నీరు అందించుటకు జనవరి 20న ట్రాయిల్ రన్ నిర్వహిస్తామని తెలిపారు. రామగుండం కార్పోరేషన్ పరిధిలో పైపులైన్ నిర్మాణ పనులు పూర్తయినాయని తెలిపారు. మంథని నియోజకవర్గంలో 151 హ్యాబిటేషన్లకు జనవరి 25న ట్రాయిల్ రన్ నిర్వహించాలని ఆదేశించారు. సిరిసిల్ల, వేములవాడ నియోజకవరగంలోని 468 హ్యాబిటేషన్లలో పనులు పూర్తయినాయని జనవరి 15న ట్రాయిల్ రన్ నిర్వహించాలని ఆదేశించారు. చొప్పదండి నియోజకవర్గంలోని 163 హ్యాబిటేషన్లలో జనవరి 25న ట్రాయిల్ రన్ నిర్వహించాలని సూచించారు. డబ్బా సెగ్మెంట్‌లో జనవరి 20 వరకు పనులు పూర్తి చేసి 22న ట్రాయిల్ రన్ నిర్వహించాలని ఆదేశించారు. గ్రామాలకు మిషన్ భగీరథ నీరు చేరిన తరువాత ఇంట్రావిలేజ్ పనులను యుద్ద ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. కొత్త పైపులైన్ల నిర్మాణం, ఓహెచ్ ఎస్ఆర్‌లు కొత్త ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారం మంజురు చేస్తామని ఆయన తెలిపారు. రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి తుమ్మ ల నాగేశ్వర్‌రావు మాట్లాడుతు కొత్తగా జిల్లాలో కొత్తగా



మంజూరైన జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూమి కొత్త చట్టం ప్రకారం భూ సేకరణ చేయ్యాలని కలెక్టర్లకు సూచించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను మంత్రులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాలశాఖ మంత్రి ఈటెల రాజేంధర్, ప్రభుత్వ చీఫ్‌విఫ్ కొప్పుల ఈశ్వర్, ఆర్‌టిసి చైర్మేన్ సోమరపు సత్యానారాయణ, సంస్కృతిక సారధి రసమయి బాలకిషన్, కరీంనగర్, పెద్దపల్లి, మంథని, కోరుట్ల ఎమ్మెల్యేలు గంగుల కమలాకర దాసరి మనోమర్‌రెడ్డి, పుట్ట మధు, కె. విద్యాసాగర్‌రావు, ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి స్మితాసబర్వాల్, సిద్దిపేట, జగిత్యాల కలెక్టర్లు వెంకట్రామిరెడ్డి, డాక్టర్ ఏ. శరత అసిస్టెంట్ కలెక్టర్ ప్రావీణ్య, జాయింట్ కలెక్టర్ బి. శ్రీనివాస్, మిషన్ భగీరథ ఇఎన్‌సి సురేంధర్, సిఈ జగన్మోహన్‌రెడ్డి, ఎస్ఇ అమరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

టీమాస్ ఆధ్వర్యంలో సర్వే



తిరుమలగిరి, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని తాటిపాముల గ్రామంలో టిమాస్ ఆధ్వర్యంలో శనివారం సర్వే నిర్వహించారు. ఈసందర్బంగా గొర్రెల మేకల పెంకం దారుల సంఘం జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య మాట్లాడుతూ మరుగుదొడ్లు నిర్మించుకున్న బిల్లులు రాలేదని చెప్పారు. బిసి కాలనీలో రెండు బజార్లకు తప్ప మిగిలిన బజార్లకు సిసి రోడ్లు, డ్రైనేజీ లేక వర్షాకాలం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గ్రామంలో బిసిలకు స్మశానవాటిక లేదన్నారు. ప్రభుత్వం గ్రామంలోని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎర్ర గణేష్, ఎం. లక్ష్మి, పి. శ్రీను, నాగరాజు, అబ్రహం, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

నత్తనడకన మిషన్ భగీరథ పనులు

- మంత్రి తుమ్మల, ప్రశాంతరెడ్డిల ఆగ్రహం
- ఫిబ్రవరి 20 నాటికి నీరు అందించాలి
- సీఎం ప్రతిఇంటికి మంచినీరు ఇవ్వాలనే పట్టుదల



(మేజర్‌న్యూస్‌బ్యూరో–ఖమ్మం) : మిషన్ భగీరథ సీఎం మానస పుత్రిక . దీన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ప్రతి ఇంటికి శుద్దమైన మంచినీటిని నల్లల ద్వారా అందిస్తామని లేక పోతే రానున్న ఎన్నికల్లో ఓట్లు అడగమని చెప్పారు. దీంతో ఈపథకం పనితీరును స్వయంగా పరిశీలిం చేందుకు భగీరథ చైర్మన్ వేముల ప్రశాంతరెడ్డి, రాష్ట్ర రోడ్లు భవనములశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, సియం ఓ ప్రత్యేక కార్యదర్శి స్మితాసబర్వాల్ హెలికాప్టర్ ద్వారా ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలో జరుగుతున్న పనులను పరిశీలించి అధికారులతో సమీక్షలు నిర్వహించారు. పనుల నత్తనడకగా నవడంపై వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తచేశారు. ప్రభుత్వ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్‌భగీరథ పనులను ఏజన్సీలు అత్యంత నిర్లక్ష్యంగా చేస్తున్నాయని,లక్ష్యాలను పూర్తిచేయటంతో అత్యంత భాద్యతరహితంగా వ్యవహరిస్తున్నాయని మిషన్ భగీరథచైర్మన్, వేముల ప్రశాంతరెడ్డి, రాష్ట్ర రోడ్లభవనముల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావులు మండిపడ్డారు. శనివారం ఉమ్మడిఖమ్మం, మరియు వరంగల్ జిల్లాల్లో భగీరథ పనులను వారు పరిశీలించారు.అనంతరం జరిగిన సమీక్షాసమావేశాల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి ఇంటికి నీరందించాలని ఉద్దేశ్యంతో ప్రవేశపెట్టిన ఈ పథకం పనులను నత్తనడకగా కొనసాగించటంపై రుసరుసలాడారు. హైద్రాబాద్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా వచ్చిన వీరు తొలుత భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వాపురం మండలం పాములపల్లి , కుమ్మరి గూడెం వద్ద మిషన్ భగీరథ ఇంటెక్‌వెల్ పనులను పరిశీలించింది.అనంతరం పాలేరు నియోజ.కవర్గంలోని తిర్మలాయపాలెం మండలం మాదిరిపురం వద్ద మిషన్‌భగీరథ నీటిశుద్ది కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడ ఉమ్మడి వరంగల్ జిల్లా పనులకు సంబంధించి సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా చైర్మన్ ప్రశాంతరెడ్డి మాట్లాడుతూ ఎన్ని ఇబ్బందులున్న సకాలంలో పనులు పూర్తి చేయాలని ఇది ముఖ్యమంతి కేసీఆర్‌ఆదేశమని అనుకున్న సమయంలో పైప్‌లైన్లు పూర్తి చేయని అధికారులు ఇంటికి వెళ్ళిపోవచ్చునని ఒకింత ఘటుగానే అధికారులను మందలించారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ పాలేరు రిజర్వాయర్ నుంచి నీటిని తీసుకుని వరంగల్ ఉమ్మడి జిల్లాలోని 16 మండలాలకు ఖమ్మం జిల్లాలోని తిర్మలాయపాలెం మండలానికి మొత్తం 17 మండలాలకు త్రాగునీరు అందిస్తున్నామని దీనికి గాను 1700 కోట్లరూపాయాలు త్రాగునీరు కోసం ఖర్చుచేస్తున్నామని తెలిపారు.పనులు జరుగుతున్న తీరును ఈ సందర్బంగా అధికారులను అడిగితెలుసుకున్నారు. అధికారులు ఇచ్చిన వివరణపై మంత్రి తుమ్మల అసంతృప్తి వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన ముఖ్యమంత్రి రాష్ట్ర వ్యాపితంగా 21 వేల కోట్ల రూపాయాలతో 24 వేల గ్రామాలకు శుద్దిచేసిన త్రాగునీరు ఇవ్వాలని మంచి ఉద్దేశ్యంతో పనులు మొదలు పెట్టారన్నారు. తిర్మలాయపాలెం మండలంలో ఇప్పటి వరకు 75 శాతం పనులు పూర్తి కాగా మిగిలిన 25శాతం పనులను ఫిబ్రవరి 20లోపు పూర్తిచేసి ట్రయల్ రన్ నిర్వహించి ప్రజలకు తాగునీరు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సియం ముఖ్యకార్యదర్శి స్మితాసబర్వాల్, డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్, వైరా ఎమ్మెల్యే మదన్ లాల్,మహబూబాబాద్ కలెక్టర్ ప్రీతిమీనా, భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పాల్గొన్నారు.

మల్కాజిగిరి స్టేషన్‌కు నిధులు ఇవ్వండి

ఎంపీ మల్లారెడ్డిని కలిసిన సురేష్‌యాదవ్



హైదరాబాద్ , సూర్య బ్యూరో : దేశంలోనే అతిపెద్ద నియోజకవర్గమైన మల్కాజిగిరి రైల్వే స్టేషన్ అభివృద్ధికి అవ సరమైన నిధులను కేటాయించాలని కోరు తూ టీపీసీసీ కార్యదర్శి బోనగిరి సురేష్‌యా దవ్ శనివారం ఎంపీ మల్లారెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. స్టేషన్‌లో అవసరమైన లిఫ్ట్ ఏర్పాటుతోపాటు ప్రయాణికులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. లిఫ్ట్ సౌకర్యం లేక వృద్ధులు, విశ్రాంత ఉద్యోగులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని వారు వివరించారు. గౌతంనగర్ వైపున సాధారణ టికెట్లు విక్రయించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి.బి దేవేందర్, యాదగిరి, ఎం. వెంకటేష్, కె. అజయ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే దేశానికి ప్రగతి

- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ భారీ లక్ష్యాలు
- ప్రతి గ్రామాన్ని స్మార్ట్ విలేజ్‌గా మార్చే లక్ష్యం
- గ్రామీణాభివృద్ధిపై దృష్టిపెట్టిన ప్రభుత్వం

ఒంగోలు, సూర్యప్రతినిధి : గ్రామాల సమగ్ర అభివృద్దే లక్ష్యంగా అడుగులు వేస్తున్న పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు పల్లెటూరికి సేవ చేసినట్టే అని పెద్దలు చెప్పిన మాటను అనుక్షణం గుర్తుచేసుకుంటూ ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా నారా లోకేష్ గ్రామాల అభివృద్ధి కోసం తీసుకుంటున్న చర్యలపై ప్రత్యేక కథనం...

స్వాతంత్ర్యం వచ్చాక నిరుపేద గ్రామీణులకు పనిని హక్కుగా ఇచ్చిన చట్టం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం. ఏడాదికి ఒక కుటుంబానికి నైపుణ్యం అవసరం లేని పనిని 100 రోజుల పాటు కల్పించడమే కాకుండా వారికి సుస్థిర ఆస్తులను ఏర్పాటు చేసి, స్థిర ఆదాయం కల్పించడమే ఈ చట్టం ముఖ్య ఉద్దేశం. పథకంలో ఖర్చు చేసే ప్రతి 100 రూపాయిల్లో 60 రూపాయిలు వేతనాల కోసం వెచ్చిస్తే, మిగిలిన 40 రూపాయిలు మెటీరియల్ కోసం అంటే గ్రామాల్లో మౌలిక సదుపాయల ఏర్పాటు, పండ్ల తోటలు పెంపకం తదితర మెటీరియల్ ఆధారిత పనుల కోసం ఖర్చు చేసే వెసలుబాటు చట్టం ఇచ్చింది. విభజన అనంతరం అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నాం. నిధులు లేవు, సమయం లేదు అలాంటి పరిస్థితిలో రాష్ట్ర ప్రయాణం మొదలు అయ్యింది. సంపూర్ణ గ్రామాల అభివృద్దే లక్ష్యంగా, పాలనా పరంగా అపార అనుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు అనుసంధాన ప్రక్రియకు నాంది పలికారు. ఇతర ప్రభుత్వశాఖల అనుసంధానంతో దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖలను విజయవంతంగా ముందుకు తీసుకొని వెళుతున్నారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాలు సహజ వనరులు నీటి బడ్జెట్, నీటి పారుదల, గ్రీన్ కవర్ వంటి పనులు చేపట్టి గతంలో ఎన్నడు లేని విధంగా దేశానికి ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారు. జనవరి 1 నుంచి 11 వ తేది వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న జన్మభూమి మా ఊరు కార్యక్రమాల సందర్బంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు గత ముడున్నరేళ్లుగా సాధించిన ప్రగతి, పొందిన విజయలు...

గ్రామీణ మౌళిక సదుపాయల్లో గణనీయ మార్పు


గత మూడున్నరేళ్లలో గ్రామ పంచాయతీలను అభివృద్ధి కేంద్రాలుగా తీర్చిదిద్దడం విభజనకు పూర్వం ప్రస్తుతం గ్రామాలలో వచ్చిన పరిస్థితుల మార్పులకు అనుగుణంగా ఆర్ధిక సమస్యలు, నిధుల కోరతతో ప్రభుత్వం ఇబ్బంది పడుతున్న తరుణంలో అనుసంధానం గ్రామాల అభివృద్ధి వరంగా మారింది. ఉపాధి పథకం నిధులను 22 శాఖలతో అనుసందానం చేసి ఎన్నడూ లేని విధంగా గ్రామాలలో అనేక పనులు చేపట్టి పట్టణాలకు దీటుగా గ్రామాల అభివృద్ధిచేపడుతున్నారు. పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు గ్రామ పంచాయతీ కార్యకలాపాల నిర్వహణకు ప్రతి గ్రామంలో ఆధునిక వసుతలతో ఒక శాశ్వీత భవనాన్ని నిర్మిస్తున్నారు. విభజన తరువాత 129.9 కోట్ల ఖర్చుతో 1628 భవనాలను నిర్మించారు. గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు పౌషకాహార సేవలు అందించడంతోపాటు అంగన్‌వాడి కేంద్రాలు ఏర్పాటు చేశారు. అద్దె గృహాల్లో నిర్వహిస్తున్న అంగన్‌వాడి కేంద్రాలను సొంతభవనాల్లో మార్చారు. ఇందులో భాగంగా 2014–15 నుంచి ఇప్పటి వరకు 70.45 కోట్ల వ్యయంతో 4138 కేంద్రాలను ఏర్పాటు చేశారు. స్త్రీశక్తి భవనాలను నిర్మించడం తోపాటు గతంలో కేవలం 31 కేంద్రాలు ఉండగా ప్రస్తుతం 38.65 కోట్లరూపాయలతో 584 భవనాలనునిర్మించారు. 2019నాటికి అన్ని గ్రామాల్లో సిసి రోడ్లను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రాష్ట్ర విభజనకు పూర్వం 383.62 కోట్ల ఖర్చుతో 7 672కి.మీ గ్రావెల్‌రోడ్లను నిర్మిస్తే ప్రభుత్వం ఏర్పడినాక 570కోట్లతో 11401 కి.మీ రోడ్లను నిర్మించారు. గ్రామాలలో అంటువ్యాధులు సోకకుండా మురు గునీటి పారుదల వ్యవస్థకోసం 157 గ్రామాల్లో భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థను ఏర్పాటు చేయడంతో పాటు వచ్చే రెండేళ్ల కాలంలో 594 కోట్లలో 2376 కోట్లతో డ్రైనేజ్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. అన్నిగ్రామాలలో వెలుగులు నింపాలనే ఉద్దేశంతో తక్కువ



ఖర్చుతో ఎక్కువ వెలుగు తక్కువ కరెంటు ఖర్చుతో ప్రజలకు భద్రత లక్ష్యంగా 2018 నాటికి 12918 పంచాయతీల్లో 30 లక్షల ఎల్ఇడి బల్బులు ఏర్పాటు చేయబోతుంది ప్రభుత్వం. చెత్త నుండి సంపదను తయారీ కేంద్రాల ఏర్పాటు కోసం ఇప్పటి వరకు 805 కేంద్రాలు ఏర్పాటు చేశారు. 2019 నాటికి అన్ని గ్రామాల్లో వర్మి కంపోస్టు కేంద్రాల ద్వారా 300 కోట్ల ఆదాయాన్ని గ్రామ పంచాయతీలకు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మరో 4002 కేంద్రాల నిర్మాణానికి 35.49 కోట్ల వ్యయం చేయనున్నారు. 2018 మార్చి నాటికి బహిరంగ మలమూత్ర రహిత రాష్ట్రంగా ప్రకటించనున్న తరుణంలో ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఏర్పాటు కోసం గత మూడేళ్లల్లో 3200కోట్ల రూపాయలతో 27 లక్షల వ్యక్తిత మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టారు. 2014కు ముందు 36 శాతం వ్యక్తిగత మరుగుదొడ్లు ఉండగా ఇప్పుడు అది 80 శాతంకు చేరింది.

వాటర్ గ్రిడ్ పథకం కింద రాష్ట్రంలోని 12918 పంచాయతీల్లో ప్రతి ఇంటికి కులాయి ద్వారా తాగునీరు అదించాలని తాగునీటికార్పోరేషన్ ఏర్పాటు చేశారు. గ్రామాల అభివృద్ధిలో భాగంగా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు 10 అంశాలతో రేటింగ్ ఇవ్వనున్నారు. ఇందులో ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్లు ఏర్పాటు, విద్యుత్ కనెక్షన్, గ్యాస్ కనెక్షన్, ప్రతి ఇంటికకి కులాయి ద్వారా నీరు, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు డంప్‌యార్డు నిర్మాణం, గ్రామాల్లో రోడ్ల నిర్మాణం, ప్రతి ఇంటికి ఫైబర్‌నెట్ సౌకర్యం, ప్రతి కుటుంబానికి 10 వేల ఆదయం కల్పించడం, అందరికి విద్య, ఆరోగ్య పౌష్టికాహారం ఆధారంగా గ్రామాలను ప్లాటినం, గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ రేటింగ్ ఇవ్వనున్నారు. 2022 నాటికి ప్రతి గ్రామంలో టెన్ స్టార్ రేటింగ్ సాధించే విధంగా తయారు చేయనున్నారు. దేశవ్యాప్తంగా 83 ఉత్తమ గ్రామాలను ప్రకటించగా అందులో 33 గ్రామాలను మన రాష్ట్రంలోని గ్రామాలే ఎంపికైనాయి.

దిగ్విజయంగా అశ్వమేధ గాయత్రి యజ్ఞం



విజయవాడ, సూర్య బ్యూరో : నమో గాయత్రీ మాత అంటూ సకల మంత్రాలకు ఆదిదేవతైన గాయత్రీ మాతను భక్తకోటి వేడుకొంది. అశ్వమేథ గాయత్రి మహాయజ్ఞం గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం చినకాకానిలోని ఎన్ఆర్ఐ వైద్య కళాశాల ప్రాంగణంలో రెండవరోజు గడిచింది. హరిద్వార్ నుంచి వచ్చిన బ్రిజ్‌మోహన్‌గౌడ్ పర్యవేక్షిస్తున్నారు. శనివారం దేవపూజనం, విశిష్ట ఉద్భోదనలు జరిగాయి. అనంతరం సాంస్కృతిక కార్యక్రమం జరిగింది. 5న ప్రారంభమైన అశ్వమేధ గాయత్రి మహాయజ్ఞం 8వ తేదీ మహా పూర్ణాహుతితో పూర్తవుతుంది. హరిద్వార్ నుంచి ప్రముఖ పూజారి పరమా నంద్ ద్వివేది, పండిట్ గాయత్రి కిషోర్, 20 మంది పురోహితుల బందం కార్య క్రమాలు నిర్వహించారు. ఇంగ్లండ్, అమెరికా, రష్యా, నేపాల్ నుంచి దేశంలోని 29 రాష్ట్రాల నుంచి ప్రతినిధులు, గాయత్రి సాధకులు యజ్ఞశాలకు హాజర య్యారు. మాతా భాగవతీదేవి భోజనాశాల, ఏడు ఎకరాల్లో ఆవాసం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని విశ్వగాయత్రి పరివార్ మహాసమ్మేళనం, నిర్వాహకులు కోరుతున్నారు. విశేష కార్యక్రమాలు ఆదివారం యజ్ఞం, సంస్కారాలు, విశిష్ట ఉద్భోధన, విరాట్ దీపయజ్ఞం, సోమవారం మహా పూర్ణాహుతి, దేవతలందరికీ ఆత్మీయ వీడ్కోలుతో ముగిస్తుందని నిర్వాహకులు తెలిపారు.

డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ సమావేశం

విజయవాడ, సూర్యబ్యూరో : జిల్లాలో 2017–18 ఆర్థిక సంవత్సరంలో 321 పారిశ్రామిక యూనిట్లు నెలకోల్పడం ద్వారా 12 కోట్ల 16 లక్షలు విలువైన రాయితీలు మంజూరు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి. లక్ష్మీ కాంతం అన్నారు. శనివారం నగరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పరిశ్రమల శాఖ అధికారులతో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీయల్ ప్రమోషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. పరిశ్రమల స్థాపనకు సమ ర్పించే ధరఖాస్తులను సింగిల్ విండో విధానంలో త్వరితగతిన అనుమతులను మంజూరు చేస్తూన్నా మన్నారు. జిల్లాలో ఎక్కడా ఎటువంటి పెండింగ్ ధరఖాస్తులు ఉండరాదని, వాటిని తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మంచి బుద్ధిని ప్రసాదించాలని ప్రార్థించాం

ఏపి కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎన్. రఘువీరారెడ్డి

విజయవాడ, సూర్య బ్యూరో : మూడున్నరేళ్ళుగా కేంద్రంలోని బిజేపి, రాష్ట్రంలోని టిడిపి ఒకరిపై ఒకరు నిందలు వేసుకుని పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో తీవ్రమైన జాప్యం చేస్తున్నారని, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే పోలవరం ప్రాజెక్టు నేటికి దాదావు పూర్తి అయ్యేదని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ ఎన్. రఘువీరారెడ్డి తెలి పారు. ఈ నెల 7వ తేదీ నుంచి 10వ తేదీ వరకు దవళేశ్వరం నుంచి పోల వరం ప్రాజెక్టు వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోల వరం మహా పాదయాత్ర ప్రారంభిస్తున్న నేపథ్యం లో శనివారం ఏపిసిసి నాయకులతో కలిసి రఘువీరారెడ్డి దుర్గమ్మ దర్శించుకున్నారు.

ఈ నెల 10న సామూహిక సత్యాగ్రహం చేయబోతున్నామని, దానిని విజయవంతం చేయుతల్లి, మా లక్ష్యం ఎదైతో ఉందో అది నెరవేరడానికి తల్లీ మీ ఆశీస్సులు కావాలి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి ప్రసాదించుతల్లీ, ఇది నెరవేరాలి. ఇది ఐదు కోట్ల ప్రజల కల. కాంగ్రెస్ పార్టీ అహర్నిశలు దీని కోసం పాటుపడింది. ఈ రోజు కీర్తి ప్రతిష్ట కోసం భ్రష్టా పెట్టుస్తున్నారు. తల్లీ పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయనువ్వు అని కనకదుర్గమ్మ తల్లి ఆలయం కింద 101 కొబ్బరికాయలు కొట్టి ఆ తల్లిని ప్రార్థించామన్నారు. అమ్మవారి ఆలయంలో రాజకీయాలు వద్దని, అమ్మవారి ఆలయంలో తాంత్రిక పూజలపై ఏమిజరిగిందో భక్తులకు చెబితే గౌరవంగా ఉంటుందన్నారు.

అమ్మవారిని దర్శించుకున్నవారిలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్, ఏపిసిసి ప్రధాన కార్యదర్శి మీసాల రాజేశ్వరరావు, నరహార శెట్టి నరసింహారావు, అధికార ప్రతినిధి కొలనుకొండ శివాజి, వి,గురునాధం, వింతా సంజీవరెడ్డి, నిమ్మల జ్యోతికా, డిసిసి అధ్యక్షులు ధనేకుల మరళీ, అల్లంపూర్ణ, నాంచారయ్య, కొరగంజి భాను, పొదిలి చంటిబాబు, మహిళా కాంగ్రెస్ నేతలు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్రప్రదేశ్‌ను అగ్రభాగాన నిలబెడతాం

- విభజన పరులు కుళ్లికుళ్లీ బాధపడేలా అభివృద్ధి
- పేద ప్రజలకు 19 లక్షల పక్కా గృహాలు
- కాంగ్రెస్ హయాంలో దెయ్యాలకు పింఛన్లు ఇచ్చారు
- రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

సూర్య బ్యూరో, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి అగ్రభాగాన నిలబెడుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. నెల్లూరు జిల్లాలోని నెల్లూరు రూరల్ పరిధిలో కోడూరుపాడులో శని వారం జరిగిన జన్మభూమి మావూరు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథి గా హాజరయ్యారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ విభజన అనంతరం రాష్ట్రానికి 927 ఇండస్ట్రీలు 3.50 లక్షల కోట్ల పెట్టుబడులతో వివిధ పరిశ్రమలు స్థాపించాయన్నారు. రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. 2022నాటికి ఏపీని దేశంలో అభివృద్ధి చెందిన రాష్ట్రాలలో మొదటి మూడు స్థానాలలో నిలబెడతామన్నారు. 2029నాటికి ఏపిని దేశంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. గ్రామాభివృద్ధిలో ప్రజలను భాగస్వా ములు చేయడమే లక్ష్యంగా జన్మభూమి ముఖ్య ఉద్దేశ్యమన్నారు. వివిధ రంగా ల్లో బాగా పనిచేసిన వారికి అవార్డులు కూడా అందిస్తామన్నారు. ఎంత ఆస్తి వున్న చదువులేకపోతే ఎందుకు పనికిరారని ఏపీలో పిల్లలు మట్టిలో మణిక్యాలు



న్నారు. వారిని ప్రోత్సహిస్తే ప్రపంచాన్నే జయిస్తారన్నారు. రాష్ట్ర విభజనతో అన్ని రకాలుగా నష్టపోయామన్నారు. మన తెలివితేటతో రాష్ట్రాన్ని విభజన పరులు కుళ్ళి కుళ్ళి బాధపడేలా అభివృద్ధి చేస్తామన్నారు. మరుగుదొడ్లు లేకపోవడం వల్ల ఆడ పిల్లలు స్కూల్స్ మానేస్తున్నారని ఆత్మగౌరవ నినాధంతో ప్రతి పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణాన్ని చేపట్టామన్నారు. మరుగుదొడ్ల నిర్మాణానికి 15వేల రూపాయలను మంజూరు చేస్తున్నామని దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా వుంచుకొని ఆదర్శంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. మున్సిపాలిటిల్లో రోడ్డు ప్రక్కన చెత్తా చెదారా లను పడివేయడం వల్ల భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయన్నారు. చెత్త నుంచి విద్యుత్‌ను తయారు చేసే ప్రక్రియను ప్రారంభించామన్నారు. తడి, పొడి చెత్తను వేరువేరుగా సేకరించే ప్రయత్నం చేస్తున్నామన్నారు.

శాంతి భద్రతలకు ఎవరైనా భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. జన్మభూమిలో భాగంగా అన్ని మున్సిపాలిటీల్లో 5కె రన్‌ను నిర్వహిస్తున్నా మన్నారు. కాంగ్రెస్ హయాంలో దెయ్యాలు కూడా పింఛన్‌లు తీసుకున్నాయని ఇటువంటి అవినీతి పరుల ఆటలు టీడీపీ హయాంలో సాగవన్నారు. ప్రతి పేదవాడికి పక్క గృహం అందించాలన్న ధ్యేయంతో టీడీపీ ప్రభుత్వం 19లక్షల పక్కా గృహాలు మంజూరు చేసిందన్నారు. ఈ సందర్భంగా 100కోట్ల డ్వాక్రా రుణాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొంగూరు నారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అమర్‌నాథ్ రెడ్డి, ఎమ్మెల్సీలు వాకాటి నారాయణరెడ్డి, రాజధాని కమిటీ సభ్యులు బీద మస్తాన్ రావు, టీడీపీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, మాజీ మంత్రులు పరసా రత్నం, తాళ్ళపాక రమేష్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తాళ్ళపాక అనూరాధ, కో ఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు మెటుకూరి ధనుంజయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీబీఎస్ విధానంపై అవగాహన కల్పించాలి



విజయవాడ, సూర్య బ్యూరో : ఎపీ సీఆర్‌డీఏ కమీషనర్ చెరుకూరి శ్రీధర్ ఆదేశాల మేరకు శనివారం విజయ వాడ ఎపీ సీఆర్‌డీఏ కార్యాలయంలో బిమ్ బేస్డ్‌బిల్డింగ్ అప్రూవల్ సిస్టం (బిబిఎఎస్)పై ఎపీ సీఆర్‌డీఏ అధికారుకు, ఇంజనీర్లకు, లైసెన్సుడ్ సర్వేయర్లకు, ఆర్కిటెక్ట్‌లకు సాఫ్ట్‌టెక్ ప్రతినిధులు అవగాహన కల్పించడం జరిగింది. రాజధాని నగర పరిధిలోని ఎల్పీఎస్ లే అవుట్లలో నిర్మించనున్న భవనాలకు బిబి ఎఎస్ విధా నంలో ఆన్‌లైన్‌లో అనుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలియ జేశారు. రివెట్ (ఆర్ఐవిఈటీ) సాఫ్ట్ వేర్‌లో తయారుచేసిన ప్లాన్ 3డీ మోడల్‌ను ఆన్‌లైన్‌లో ఆప్‌లోడ్ చేయా ల్సి వుంటుందన్నారు. అప్‌లోడింగ్ విధానాన్ని సాఫ్ట్‌టెక్ ప్రతినిధులు సవివ రంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎపీసీఆర్‌డీఏ సీనియర్ ప్లానింగ్ ఆఫీసర్ జి. నాగేశ్వరరావు, జోనల్ అసిస్టెంట్ డైరెక్టర్లు చిట్టేల మధుసూధన రావు, టి. నరేంద్రనాథ్‌రెడ్డి, అసిస్టెంట్ ప్లానర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అమృతహస్తం, బాలామృతం ద్వారా పౌష్టికాహారం



విజయవాడ, సూర్య బ్యూరో : రాష్ట్రంలో మహిళలు, పిల్లల సంక్షేమం కోసం ప్రభుత్వం అమృతహస్తం, బాలామృతం ద్వారా పౌష్టికాహారాన్ని అందిస్తుందని వాటిని ఉపయోగించుకుని మహిళలు తమ ఆరోగ్యాన్ని పరిరక్షించు కోవాల్సిన అవసరముందని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి కాకి సునీత తెలి పారు. శనివారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పాల్గొని సునీత మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా జన్మభూమి కార్య క్రమం 43వ డివిజన్‌లో ఒక పండుగ వాతావరణంలో దిగ్విజయంగా జరుగుతుందన్నారు. అమృతహస్తం కార్యక్రమం ద్వారా గర్భిణులు, బాలింతలకోసం అంగన్ వాడీ సెంటర్లలో పూర్తి భోజనం పెడుతున్నారన్నారు. ప్రతి మహిళ వారి బాగో గుల కోసం ఆహారం, వైద్యం విషయంలో పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు మాట్లా డుతూ జన్మభూమి మా ఊరు కార్యక్రమాలు డివిజన్ స్థాయిలో పండుగ వాతా వర ణంలో జరుగుతున్నాయన్నారు. జన్మభూమి మా ఊరులో ప్రజల సమస్యలను తెలుసుకోవడం తోపాటు వాటికి పరిష్కారం కనుగునే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు.

పేదరికం లేని సమాజం టిడిపి ప్రభుత్వ లక్ష్యం



- ఆర్థిక లోటులోనూ సంక్షేమ పథకాలు అమలు
- చంద్రన్న సారథ్యంలో నవ్యాంధ్ర అభివృద్ధి బాట
- అభివృద్ధిలో ప్రతి గ్రామం ఆదర్శంగా నిలవాలి
- కార్పొరేషన్ల రుణాలతో పేదలు ఆర్థికోన్నతి సాధించాలి
- పార్టీలకు అతీతంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలు
- పండుగ ఆనందంగా జరుపుకోవాలనే 'చంద్రన్న సంక్రాంతి కానుకలు' పంపిణీ
- త్రాగు నీటి సమస్య పరిష్కారానికి రూ 340 కోట్లతో ప్రతిపాదనలు
- గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి నా సహకారం అందిస్తా
- లబ్ధిదారులకు పెన్షన్లు, రేషన్‌కార్డులు, డ్వాక్రా చెక్కులు అందజేసిన మంత్రి శిద్ధా, కలెక్టర్ వినయ్ చంద్, ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

అర్ధవీడు, మేజర్‌న్యూస్ : గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని రాష్ట్ర పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖామంత్రి శిద్ధా రాఘవరావు పేర్కొన్నారు. శనివారం గిద్దలూరు నియోజకవర్గంలోని అర్ధవీడు మండలం భోగోలు గ్రామంలో జరిగిన 5వ విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి శిద్ధా ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి గ్రామ సభను ప్రారంభించారు. అనంతరం అనంతరం అందరిచేత జన్మభూమి ప్రతిజ చేయించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామీణఅ ప్రాంతాల్లో గతంలో రోడ్లు సరిగా లేవని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి రహదారులను నిర్మించడంతోపాటు రహదారుల అభివృద్ధి కూడా పెద్దయెత్తున కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో రోడ్ల నిర్మాణం శర వేగంతో జరుగుతోందన్నారు. అంతేగాక గ్రామీణ ప్రాంతాల్లో అంగన్‌వాడీ, గ్రామ పంచాయితీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల భవనాలను పెద్దయెత్తున నిర్మించడం జరుగుతుందన్నారు. కేవలం రూ 149లకే ఫైబర్ నెట్ సౌకర్యం గ్రామీణ ప్రాంత ప్రజలకు కల్పిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజల ఇబ్బందులు తెలుసుకుని వారి నుంచి అర్జీలు స్వీకరించి తక్షణమే పరిష్కరించేందుకు జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం - అభివృద్ధికి పెద్దపీట వేసి ఆ దిశగా అనేక కార్యక్రమాలు, పథకాలుఅమలు చేస్తోందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలవుతన్నాయన్నారు. ఉమ్మడి రాష్ట్రం విభజించాక 16 వేల 500 కోట్ల రూపాయల లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. పేదరికం లేని సమాజం తేఎ లన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉప్పన్నప్పటికీ 24 వేల కోట్ల రుణాలు మాఫీ చేసి చరిత్ర సృష్టించారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీ, కాపు, బ్రహ్మణ కార్పొరేషన్‌ల ద్వారా లబ్ధిదారులకు రాయితీతో రుణాలు అందించి వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నామన్నారు. వైద్య రంగంలో ఎన్నో సంస్కరణలకు శ్రీకారం చుట్టామని ఇందులో భాగంగానే పేద ప్రజలకు 62 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా అందజేస్తున్నామన్నారు. సంక్రాంతి తర్వాత పేద ఎస్సీలకు రూ. 40 వేలు, ఎస్టీలకు రూ 50 వేలు, బీసీలకు రూ 35 వేలు పెళ్లి కానుకలు అందజేసి ఆదుకుంటామన్నారు. గోదావరి-కృష్ణ నదుల అనుసంధానం ద్వారా పట్టిసీమ ప్రాజెక్టును చేపట్టామని చేపట్టాలని త్వరలో పెన్నా నదిలో కూడా అనుసంధానం చేయాలనుకున్నామన్నారు. గిద్దలూరు శాసన సభ్యులు ఆశోక్‌రెడ్డి విజప్తి మేరకు అర్ధవీడులో మురికికాలువల నిర్మాణానికి రూ 10 లక్షలు మంజూరు చేస్తున్నామని మంత్రి ప్రకటించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ మాట్లాడుతూ జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో అన్నీ ప్రభుత్వ శాఖాధికారులు ప్రజల దగ్గరకే వచ్చి వారి సమస్యలు తెలుసుకొని అక్కడిక్కడే పరిష్కరిండం జరుగుతుందన్నారు. గత నాలుగు విడతల్లో వేలాది అర్జీలు వచ్చాయని వాటిని చాలా వరకు పరిష్కరించామన్నారు. అలాగే 15 వేలకు పైగా కొత్తగా రేషన్‌కార్డులు మంజూరు చేసి చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తున్నామని సంక్రాంతి పండుగను బడుగు, బలహీనవర్గాల ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలన్నారు.

ప్రజల నుంచి స్వీకరించే ప్రతీ అర్జీని క్రమబద్ధంగా షాపులో నమోదు చేసి 1100 పరిష్కర వేదికలో అప్‌లోడ్ చేయడం జరుగుతోందన్నారు. ప్రతీ 35 మంది పేద కుటుబాలకు ఒక సాధికార మిత్రను ఏర్పాటుచేసి వారికి అన్నీ ప్రభుత్వం పథకాలపై శిక్షణ ఇచ్చామని వారి ద్వారా ప్రభుత్వ పథకాలు ఫలాలు సక్రమంగా ప్రజలకు అందేలా కృషి చేస్తున్నామన్నారు. గ్రామాల్లో 60 వేల గృహాలు, పట్టణాల్లో 13 వేల గృహాలు మంజూరు చేశామన్నారు. ఇళ్ళ పట్టాలు కావాల్సిన వారికి ప్రభుత్వ భూమి ఇవ్వడం కాని లేకుంటే భూ సేకరణ చేసి ఇవ్వాలని ఆర్టీవోలకు సూచనలు ఇచ్చామన్నారు. జిల్లాలో త్రాగు నీటి ఎద్దడిని నివారించేందుకు రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి నారా లోకేష్‌తాను, ఎంఎల్‌ఏలు సంప్రదించినప్పుడు దానికి వారు సముఖంగా ఉన్నారని ఇందులో భాగంగా 1,000 కోట్ల రూపాయల తొలి దశలో కావాలని ఇటీవల ప్రణాళికలు సిద్ధం చేసి పంపామన్నారు. నాగార్జునసాగర్ కాలువ ఆధునీకరణ పనులు కోసం 150 కోట్ల రూపాయలు మంజూరు చేసిందన్నారు. వెలిగొండ ప్రాజెక్టు సొరంగం త్రవ్వకం పనులు ఆలస్యం అవుతున్నందున మంత్రి శిద్ధారాఘవరావు చొరవతో కొత్త ఏజెన్సీకి పనులు అప్పగించామన్నారు. ఈ ఏడాది జూన్ నాటికి మిగిలిన 3. 5 కిలో మీటర్ల సొరంగం పూర్తి చేసి ఒక సొరంగం ద్వారానైనా నీళ్ళు ఇచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 16 వేల కోట్ల రూపాయల లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ ప్రభుత్వం గ్రామాలవారీగా అభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. నియోజకవర్గంలో సిసి రోడ్లు, నిర్మాణా నికి రూ. 50 కోట్ల రూపాయలు, త్రాగు నీటి అవసరాలకు రూ 5.20 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. నియోజకవర్గంలో రూ 420 కోట్లతో గృహ నిర్మాణం, పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం సహజ మరణం పొం న బి రాజయ్యకు సంబంధించి వారి సతీమణి వెంకట లక్ష్మమ్మకు చంద్రన్న భీమా పథకం క్రింద రూ 30 వేలు అర్థిక సహాయాన్ని మంత్రి శిద్ధా, కలెక్టర్, ఎమ్మెల్యే అందించారు. డ్వాక్రా చెక్కులు, రేషన్‌కార్లు, చంద్రన్న సంక్రాంతి కానుకలను, పింఛన్లు పట్టాదార్ పాస్ పుస్తకాల, ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం రెవెన్యూ డివిజనల్ అధికారి పెంచల కిషోర్, ఎంపిపి రవికుమార్ యాదవ్, జెడ్పీటీసీ వెంకట లక్ష్మమ్మ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుకుమార్, తహాశీల్దార్ జీఎస్ఎన్ ప్రసాద్, సర్పంచ్ ఎన్నం గీత పాల్గొన్నారు.

సీపీఐ జాతీయ సమితి సమావేశాలు



విజయవాడ, సూర్య బ్యూరో : భారత కమ్యునిస్టుపార్టీ (సీపీఐ) జాతీయ సమితి సమావేశాలు ఈనెల 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకూ విజయవాడలో నిర్వహిస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ తెలిపారు. సీపీఐ అగ్రనేతలు సురవరం సుధాకరరెడ్డి, డి రాజా, జాతీయ కార్యదర్శివర్గ సభ్యుల తోపాటు 29 రాష్ట్రాలకు చెందిన రాష్ట్ర పార్టీ కార్యదర్శులు ఈ సమావేశాలకు హాజరవుతారని ఆయన వివరించారు. చివరిరోజైన 10వ తేదీన జింఖానా గ్రౌండ్స్‌లో బహిరంగసభ జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సమావేశాల్లో రాష్ట్రంలో, దేశంలో నెల కొన్న రాజకీయపరిస్థితులపై లోతుగా విశ్లేషించి నివేదికను రూపొందిస్తామన్నారు. కేరళలోని కొల్లంలో ఏప్రిల్ 25వ తేదీ నుంచి 29 వరకూ ఐదు రోజులపాటు జరిగే సీపీఐ 23వ మహాసభల్లో ఈ నివేదికపై చర్చించి ఆమోదం తెలియచేస్తారు కనుక విజయవాడలో జరిగే జాతీయ సమితి సమావేశాలకు ప్రాధాన్యం ఏర్పడిందన్నారు. కేంద్రంలో నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులు, మైనార్టీలు, రచయితలు, వామపక్ష మేధావులు, జర్న లిస్టులపై దాడులు, అనేక అకృత్యాలు జరుగుతున్నాయన్నారు. విభజన హామీ ల్లో ఏఒక్కదానిని ఇంతవరకూ నెరవేర్చని కేంద్రాన్ని నిలదీసేందుకు సీఎం చంద్రబాబు సహా ఎంపీలు ఎందుకు భయపడుతున్నారో అర్థం కావడం లేద న్నారు. రాష్ట్రంలో దళితులపై దాడులు పెరిగిపోతున్నాయని రామకృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జల్లి విల్సన్, కృష్ణాజిల్లా కార్యదర్శి అక్కినేని వనజ, విజయవాడ నగర కార్యదర్శి దోనేపూడి శంకర్ పాల్గొన్నారు.


సయ్యద్ ఆలీ హుస్సేన్ షా ఖాదరి

ఆవులియా ఉరుసు మహోత్సవాలు



విజయవాడ, సూర్య బ్యూరో : సయ్యద్ ఆలీ హుస్సేన్ షా ఖాదరి ఆవులియా ఉరుసు మహోత్సవాలు ఈనెల 14, 15 తేదీలలో నిర్వహిస్తున్నామని మేనేజ్ మెంట్ కమిటీ ఛైర్మన్ షేక్ సలీం, కార్యదర్శి షేక్ కరీముల్లాలు తెలిపారు. శనివారం సాయంత్రం ప్రకాశం బ్యారేజీ సమీపంలోని దర్గా ప్రాంగణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమా వేశంలో ఉత్సవాలు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో పురాతన చరిత్ర గల ఈ దర్గాకు రాష్ట్ర వ్యాప్తంగా ముస్లీంలు వచ్చి ప్రార్ధనలు నిర్వహించడం అనాధిగా జరుగుతుందని వారు తెలిపారు. ఈ నెల 14 ఆదివారం రాత్రి 10 గంటలకు రాజకుమార్ థియేటర్ సమీపంలోని ఉరుసు (గంథం) ఊరేగింపు అత్యంత వైభవంగా జరుగుతుందన్నారు. ఇస్లాంపేట వించిపేట, నైజాంగేటు తిరిగి తారాపేట కృష్ణా బ్యారేజీ వద్ద దర్గా షరీఫ్ తెల్ల వారు జాము 3 గంటలకు ఊరేగింపు చేరుతుందన్నారు. ఫాతెహా అనంతరం ప్రసాదం పంపిణీ వుంటుందని, 15న సోమవారం రాత్రి 7 గంటలకు చిరాగ (దీపారాధన) జరువుతామని తర్వాత జరిగే కార్యక్రమంగా ఖవ్వాలి వుందని నిర్వాహకులు తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ముతావలి ఖాజామోహిద్దీన్ పీరా, సభ్యులు అంజాద్ హుస్సేన్ బేగ్, మహ్మద్ ఆయూబ్, రియాజ్ అహ్మద్, సయ్యద్ ఖాదర్, షేక్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

10న భూ సేకరణ చట్ట సవరణ సదస్సు



విజయవాడ, సూర్య బ్యూరో : 2013 భూసేకరణ చట్టానికి రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన సవరణ బిల్లును నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సమితి ఆధ్వర్యాన రాష్ట్ర స్థాయి సదస్సు ఈ నెల 10వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు విజయ వాడ ప్రెస్‌క్లబ్‌లో జరుగుతుందని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. అఖిల భారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి అతుల్‌కుమార్ అంజాన్ ముఖ్య అతిధిగా హాజరవుతారన్నారు. వ్యవసాయ శాఖ మాజీమంత్రి వర్యులు వడ్డే శోభనాద్రీశ్వరరావు, కిసాన్ సభ జాతీయ ఉపాధ్యక్షులు రావుల వెంకయ్య వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొంటారని ప్రసాద్ తెలిపారు. 2013 భూసేకరణ చట్టానికి కేంద్ర ప్రభుత్వ సూచనల ప్రకారం రాష్ట్ర ప్రభు త్వం నవంబర్ 29న అసెంబ్లీ, కౌన్సిల్‌లో సవరణలతో కూడిన బిల్లు ప్రవేశ పెట్టిందన్నారు. ప్రభుత్వం ఏకపక్షంగా ప్రవేశపెట్టిన ఈ బిల్లు రాష్ట్రపతి ఆమోదం జరిగితే రైతులు, వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదలు, చేతివృత్తిదారులకు తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు. ఈ చట్టం వల్ల నయా భూస్వాములు, కార్పొరేట్లకు మేలు జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన సవరణ బిల్లు రాష్ట్రపతి ఆమోదం తెలుపకుండా ఒత్తిడి తెచ్చేందుకు జరుగు సదస్సును జయప్రదం చేయాలని ప్రసాద్ కోరారు.

జన్మభూమిలో అర్జీలు పరిష్కారానికి కృషి

ఏపీ ప్రభుత్వ కమ్యూనికేషన్ సలహాదారు పరకాల ప్రభాకర్

విజయవాడ, సూర్య బ్యూరో : జన్మభూమి కార్యక్రమంలో అర్జీలు స్వీకరించటమే కాకుండా నిర్దిష్ట లక్ష్యాలను చేరుకోవటానికి సమాలోచనలు, చర్చలు జరగాలన్నదే ప్రభుత్వ విధానమని ఏపీ ప్రభుత్వ కమ్యూనికేషన్ సలహాదారు పరకాల ప్రభాకర్ తెలిపారు. శనివారం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాల యంలో గల మీడియా పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావే శంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు డా. పరకాల ప్రభాకర్ మాట్లాడుతూ ఈ నెల 2, 3, 4, 5 తేదీలలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో 5,24,370 మంది నుంచి వినతులు వచ్చాయని, ఈ నాలుగు రోజులలో 27,14,685 మంది పాల్గొన్నారని తెలిపారు. జన్మభూమి మాఊరు కార్యక్రమాలలో 89,897 మందికి రేషన్ కార్డులు ఈ నాలుగు రోజులలో పంపిణీ చేయడం జరిగిందన్నారు. కొత్తగా అర్హులైన వారికి 50,585 క్రొత్త పెన్షన్లు మంజూరు చేశామన్నారు. ఈ నాలుగు రోజులపాటు 8,704 హెల్త్ క్యాంపులు నిర్వహించగా, ఇందులో 5,25,969 మంది రోగులను పరీక్షించామన్నారు. కంటి సమస్యలపై పరీక్షించి 19,751 మందికి కళ్లజోళ్లు పంపిణీ చేశామన్నారు. యాక్టివిటీస్ బిలో కళా ప్రదర్శనలు, వకృత్వం, ఆటల పోటీలు, వ్యాస రచన పోటీలలో పాల్గొన్న వారికి పురస్కారాలు అందించామన్నారు. ఈ పోటీలలో 83,463 మంది పాల్గొన్నారన్నారు. నిన్న ఒక్కరోజే వినతులు 1,41,755 మంది నుంచి వచ్చాయన్నారు. అత్యధికంగా చిత్తూరు జిల్లా నుంచి 17,955, అత్యల్పం శ్రీకాకుళం జిల్లా నుంచి 3,595 వచ్చాయని, 8,27,902 మంది ప్రజలు పాల్గొన్నారన్నారు. అత్యధికంగా గుంటూరు నుంచి 1,34,395, అత్యల్పంగా శ్రీకాకుళం జిల్లాలో 33,479 మంది పాల్గొన్నా రన్నారు. రేషన్ కార్డులు 22,541 కార్డులు పంపిణీ చేయడం జరిగిందని, అత్యధికంగా కర్నూలు నుంచి 3,008 మంది, శ్రీకాకుళం నుంచి అత్యల్పంగా 668 మంది పాల్గొన్నారన్నారు. రేషన్ కార్డులు 13,984 మందికి మంజూరు చేయగా, అత్యధికంగా



పశ్చిమగోదావరిలో 3,792, అత్యల్పంగా విజయనగరంలో 64 ఇవ్వడం జరిగిందన్నారు. పనిముట్లు అత్యధికంగా 5,008 మందికి విజయనగరంలో ఇవ్వగా, తక్కువగా పశ్చిమగోదావరిలో 5 ఇవ్వడం జరిగిందన్నారు. హెల్త్ క్యాంపులు తూర్పుగోదావరిలో అత్యధికంగా 209 కాగా అత్యల్పంగా విశాఖలో 131 నిర్వహించడం జరిగిందన్నారు. హెల్త్‌క్యాంపులలో నమోదు చేసుకున్న రోగుల సంఖ్య 1,37,399 కాగా కళ్లజోళ్ల పంపిణీ 5,173 మందికి పంపిణీ చేయడం జరిగిందన్నారు. యాక్టివిటీబిలో 22,228 పురస్కారాలు అందజేయగా అత్యధికంగా గుంటూరు జిల్లా నుంచి 4,865, అత్యల్పంగా విశాఖ పట్నం జిల్లా నుంచి 512 అందించడం జరిగిందన్నారు. 6వ తేదీ శనివారం జన్మభూమిమా ఊరు కార్యక్రమం కింద సాయంత్రం 5 గంటల వరకు వచ్చిన సమాచారం ప్రకారం ఇప్పటివరకు 50,217 వినతులు రాగా 2,47,967 మంది ప్రజలు పాల్గొన్నారన్నారు. రేషన్ కార్డులు 9,225 మందికి పంపిణీ చేసామని, పెన్షన్లు 5,207 మందికి కొత్తగా మంజూరు చేశామన్నారు. పనిముట్లు 825, హెల్త్‌క్యాంపులు 700 నిర్వహించగా అందులో రోగులు 49,600 మంది నమోదు చేసుకున్నారన్నారు.

4వ విడత జన్మభూమికి, 5వ విడత జన్మభూమికి పోలికలు

4వ విడత జన్మభూమిలో మొదటి రోజు 1,07,000 మంది పాల్గొనగా, 5వ విడత జన్మభూమిలో మొదటి రోజు 67,795 మంది పాల్గొన్నారన్నారు. 4వ విడత జన్మభూమి 2వ రోజు 2,00,000 మంది నమోదు కాగా, 5వ విడత జన్మభూమి రెండవ రోజు 1,65,000 మంది, 4వ విడత జన్మభూమి 3వ రోజు 1,92,000, 5వ విడత జన్మభూమి 3వ రోజు 1,45,000 మంది, 4వ విడత జన్మభూమి 4వ రోజు 2,27,000 మంది , 5వ విడత జన్మభూమి 4వ రోజు 1,41,000 మంది పాల్గొన్నారన్నారు. రేషన్ కార్డుల పంపిణీలో 4వ విడత జన్మభూమి మొదటి రోజు 50,603 పంపిణీ చేయగా, 5వ విడత జన్మభూమి మొదటి రోజు 14,000, 4వ విడత జన్మభూమి రెండవ రోజు 24,000, 5వ విడత జన్మభూమి 2వ రోజు 28,000, 4వ విడత జన్మభూమి 3వ రోజు 63,000, 5వ విడత జన్మభూమి 3వ రోజు 21,000, 4వ విడత జన్మభూమి 4వ రోజు 73,000, 5వ విడత జన్మభూమి 4వ రోజు 22,000 పంపిణీ చేసినట్లు చెప్పారు. ఫించన్లు 4వ విడత జన్మభూమి మొదటి రోజు 2,22,000, 5వ విడత జన్మభూమి మొదటి రోజు 8,00,000, 4వ విడత జన్మభూమి రెండవ రోజు 1,90,000, 5వ విడత జన్మభూమి రెండవ రోజు 16,000 మంది, 4వ విడత జన్మభూమి 3వ రోజు 2,88,000, 5వ విడత జన్మభూమి 3వ రోజు 11,000 మంది, 4వ విడత జన్మభూమి 4వ రోజు 3,50,000 మంది, 5వ విడత జన్మభూమి 4వ రోజు 13,000 మంది నుంచి వినతులు వచ్చినట్లు చెప్పారు.

ఏపి యువతకు ఏపీలోనే ఉద్యోగాలు కల్పించాలి

అమరావతి, సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్లోని యువతకు ఆంధ్రప్రదేశ్లోనే ఉద్యోగాలు కపిలిపించాలానే దృఢసంకల్పంతో, వావిలాల సంస్థ వారిచే శనివారం గుంటూరునందున్న వారి సంస్థనందు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెటిరో డ్రగ్స్ వారు మరియు స్కీమాక్స్ టెక్నాలజీస్ సంస్థలు విచ్చేసి వారి వారి సంస్థలలో ఉద్యోగావకాశాలు కలిపించడానికై ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వావిలాల సంస్థ అధ్యక్షులు వావిలాల సత్యం, కోశాధికారి వావిలాల గౌతమ్ మరియు సంయుక్త కార్యదర్శి మన్నవ సోడేకర్, ఉద్యోగావకాశాల కోసం విచ్చే సిన వారికిసంస్థ యొక్క కార్యక్రమాలను, అమరావతి మరియు నవ్యంధ్ర ప్రదేశ్లందు జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను వివరించి, వారికి రాబోవు ఉద్యోగావకాశాలను సద్వినియోగంచేసుకోవలసిందిగా విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో సత్తెనపల్లి నియోజకవర్గ వావిలాల సంస్థ కోఆర్డినేటర్ కొత్త రామకృష్ణ కూడా పాల్గొని సత్తెనపల్లి నిరుద్యోగులను ప్రోత్సహిస్తూ ఇంటర్వ్యూలకు తీసుకువచ్చారు. మొత్తం 250 మంది ఔత్సా హికులు ఇంటర్వ్యూలలు పాల్గొనగా 23 మందికి ఈదఫా ఉద్యోగాలు లభిం చాయి. ఇంటర్వ్యూలలో సెలెక్ట్ అయినవారికి హెటేరో మరియు స్కీమాక్స్ సంస్థలు ఉద్యోగనియామక పత్రాలను అందించారు. 2017 మే నెలలో జరిపిన ఇంటర్వ్యూలలో గుంటూరు జిల్లా విద్యార్థులు ప్రతిభ కనబరిచారని సంస్థ కార్యవర్గ సభ్యులు తెలియపరిచారు. మునుముందు వావిలాల సంస్థ ఇలాంటిఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తుందని, ఆంధ్రియా యువకులు ఈ సదవకాశాలు పూర్తిగా వినియోగించుకొని ఉద్యోగావకాశాలను పొందవలెనని సంస్థ కార్య వర్గం కోరింది. ఏపి మరియు ప్రపంచవ్యాపితంగా వున్న పారిశ్రామిక సంస్థలు



తమతమ సంస్థలందు ఎటువంటి ఉద్యోగస్తులు కావలెనన్నా, వావిలాల సంస్థ ఎల్లప్పుడూ సహకరిస్తుందని ఈ సందర్భంగా సంస్థ కార్యవర్గం తెలియచేసింది.



పందెం కోడి రెఢీ

ప్రపంచంలోని ప్రతి దేశంలో కొన్ని దురాచారాలుంటాయి. వీటిల్లో కొన్నింటిని సమాజం, చట్టం రెండూ ఒప్పుకోవు. కొన్నింటిని సామాజికంగా, నైతికంగా అంగీకరిం చకపోయినా చట్టం ఆమోదిస్తుంది. చట్టం దురాచారంగా పరిగణించినవి ప్రజలు దురాచారంగా చూడరు. వాటిని తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలంటారు. వాటిని పాటించాల్సిందేనని వాదిస్తారు. ఈ విషయంలో చట్టానికి, ప్రజలకు ఎప్పుడూ ఘర్షణ జరుగుతూనే ఉంటుంది.జనం చట్టాన్ని ధిక్కరించి కూడా సంప్రదాయాల పేరుతో ఆ దురాచారాలను పాటిస్తూనే ఉంటారు. ప్రభుత్వాలు కూడా ఏమీ చేయలేవు. పైగా ఓట్ల కోసం చూసీచూడనట్లుంటాయి. కేంద్రం ఆ దురాచారాల మీద నిషేధం విధిస్తే ఎత్తేయాలని కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రంతో పోరాడతాయి.కేంద్రం నిషేధం విధించినా, న్యాయస్థానాలు కన్నెర్ర చేసినా జనం పట్టించుకోరు. అలా పట్టించుకోకపోవడానికి కారణం మంత్రులు, అధికార పార్టీ, ప్రతిపక్ష ప్రజాప్రతినిధుల మద్దతు ఉండటమే. ప్రజాప్రతినిధుల మద్దతు ఉంటుంది కాబట్టి పోలీసులూ ఏమీ చేయలేరు. ప్రతి ఏటా ఈ ప్రహసనం కొనసాగుతూనే ఉంటుంది. ఇప్పుడు మళ్లీ తెర లేచింది. అదే 'సంక్రాంతి కోడి పందాలు'.

కోడి పందాలు అనగానే గుర్తుకొచ్చేంది పల్నాటి యుద్ధం. కోడి పందాల కారణంగానే పల్నాడు యుద్ధంలో నెత్తురుపారింది. ఒకప్పుడు పల్నాడు ప్రాంతంలోని మాచర్ల ప్రాంతాన్ని మలిదేవరాజు పాటించేవారు. గురజాల ప్రాంతాన్ని నలగామరాజు ఏలేవారు. మలిదేవరాజు వద్ద బ్రహ్మనాయుడు, నలగామరాజు వద్ద నాగమ్మ మంత్రులుగా పని చేసేవారు. ఒకసారి బ్రహ్మ నాయుడు, నాగమ్మలు తమ కోళ్లతో పందాలు ఆడారు. తొలుత బ్రహ్మనాయుడు వుంజు చిట్టిమల్లు గెలవగా బరి ముగిసే సరికి నాగమ్మ వుంజు శివంగి గెలిచింది. దీన్ని మాచర్ల రాజులు అవమానంగా భావించడంతో చిలికిచిలికి గాలివానగా మారి పల్నాటి యుద్ధానికి దారి తీసింది.బొబ్బిలి యుద్ధం కూడా ఇలాగే కొడిపందాల వల్లే జరిగింది. ఒకప్పుడు బొబ్బిలి, విజయనగర వుంజులు పోటీ పడ్డాయి. బరిలో తొలుత బొబ్బిలి వుంజులు గెలవడంతో విజయనగరరాజులు ఆగ్రహించారు. ఇక్కడ కూడా ఆఖరి బరిలో బొబ్బిలి రాజుల వుంజే గెలిచింది. దీన్ని చూసి బొబ్బిలి రాజులు గట్టిగా నవ్వడంతో అవమానం గా భావించిన విజయనగర రాజుల కోపం కట్టలు తెంచుకుందని చెబుతుంటారు. ఇది చివరకు యుద్ధానికి దారి తీసింది.

పందెం కోళ్లకు పెద్దాపురం శిక్షణ

కోడి పందాలకే కాదు పందెం కోళ్లకు శిక్షణ ఇచ్చే నిపుణులకూ పెద్దాపురం ప్రసిద్ధి. రాష్ట్రం నలుమూలలనుంచీ పెద్దాపురం వచ్చి ఇక్కడి నిపుణులు పెంచిన కోళ్లను తీసుకుపోతుంటారు పందాల రాయుళ్లు అయితే ఈ పందాల ఆసక్తి ఈ నాటిది కాదు రాజుల కాలం నుండీ ఉంది., పెద్దాపురం చరిత్రలో కోడి పందాలు అనగానే టక్కున గుర్తొచ్చే రెండు పేర్లు విజయ నగరం సంస్థాన మహారాజు ఆనంద గజపతి మరియు పెద్దాపురం సంస్థానం మహారాజు రాయ జగపతి. వీరిద్దరూ విజయనగర సంస్థాన మహారాజు శ్రీ రాజా పెద విజయరామ గజపతి సంరక్షణలో కొన్ని సంవత్సరాలు పెరిగారు అయినప్పటికీ వీరిద్దరికీ ఒక్క క్షణం కూడా పడేదికాదు సకల విద్యా పారంగతులై,, సమ ఉజ్జీవులైన వీరిద్దరూ ప్రతీ విషయం లో పోటీ పడే వారు. మరీ ముఖ్యంగా కోడి పందాలలో,గెలుపోటములు ఇరువురికీ అటూ ఇటూ అయినా ఒకానొక సందర్భంలో పందెంలో ఓడిపోయిన ఆనంద గజపతి మా పెంపుడు కోడే గెలిచింది లే అంటూ గేలి చేసినట్టుగా కథనం...చారిత్రక పెద్దాపురం కోట వేదికగా కనుమ నాడు ఈ కోడి పందాలు అత్యంత వైభవంగా జరిగేవని ఆ పందాలలో పాల్గొనడానికి ... అనేక సంస్థానాల మహారాజులు వచ్చేవారని తెలుస్తుంది.మరింత ఆసక్తి కరమైన కథనం ఏమిటంటే ఒకానొక యుద్ధంలో బ్రిటీషు వారి వైపు నిలిచి పోరాడాలని ఆనంద గజపతి ... ఫ్రెంచి వారి వైపు నిలవాలని రాయ జగపతి పట్టు బట్టగా కోడి పందాల ద్వారా తేల్చుకున్నారని మరొక కథనం...

1758 చెందుర్తి యుద్ధంలో 1759వ సంవత్సరంలో ఉండూరు వద్ద జరిగిన యుద్ధంలో వీరిరువురూ హోరా హోరీగా పోటీ పడగా ఉండూ రు యుద్ధంలో పెద్దాపురం మహారాజు రాయ జగపతి తుపాకీ గుండు దెబ్బకు మరణించగా. 1760వ సంవత్సరంలో విజయ నగరం మహారాజు ఆనంద గజపతి అస్వస్థతతో మరణించినట్టుగా చరిత్ర చెబుతోంది. మొత్తానికి పందెం కోళ్లు రెండూ ఉన్నన్నాళ్లూ విరుద్ధంగా ఉండడం, మరణం కూడా స్వల్పకాల వ్యవధిలో సంభవించడం చరిత్రలో ఒక పోరు కథగా మిగిలి పోయింది . నిజానికి కోనసీమలో సంక్రాంతి సందర్భంగా జరిగే కోడి పందాలను నిషేధించడం ఎవ్వరితరం కాదనే సంగతి అందరికీ తెలుసు. తెలంగాణలో కోడి పందాలు కొన్ని ప్రాంతాల్లో ఆడతారేమోగాని ఈ పందాలకు అసలు చిరునామా ఆంధ్రప్రదేశ్. ఆ రాష్ట్రంలో దాదావు అన్ని జిల్లాల్లో ఆడతారు. అయితే గోదావరి జిల్లాలు పెట్టింది పేరు. ఈ జిల్లాల్లోనూ ఈ పందాలకు ప్రసిద్ధి పొందిన ఊళ్లు ప్రత్యేకంగా ఉన్నాయి.సంక్రాంతి సమయంలో కోడి పందాలు ఆడటం కోసమే విదేశాల్లో స్థిరపడిన తెలుగోళ్లు వస్తారంటే వీటిపట్ల మోజును ఎవరాపగలరు? సరే... ఎప్పటి మాదిరిగానే భేతాళుడు శవాన్ని భుజం మీద వేసుకొని నడిచినట్లుగా ఉమ్మడి హైకోర్టు 'తెలుగు రాష్ట్రాల్లో కోడి పందాలు జరగడానికి వీల్లేదు' అని తాజాగా రెండు ప్రభుత్వాలను హుకూం జారీ చేసింది. పందాలు జరక్కుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. మొన్నీమధ్య ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోడి పందాలు ఆడటం నేరమని, దాన్ని మానుకోవాలని హితవు చెప్పారు. కాని ఆయన కేబినెట్లోని మంత్రులు, అధికార పార్టీ ప్రజాప్రతినిధులే స్వయంగా కోడి పందాలను ప్రోత్సహిస్తున్నారు. కొందరు ప్రత్యక్షంగా పాల్గొంటున్నారు. గత ఏడాది ఇదే జరిగింది. ప్రభుత్వం ఏం చేయగలిగింది?

కోడి పందాలు తరతరాలు గా వస్తున్న సంప్రదాయమని, దీన్ని ఎవ్వరూ ఆపలేరని కొందరు మంత్రులు, ప్రజాప్రతినిధులే బహి రంగంగా ప్రకటించారు. వీరే పందాలను లాంఛనంగా ప్రారంభించారు కూడా. పోలీసులు వీరి కన్నుసన్నల్లోనే పనిచేస్తుంటారు. కొన్నిచోట్ల దాడులు చేసినా అది నామమాత్రమే. ఈసారి బడా పందెంరాయుళ్లు కొందరు విదేశీ కోళ్లు తీసుకొస్తున్నట్లు వార్తలొచ్చాయి. పందెం కోళ్లను కొన్ని నెలల ముందునుంచే పోషిస్తుంటారు కాబట్టి విదేశీ కోళ్లను ఎప్పుడో తెప్పించేవుంటారు.ఇక పెద్ద నోట్ల రద్దుతో ఏర్పడిన ఆర్థిక సంక్షోభం ఇంకా కొనసాగుతుండటం చూస్తూనే ఉన్నాం. ఇది కొత్త ఏడాదిలోనూ కొన్ని నెలలు కొనసాగుతుందని వార్తలొస్తున్నాయి. అయితే పందెంరాయుళ్లు మాత్రం 'డోంట్ కేర్' అంటున్నారు. కోట్ల రూపాయలు చేతులు మారే కోడి పందాలు ఆర్థిక సంక్షోభం కారణంగా ఆగవంటున్నారు. ఈ పందాల్లో కొత్త నోట్ల తోపాటు పాత నోట్లు (రద్దయిన) నోట్లు కూడా వాడేందుకు పందెంరాయుళ్లు సిద్ధమయ్యారని ఓ ఆంగ్ల పత్రిక సమాచారం. ఆర్థిక సంక్షోభం కారణంగా తమలో జోష్ తగ్గలేదని చెబుతున్నారట...! ఆంధ్రాలో కోడిపందాల మాదిరిగానే తమిళనాడులో సంక్రాం తికి జల్లికట్టు క్రీడ ప్రసిద్ధి. పశువుల ను (ప్రధానంగా ఎద్దులను) హింసించే ఈ క్రీడను కేంద్ర ప్రభుత్వం నిషేధించింది. పొంగల్ పేరుతో సంక్రాంతిని వేడు కగా జరుపుకునే తమిళ నాడులో జల్లికట్టుపై నిషేధం ఎత్తేయాలని అధికార అన్నాడీ ఎంకే సహా ప్రతిపక్షాలన్నీ డిమాం డ్ చేస్తున్నాయి. ముఖ్య మంత్రి పన్నీర్సెల్వం పీఠం అధిష్టించాక మొదటి సారి ఢిల్లీ వెళ్లి ప్రధానిని కలిసినప్పుడు జల్లికట్టుకు అనుమతి ఇవ్వాలని కోరారు. జల్లికట్టు కోసం పెద్ద ఎత్తున ఉద్యమిస్తా మని డీఎంకే ప్రకటించింది. తమిళ నాడులో జల్లికట్టు కూడా ఓటర్లను ఆకర్షించే అంశ మే. గత ఏడాది జయలలిత కూడా జల్లికట్టు కోసం కేంద్రాన్ని డిమాండ్ చేశారు. కాని సుప్రీం కోర్టు బ్రేక్ వేసిం ది. అయినప్పటికీ కొన్ని చోట్ల ధిక్కరించి జల్లికట్టు నిర్వహించారు. ఓట్లు కావాలి కాబట్టి అన్నాడీఎంకే పెద్దగా పట్టించు కోలేదు.అనేక రాష్ట్రాల్లో చట్టం నిషేధించిన క్రీడలు, దురాచారాలున్నాయి. అయినప్పటికీ వాటిని పూర్తిగా రూపుమాపడం సాధ్యం కాదు. ఇందుకు పాలకుల, అన్ని పార్టీల మద్దతే కారణం.

ఇండియా వర్సెస్ పాకిస్తాన్

ఇండియా వర్సెస్ పాకిస్థాన్ అంటే.. ఇదేదో క్రికెట్ మ్యాచ్ కాదు కాని అంతకు మించి రంజుగా సాగేట్టు సరికొత్త గోదావరి వాసులు కోడి పందెం బరిలను రెడీ చేస్తున్నారు. అవును ఈ ఏడాది కోడి పందేలకు పాకిస్థాన్ నుండి కోళ్లను రప్పించి మరీ వాటికి కత్తి కట్టేందుకు రెడీ అయ్యారు. సంక్రాంతి అంటే కోడి పందేలు, కోడి పందాలు అంటేనే సంక్రాంతి అలా ఉంటుంది ఆంధ్రాలో కొన్ని ప్రదేశాలు. ముఖ్యంగా గోదావరి వాసులు ఇందులో ఒక అడుగు ముందే ఉంటారు. కోడి పందేలు లేకుండా పండగేంటండీ బాబు.. అంటుంటారు తూర్పు, పశ్చిమ గోదావరి వాసులు. పాకిస్థాన్లోని సింధ్ ప్రాంతం ప్రాంతం కోడిపందేలకు బాగా ఫేమస్. అసీల్ అనే ఒక రకమైన కోడివుంజును ఎక్కువగా పందేళ్లో వినియోగిస్తుంటారు. కత్తి కట్టకుండా పందెంలో గెలవడం ఈ కోళ్ల స్పెషాలిటీ. దీంతో ఇప్పుడు గోదావరి పందెంరాయుళ్ల కన్ను పాక్ కోళ్లపై పడిందంట. పాకిస్తాన్ నుంచే కాదు... తైవాన్, మలేషియా, ఇండోనేషియా లాంటి దేశాల నుంచి కూడా ప్రత్యేకంగా బ్రీడ్ తెప్పించి పెంచుతున్నారట.








సూర్య
హైదరాబాద్
ఆదివారం
7 జనవరి 2018
10
cinema@suryaa.com

సూర్య సినిమా

అప్పుడు బాబాయ్.. ఇప్పుడు అబ్బాయ్



ఇంతకుముందు వెంకటేష్ తో కలిసి పవన్ కళ్యాణ్ నటించారు. హిందీలో ఘన విజయం సాధించిన 'ఓ మై గాడ్' చిత్రానికి రీమేక్‌గా 'గోపాల గోపాల' పేరుతో ఆ చిత్రం విడుదలైంది. ఇప్పుడు వెంకటేష్‌తో కలిసి వరుణ్ తేజ్ నటించనున్నారు. 'పటాస్, సుప్రీమ్, రాజా ది గ్రేట్' చిత్రాలతో హ్యాట్రిక్ సాధించిన యువ దర్శకుడు అనిల్ రావిపూడి ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు. వరుణ్‌కి 'ఫిదా' వంటి సూపర్ హిట్ ఇచ్చిన దిల్ రాజు.. వెంకటేష్-వరుణ్ తేజ్-అనిల్ రావిపూడి కాంబినేషన్ చిత్రాన్ని నిర్మించనున్నారు. ఫిబ్రవరి లేదా మార్చ్‌లో ఈ చిత్రం సెట్స్‌కి వెళ్లనుంది!

ఆర్.జె. సినిమాస్ మరో చిత్రం



డైనమిక్ లేడీ డైరెక్టర్ జయ బి. దర్శకత్వంలో 'ప్రేమలో పావని కళ్యాణ్', 'చంటిగాడు', 'గుండమ్మగారి మనవడు', 'లవ్‌లీ', 'వైశాఖం' వంటి సూపర్‌హిట్ చిత్రాలను నిర్మించి అభిరుచిగల నిర్మాతగా పేరు తెచ్చుకున్నారు ప్రముఖ నిర్మాత బి.ఎ.రాజు. జనవరి 7 నిర్మాత బి.ఎ.రాజు పుట్టినరోజు సందర్భంగా తమ ఆర్.జె. సినిమాస్ బేనర్‌పై మరో ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను నిర్మించనున్నట్టు ప్రకటించారు.

ఈ సందర్భంగా నిర్మాత బి.ఎ.రాజు మాట్లాడుతూ - "మా బేనర్‌లో నిర్మించిన మొదటి సినిమా 'పేమలో పావని కళ్యాణ్'. నిర్మాతగా ఎంటర్ అయి 15 సంవత్సరాలు పూర్తయింది. మా బేనర్‌లో వచ్చిన 'ప్రేమలో పావని కళ్యాణ్', 'చంటిగాడు', 'గుండమ్మగారి మనవడు', 'లవ్‌లీ', 'వైశాఖం' చిత్రాలను ఆదరించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు. ఇప్పుడు మా ఆర్.జె. సినిమాస్ బేనర్‌లో జయ దర్శకత్వంలో మరో చక్కని ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ని నిర్మించబోతున్నాం. ప్రస్తుతం ఈ సినిమాకి సంబంధించిన స్టోరీ డిస్కషన్స్ జరుగుతున్నాయి. జూన్‌లో ఈ సినిమాని స్టార్ట్ చేస్తాం. అలాగే మా సూపర్‌హిట్ మ్యాగజైన్ 24వ సంవత్సరంలోకి సక్సెస్‌ఫుల్‌గా అడుగుపెట్టింది. మా వెబ్‌సైట్ ఇండస్ట్రీ హిట్ డాట్ కామ్ మంచి రేటింగ్‌తో నాలుగో సంవత్సరంలోకి ఎంటర్ అయింది" అన్నారు.

నడిచే నిఘంటువు

ఏదైనా విషయంపై అసాధారణ స్థాయి అవగాహన కలిగినవారిని 'వాకింగ్ ఎన్‌సైక్లోపీడియా' (నడిచే నిఘంటువు) అంటుంటారు. సినిమా రంగానికి సంబంధించినంత వరకు అలా పిలిచేందుకు అర్హత కలిగిన అతి కొద్దిమందిలో బి.ఎ.రాజు ఒకరు. సూపర్‌స్టార్ కృష్ణ అభిమానిగా, ఆయన అభిమానుల లేఖలకు కృష్ణగారి స్పందనకు అక్షరరూపమిచ్చేవానిగా ఇండస్ట్రీలో కెరీర్ స్టార్ట్ చేసి, సినిమా రిపోర్టర్‌గా మారి, పత్రికాధినేతగా 'సూపర్‌హిట్' కావడంతోపాటు.. పరిశ్రమలోని పెద్ద హీరోలకు, పెద్ద నిర్మాతలు, దర్శకులు అందరికీ తలలో నాలుకగా నిలుస్తూ.. పి.ఆర్.వోకు 'స్టార్‌డమ్' తీసుకురావడమే కాకుండా.. తానే నిర్మాతగా సినిమాలు తీసే స్థాయికి ఎదిగిన బి.ఎ.రాజు ముందు ముందు మరింత అభివృద్ధి పథంలో పయనించాలని 'సూర్య సినిమా' మనస్పూర్తిగా కోరుకొంటోంది!

టచ్ చేసి చూడండి



రన్ రాజా రన్ తో తెలుగు తెరంగేట్రం చేసిన సీరత్ కపూర్.. ఆ సినిమా ఇచ్చిన ఉత్సాహంతో వరసగా సినిమాలు చేస్తూనే ఉంది. 'టైగర్, కొలంబస్, రాజుగారి గది, ఒక్క క్షణం'.. సీరత్ కపూర్ ఇప్పటివరకు తెలుగులో చేసిన సినిమాలు. కాగా సీరత్ కపూర్ సెకండ్ హీరోయిన్ గా నటించిన 'టచ్ చేసి చూడు' ఫిబ్రవరి విడుదలకు సిద్ధమవుతోంది. రవితేజ సరసన రాశిఖన్నా మెయిన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రం ద్వారా విక్రమ్ సిరికొండ దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. నల్లమలుపు బుజ్జితో కలిసి వల్లభనేని వంశీ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నిన్న విడుదలైన ఈ చిత్రం ఫస్ట్ లుక్ టీజర్ కు మంచి స్పందన వస్తోంది. ఈ చిత్రంలో తన క్యారక్టర్ చాలా బాగుంటుందని, ఈ చిత్రం కోసం తానూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నానని సీరత్ చెబుతోంది. కాగా తెలుగులో సీరత్ నటించే మరో రెండు సినిమాలు మరో రెండుమూడు వారాల్లో అధికారికంగా అనౌన్స్ కానున్నాయని సమాచారం!

గాయత్రిలో లేడీ మోహన్‌బాబుగా శ్రియ

మనసులో ఏదనుకుంటే అది బయటకు చెప్పేసే స్వభావం కలిగిన పాత్రలో శ్రియ



డా. మోహన్ బాబు ప్రధాన పాత్రలో నటిస్తున్న 'గాయత్రి' చిత్రాన్ని ఫిబ్రవరి 9న విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రంలో మొదటిసారిగా విష్ణు మంచు, శ్రీయలు జంటగా నటిస్తున్నారు. వీరిరువురు ఆదర్శ దంపతులుగా కనిపిస్తూ కొత్త సంవత్సరం రోజున విడుదలైన పోస్టర్ సందడి చేసింది. తాజాగా చిత్ర బృందం శ్రీయ పోస్టర్ విడుదల చేసింది. మధ్యతరగతి గృహిణిగా చక్కటి చీరకట్టుతో ఆకర్షణీయంగా ఉన్న శ్రీయ లుక్‌కి కూడా మంచి స్పందనే వస్తుంది. "నేనేదనుకుంటే అది చెప్పడం నాకు అలవాటు, తర్వాత సంగతి తర్వాత" అని పోస్టర్‌పై ఉన్న కాప్షన్ శ్రీయ పాత్రకు ఉన్న ప్రాధాన్యతను వివరిస్తుంది. నిజం చెప్పాలంటే నిజ జీవితంలో మోహన్‌బాబు పాత్ర ఇది. ఆయన కూడా అంతే. మనసుకు ఏదనిపిస్తే అది మాట్లాడే స్వభావం ఆయనది. ఆ స్వభావాన్ని 'గాయత్రి'లో శ్రియ పాత్రకు అన్వయిస్తూ మదన్ ఈ చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నారని సమాచారం.

గాయత్రి చిత్రానికి ఎస్.ఎస్.తమన్ సంగీతం సమకూర్చారు. నిఖిల విమల్, బ్రహ్మానందం ఇతర ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. ఫిబ్రవరి 9న మన ముందుకు రాబోతున్న గాయత్రి చిత్రాన్ని డా. ఎం.మోహన్‌బాబు తన ప్రతిష్టాత్మక బ్యానర్ శ్రీ లక్ష్మిప్రసన్న పిక్చర్స్‌పై నిర్మించగా అరియానా-వివియానా మరియు విద్యా నిర్వాణ సమర్పిస్తున్నారు.

సూర్య సరసన..



హిందీ సినిమాలపై దృష్టి సారించిన రకుల్ తాజాగా తమిళ్ లో సూర్య సినిమాకు సంతకం చేసిందని సమాచారం. సెల్వ రాఘవన్ దర్శకత్వంలో సూర్య నటిస్తున్న ఈ చిత్రంలో ఇప్పటికే సాయి పల్లవిని హీరోయిన్ గా ఎంపిక చేసి.. అధికారికంగా ప్రకటించారు. అయితే.. రకుల్ ప్రీత్ సింగ్ హిందీ సినిమా షెడ్యూల్స్ కొంచెం కన్ ఫ్యూజింగ్ గా ఉండడంతో రకుల్ ని కూడా ఈ సినిమాలో తీసుకున్నారన్న విషయాన్ని వెంటనే ప్రకటించలేకపోయారు. అయితే ఇప్పుడు రకుల్ తన సన్నిహితుల వద్ద ఈ విషయాన్ని వెల్లడించిందని.. అధికారిక ప్రకటన త్వరలో వెలువడనుంది తెలుస్తోంది!

మెమ్మెమ్మే.. అబ్బెబ్బే

మహేష్‌కి మేలు చేయని మేలో సినిమా విడుదలకు ససేమిరా అన్న ఫ్యాన్స్!

మహేష్ ఫ్యాన్స్ ఒకసారి ఫిక్స్ అయ్యారంటే వాళ్ల మాట వాళ్లే వినరు!!



కొరటాల శివ దర్శకత్వంలో మహేష్ నటిస్తున్న 'భరత్ అనే నేను' చిత్రాన్ని తొలుత సంక్రాంతికి విడుదల చేయాలని అనుకున్నారు. అయితే కొన్ని సాంకేతిక కారణాల వల్ల జాప్యం జరగడంతో ఏప్రిల్‌కి వస్తున్నారు. మహేష్‌బాబు కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచిన 'పోకిరి' ఏప్రిల్ 27న విడుదల కావడం తెలిసిందే. అలాగే మహేష్‌బాబు నటించిన 'యువరాజు' కూడా మేలోనే విడుదలైంది. అంతేకాదు.. ఇండస్ట్రీ హిట్‌గా నిలిచిన పలు సినిమాలు ఏప్రిల్ 27 లేదా 28న విడుదలయ్యాయి. 'అడవిరాముడు, అడవిసింహాలు, బాహుబలి' వంటి పెద్ద సినిమాలతోపాటు చిన్న సినిమాలుగా రూపొంది పెద్ద విజయాలు సొంతం చేసుకొన్న 'విజయ' (మురళీమోహన్), 'శుభలగ్నం, బొమ్మరిల్లు' వంటి చిత్రాలు ఏప్రిల్ 27 లేదా 28 తారీఖుల్లోనే వచ్చాయి. ఇకపోతే మహేష్‌బాబు నటించగా మేలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన పలు చిత్రాలు బాక్సాఫీస్ ముందు బోర్లాపడ్డాయి. 2004లో మే14న విడుదలైన 'నాని', 2003లో మే 23న రిలీజ్ అయిన 'నిజం', 2016లో మే 20న వచ్చిన 'బ్రహ్మోత్సవం' తీవ్రంగా నిరాశపరిచాయి. అందుకే మహేష్ తాజా చిత్రం 'భరత్ అనే నేను' చిత్రాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఏప్రిల్ 27న విడుదల చేయాలని మహేష్ ఫ్యాన్స్ ఉడుంపట్టు పడుతున్నారు. అభిమానుల మనోభావాలను గౌరవిస్తూ దర్శక నిర్మాతలు 'భరత్ అనే నేను' చిత్రాన్ని ఏప్రిల్ 27న విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

గజినీ రేంజ్‌లో గ్యాంగ్



సూర్య, కీర్తి సురేష్ జంటగా నటించిన చిత్రం 'తానా సెంద కూట్టమ్'. ఈ చిత్రాన్ని తెలుగులో యు.వి.క్రియేషన్స్ 'గ్యాంగ్' పేరుతో జనవరి 12న విడుదల చేస్తున్నారు. విఘ్నేశ్ శివన్ దర్శకుడు. ప్రమోద్, వంశీ నిర్మాతలు. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఫంక్షన్ జె.ఆర్.సి. కన్వెన్షన్‌లో జరిగింది. ఈ సందర్భంగా హీరో సూర్య మాట్లాడుతూ - 'మన అందరికీ స్కూల్‌లో ఓ గ్యాంగ్, కాలేజ్‌లో ఓ గ్యాంగ్, పనిచేసుకునే దగ్గర ఓ గ్యాంగ్ ఉంటుంది. అలాంటి గ్యాంగ్ మన లైఫ్‌లో చాలా కీలకమైన పాత్రను పోషిస్తుంది. యు.వి.క్రియేషన్స్ తెలుగులో గ్యాంగ్ అనే చాలా మంచి టైటిల్ పెట్టారు. ఇక ఈ సినిమా విషయానికి వస్తే.. అల్లు అరవింద్ మా గ్యాంగ్‌లో చాలా కీలకమైన వ్యక్తి. ఆయన సినిమా రిలీజ్‌కు ఎంతగానో సపోర్ట్ చేస్తున్నారు. అలాగే.. జ్ఞానవేల్ రాజా కూడా ఇక్కడ నా సినిమాలను గ్రాండ్‌గా విడుదల చేసే మరో గ్యాంగ్ మెంబర్. మా గ్యాంగ్‌లో యు.వి.క్రియేషన్స్ వంశీ, ప్రమోద్‌లు కూడా జాయిన్ అయ్యారు. అలాగే డైరెక్టర్ విఘ్నేశ్ శివన్ నన్ను ఈ సినిమాలో చాలా కొత్తగా చూపించారు. రమ్యకృష్ణ కూడా మా గ్యాంగ్‌లో ఓ మెంబర్‌గా కావడం ఆనందంగా ఉంది. అలాగే కీర్తి సురేష్, సినిమాటోగ్రాఫర్ దినేష్ సహా అందరూ ఎంతగానో సపోర్ట్ చేశారు. కచ్చితంగా ప్రేక్షకులకు డిఫరెంట్ ఎక్స్‌పీరియెన్స్‌ను ఇచ్చే చిత్రమవుతుంది. తెలుగులో డబ్బింగ్ కూడా నేనే చెప్పాను. కుటుంబం అంతా కలిసి చూసేలా సినిమా ఉంటుంది' అన్నారు.

విఘ్నేశ్ శివన్ మాట్లాడుతూ - 'తెలుగు ప్రేక్షకులు సినిమాను ఎంతగానో ప్రేమిస్తారు. ఈ సినిమా చేసే అవకాశం ఇచ్చిన సూర్యగాకి, జ్ఞానవేల్ రాజాగారికి, వంశీ ప్రమోద్‌లకు థాంక్స్' అన్నారు. అల్లు అరవింద్ మాట్లాడుతూ - 'గజిని' సినిమా నుండి నాకు, సూర్యకి మంచి అనుబంధం కొనసాగుతుంది. నాతో ఆయన సినిమా చేయాలని ప్రయత్నిస్తున్నారు కానీ కుదరడం లేదు. త్వరలోనే ఆ సినిమా చేస్తాం. జ్ఞానవేల్ రాజా, విఘ్నేశ్ శివన్ కలిసి చేసిన సినిమాను తెలుగులో యు.వి.క్రియేషన్స్ వంశీ, ప్రమోద్‌లు విడుదల చేస్తున్నారు. అందరికీ అభినందనలు' అన్నారు.

కీర్తి సురేష్ మాట్లాడుతూ - 'సూర్యతో నటించడం ఆనందంగా ఉంది. విఘ్నేశ్ శివన్ సినిమాను ఎంతో బాగా తెరకెక్కించారు. ఆయన టేకింగ్ చాలా కొత్తగా ఉంటుంది. రమ్యకృష్ణతో కలిసి పని చేయడం మరచిపోలేని అనుభవం' అన్నారు. మారుతి మాట్లాడుతూ - 'విఘ్నేశ్ శివన్ సినిమా 'నాను రౌడీ తాన్' చూడగానే, చాలా ఇన్నోవేటివ్‌గా అనిపించింది. ఆయన సినిమాల్లో కామెడీ టచ్ బావుంటుంది. అనిరుధ్ ఎక్స్‌ట్రార్డినరీ మ్యూజిక్ అందించారు. ఈ సంక్రాంతికి అనిరుధ్‌వి రెండు సినిమాలు విడుదలవుతుండటం విశేషం. అలాగే సూర్య మన కోసం తెలుగు నేర్చుకుని డబ్బింగ్ కూడా చెప్పడం మరో గొప్ప విషయం' అన్నారు.

తారాజువ్వ



రంజిత్, పాలక్ లల్వానీ హీరో, హీరోయిన్లుగా నటిస్తోన్న చిత్రం 'జువ్వ'. 'దిక్కులు చూడకు రామయ్య' ఫేం త్రికోటి పేట దర్శకత్వం వహిస్తున్నారు. ఎస్. వి. రమణ సమర్పణలో సొమ్మి ఫిలింస్ పై డా. భరత్ సోమి నిర్మిస్తున్నారు. ఎమ్. ఎమ్. కీరవాణి సంగీతం సమకూర్చారు. ఈ సినిమా హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో దర్శకుడు రాజమౌళి అండ్ ఫ్యామిలీ, నిర్మాత దిల్ రాజు, వైకాపా నాయకుడు బొత్స సత్సనారాయణ చేతుల మీదుగా ఆ మధ్య ప్రారంభమైంది.

ఇప్పటికే షూటింగ్ పూర్తిచేసుకుంది. హైదరాబాద్‌లో కొన్ని సన్నివేశాలు, వైజాగ్‌లో ఒక పాట..మరికొన్ని సన్నివేశాలు చిత్రీకరించారు. అలాగే మలేషియాలో రెండు పాటలు, బెంగుళూరులో కారు ఛేజింగ్ సన్నివేశాలు షూట్ చేశారు. తాజాగా యూనిట్ ప్రమోషన్ యాక్టివీటీస్‌ను కూడా ప్రారంభించింది. దీనిలో భాగంగా నేడు చిత్రం మోషన్ పోస్టర్‌ను మార్కెట్‌లోకి రిలీజ్ చేసింది. అతి త్వరలోనే మెగాస్టార్ చిరంజీవి చేతుల మీదుగా ఫస్ట్‌లుక్ పోస్టర్, టీజర్ రిలీజ్ చేయనున్నట్లు యూనిట్ తెలిపింది. అలాగే ఇదే నెల మూడవ వారంలో ఆడియో, ఫిబ్రవరిలో సినిమా రిలీజ్‌కు నిర్మాణ సంస్థ సన్నాహాలు చేస్తోంది. ఇందులో పోసాని కృష్ణమురళి, అలీ, సప్తగిరి, మురళీ శర్మ, రఘుబాబు, ప్రభాకర్, విజయ్ చందర్, ఆనంద్, ఐనాక్స్ వెంకట్, పింగ్ పాంగ్ సూర్య, జబర్ధస్త్ శ్రీను, షేకింగ్ శేషు, సారిక రామచంద్రరావు, ఏడిద శ్రీరాం, మోహన్ రావు, హిమజా, మునిరాజు, లత, తులసి, ప్రసన్న కుమార్, ప్రభాష్ శ్రీను, రాజేష్, భద్రమ్, సురేఖా వాణి, సనా, దువ్వాసి మోహన్ , ప్రజ్వాల్, ఆయుష్, ఎస్తార్ అనీల్, విషూ? ప్రియ, పద్మజా, ఫరీద్, కబీర్, అజర్, నాగు తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి కథ, మాటలు: ఎమ్. రత్నం, సాహిత్యం: అనంత శ్రీరాం, వశిష్టి, కొరియోగ్రఫీ: గణేష్, జానీ, ఎడిటింగ్: కోటగిరి వెంకటేశ్వరరావు, తమ్మిరాజు, యాక్షన్: వెంకట్, నందు, ఆర్ట్: రామ్ అరసవిల్లి, సినిమాటోగ్రఫీ: సురేష్, సంగీతం: ఎమ్.ఎమ్. కీరవాణి, నిర్మాత : డా. భరత్ సోమి, స్క్రీన్ ప్లే, దర్శకత్వం: త్రికోటి పేట.

సూర్య
హైదరాబాద్
ఆదివారం 7
జనవరి 2018



తమిళనాడులో కొనసాగుతున్న ఆందోళన

రోడ్డెక్కని 14 వేల బస్సులు

చెన్నై: రవాణా కార్మికుల సమ్మె కారణంగా తమిళనాడులో సుమారు 14వేల బస్సులు డిపోలకే పరిమిత మయ్యాయి. దీంతో ప్రయాణికులకు అవస్థలు తప్పలేదు. వారాంతంలో సుదూర ప్రాంతాలకు వెళ్లాలనుకున్న వారికి తీవ్ర ఇబ్బందులు తప్పలేదు. వేతనాలు పెంచాలని, పదవీ విరమణ పొందిన కార్మికులకు పింఛన్లు ఇవ్వాలని, తదితర డిమాండ్లపై అనేకసార్లు ప్రభుత్వాన్ని కలిసినా వారు నుంచి స్పందన లేకపోవడంతో గురువారం రాత్రి నుంచి రావాణా కార్మికులు సమ్మెకు దిగిన సంగతి తెలిసిందే. కార్మికుల సమ్మెపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వెంటనే కార్మికులు సమ్మె విరమించి విధుల్లో పాల్గొనాలని ఆదేశాలు జారీ చేసింది.

తమ సమస్యలకు సరైన పరిష్కారం దొరికే వరకు తాము సమ్మె కొనసాగిస్తామని పలు కార్మిక సంఘాలు తేల్చి చెప్పాయి. దీంతో శని వారం రెండో రోజు సమ్మె కొనసాగింది. 2.57శాతం వేతనాన్ని పెంచాలని కోరగా ప్రభుత్వం 2.44 శాతానికే ఒప్పుకుంది. మిగతా డిమాండ్లపై ప్రభుత్వం ఏం సమాధానం చెప్పలేదు అని కార్మిక సంఘాలు తెలిపాయి. సుమారు 14వేల బస్సులు రోడ్డెక్కక పోవడంతో ప్రయాణికులు ఆటోలు, రిక్షాలను ఆశ్రయిస్తున్నారు. అక్కడక్కడా ప్రైవేటు సర్వీసులు ప్రయాణికులకు సేవలు అందిస్తున్నాయి. రవాణా శాఖ వారు కొన్ని ప్రత్యామ్నాయాలు చేపట్టిన అవి అందరికీ అందుబాటులో లేకపోవడంతో అవస్థలు తప్పడం లేదు. బస్టాండ్‌ల వద్ద ప్రయాణికులు పడిగావులు కాస్తున్నారు. సుమారు 2 కోట్ల మంది ప్రజలు ప్రతి రోజూ ప్రభుత్వ బస్సుల్లో ప్రయాణాలు చేస్తారు.

ముంబై ప్రమాదం మానవ తప్పిదమే

- నివేదికను సమర్పించిన అగ్నిమాపక శాఖ అధికారులు
- మోజో బిస్ట్రో రెస్టారెంట్‌లో తొలుత అగ్నికీలలు
- ఈ రెండు రెస్టారెంట్లకు మద్యం సరఫరాకు అనుమతి లేదు
- ప్లాస్టిక్ షీట్, కాటన్ దుస్తులు ఉండడంతో మంటలు




ముంబయి: ముంబయిలోని కమలా మిల్స్ సముదాయంలో ఇటీవల జరిగిన ఘోర అగ్నిప్రమాదానికి సంబంధించిన నివేదికను అగ్నిమాపకశాఖ అధికారులు ఉన్నతాధికారులకు సమర్పించారు. మోజో బిస్ట్రో రెస్టారెంట్లో తొలుత అగ్నికీలలు ప్రారంభమై అవి వన్ అబౌ రెస్టారెంట్‌కు వ్యాపించినట్లు అధికారులు తెలిపారు. ఈ రెండు రెస్టారెంట్లకు మద్యం సరఫరా చేసేందుకు అనుమతి లేదు. కానీ నిబంధనలకు వ్యతిరేకంగా రెండు రెస్టారెంట్లలో మద్యం సరఫరా చేసినట్లు అధికారులు తెలిపారు. వీటికి తోడు వన్ అబౌ పబ్ మొత్తం మంటలు త్వరగా వ్యాపించే వస్తువులతో రూపొందించారు. కమలా మిల్స్ సముదాయంలోని ఓ భవనంపై ఉన్న ఖాళీ స్థలంలో ఈ వన్ అబౌ రెస్టారెంట్‌ను నడువుతున్నారు. తాత్కాలికంగా వెదురు కర్రలతో షెడ్ వేసి నిర్వహిస్తున్నారు. వీటిలో ప్లాస్టిక్ షీట్, కాటన్ దుస్తులు ఎక్కువగా ఉండటంతో మంటలు త్వరగా వ్యాప్తి చెందాయి. మంటలు చెలరేగగానే వన్ అబౌలో పనిచేస్తున్న బౌన్సర్ అక్కడ ఉన్న వారందరినీ రక్షించడం కోసం బాత్‌రూమ్ వైపు వెళ్లమని ఆదేశించినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. దీంతో అందరూ ప్రాణాలను రక్షించుకోవడం కోసం బాత్‌రూమ్‌లో తలదాచుకున్నారు. కానీ మంటల వేడి, పొగ కారణంగా చాలా మంది ఊపిరి ఆడక అదే బాత్‌రూమ్‌లో చనిపోయారు. మృతుల్లో బౌన్సర్ కూడా ఉన్నాడు. ఈ ప్రమాదం మానవ తప్పిదం కారణంగానే జరిగిందని అధికారులు తెలిపారు. రెండు రెస్టారెంట్లలో అగ్నిప్రమాద నియంత్రణ చర్యలు చేపట్టేందుకు ఎటువంటి సౌకర్యాలు లేకపోవడంతో ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉందని నివేదికలో పేర్కొన్నారు. మృతులు ఎక్కువగా వన్ అబౌ పబ్‌లో ఉన్నవారే. ఈ ప్రమాదంలో మొత్తం 14 మంది ప్రాణాలు కోల్పోగా.. వారిలో ఎక్కువ మంది ఊపిరాడక చనిపోయినట్లు పోస్టుమార్టం నివేదికలో వెల్లడైంది. వన్ అబౌ పబ్ మేనేజర్లను ఇప్పటికే ముంబయి పోలీసులు అరెస్టు చేశారు. ఆ పబ్ యజమాని కోసం విస్తృతంగా గాలిస్తున్నారు. అతడి ఆచూకీ చెప్పిన వారికి లక్ష రూపాయలు రివార్డు ఇస్తామని శుక్రవారం ముంబయి పోలీసులు ప్రకటించారు. ఈ నివేదికపై బృహన్ ముంబయి వురపాలకశాఖ మేయర్ విశ్వనాథ్ మహదేశ్వర్ స్పందించారు. కమలా మిల్స్ సముదాయంలో అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన వారిని విడిచిపెట్టబోమని, వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలు క్షేమం, భద్రత చాలా ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రమాదం జరిగిన మరుసటి రోజే బీఎంసీ అధికారులు ముంబయిలోని పలు ప్రాంతాల్లో అక్రమ కట్టడాలను కూల్చివేశారు. దాదావు 350కి పైగా అక్రమ కట్టడాలను కూల్చివేసి.. పలువురిపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు.

ఎప్పటికప్పుడు పేదరికంపై అంచనా



న్యూఢిల్లీ: దేశంలో ప్రస్తుత పేదరిక స్థితిగతులను గుర్తించడానికి సామాజిక–ఆర్థిక కుల గణన (ఎస్ఈసీసీ–సెక్)ను ఎప్పటికప్పుడు తాజాపర్చాలని మోదీ ప్రభుత్వం యోచిస్తోంది. ఇందుకు ఉద్దేశించిన పైలట్ ప్రాజెక్టును ఈ నెల చివరిలో అధికారులు ప్రారంభించనున్నారు. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన జిల్లాల్లో తొలుత ఈ ప్రాజెక్టును చేపడతారు. ఇందుకోసం గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ త్వరలో ఒక కేబినెట్ నోట్‌ను ప్రవేశపెట్టనుంది. కేంద్ర మంత్రివర్గం ఆమోదం లభించిన తర్వాత పది జిల్లాల్లో ప్రయోగాత్మక గణన చేపట్టే అవకాశం ఉంది. దక్షిణ, ఉత్తర, పశ్చిమ, తూర్పు, ఈశాన్య జోన్లుగా వర్గీకరించి ఒక్కో జోన్‌లో రెండు జిల్లాల్లో గణన చేపడతారు. ఈ సందర్భంగా దీనికి సంబంధించిన యాప్‌ను కూడా పరీక్షిస్తారు. ప్రయోగాత్మక ప్రాజెక్టు తుది ఫలితాలను బట్టి ఈ నమూనాలను తర్వాత దేశవ్యాప్తంగా అమలు చేస్తారు. కొత్తగా అర్హులైన వారిని జాబితాలో తప్పనిసరిగా చేర్చే లక్ష్యంతోనే నిర్దిష్ట కాలావధుల్లో క్రమం తప్పకుండా సామాజిక–ఆర్థిక కుల గణన చేపట్టనున్నారు. అదే సమయంలో పేదరిక ప్రమాణాలను దాటి ఎగువకు వెళ్లిన వారి పేర్లు వాటంతటవే జాబితా నుంచి తొలగిపోయేలా చేస్తారు. అయితే ఈ కార్యక్రమం పేరులో ఉన్నట్లు ఈ గణనకు కులంతో సంబంధం ఉండదు. కులంతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరి ఆర్థిక స్థితి వివరాలను మాత్రమే తాజాపరుస్తారు. లబ్ధిదారులు పేదరికం నుంచి బయటపడడానికి ప్రభుత్వ పథకాలు ఉపకరించాయో లేదో మదింపు వేయడానికే డేటాబేస్‌ను తాజాపర్చాలనుకుంటున్నట్లు ఒక అధికారి వివరించారు. ప్రధాని గ్రామీణ ఆవాస్ యోజన సహా ముఖ్యమైన సామాజిక సంక్షేమ పథకాలను సెక్‌తో అనుసంధానించాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో ఈ పైలట్ ప్రాజెక్టు చేపట్టనుండడం గమనార్హం.

'పాక్‌ను అలా డీల్ చేస్తాం'



వాషింగ్టన్: పాకిస్థాన్‌ను డీల్ చేయడానికి అన్ని రకాల మార్గాలు టేబుల్‌పై సిద్ధంగా ఉన్నాయని అమెరికా అధ్యక్ష నివాసం శ్వేతసౌధం వెల్లడించింది. తాలిబన్లు, హక్కనీ నెట్‌వర్క్ ఉగ్రవాదులపై పాక్ తగిన చర్యలు తీసుకోకపోతే ఏం చెయ్యాలో తమకు తెలుసని హెచ్చరించింది. ఉగ్రవాదులకు పాక్ స్వర్గధామంలా ఉంటోందని ఆరోపిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆగ్రహం వ్యక్తంచేస్తున్న సంగతి తెలిసిందే. పాక్‌కు అమెరికా దాదావు 2బిలియన్ డాలర్ల సహాయాన్ని నిలిపేసిన అనంతరం అమెరికా మరోసారి ఈ విధంగా హెచ్చరించింది. అమెరికా–పాక్‌ల మధ్య ఈ పరిస్థితిని పరిష్కరించే విషయంపై ఎలాంటి అనుమానం అవసరం లేదని. అందుకు అన్నిమార్గాలు టేబుల్‌పై ఉన్నాయని వైట్‌హౌస్ అధికారి తెలిపారు. ప్రస్తుతం పాక్‌పై తీసుకునే చర్యల గురించి కచ్చితమైన వివరాలు వెల్లడించలేమని, కానీ, తప్పకుండా పరిష్కరిస్తామన్నారు. అఫ్ఘానిస్థాన్ సరిహద్దులో ఉగ్రస్థావరాలపై పాక్ దాడులు జరపాలని అమెరికా కోరుకుంటోందన్నారు. అదే విధంగా ఉగ్రవాదులపై చర్యలు తీసుకుంటుందని భావిస్తున్నామని, అలా జరిగితే ఇరు దేశాల మధ్య తిరిగి సానుకూల పరిస్థితులు ఏర్పడతాయని పేర్కొన్నారు. ఉగ్రవాదుల అంశంపై పాక్ త్వరగా నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అమెరికా పరస్పర సహకారానికే మొగ్గు చూవుతుందని తెలిపారు. ఉగ్రవాదుల విషయంలో అమెరికా ఎంత సీరియస్‌గా ఉందో పాక్ గుర్తించాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ముష్కరులపై పాక్ తీసుకునే చర్యలను బట్టే తిరిగి అమెరికా నుంచి సాయం పొందే అంశం ఆధారపడి ఉంటుందని వ్యాఖ్యానించారు.

మంచు తుఫానుకు భళ్లుమంటున్న అద్దాలు



న్యూయార్క్: బాంబు తుపానుతో అమెరికాలో భీకర పరిస్థితులు ఏర్పడ్డాయి. తూర్పు అమెరికా గడ్డకట్టించే చలితో వణుకుతోంది. దట్టమైన మంచు కారణంగా ఇళ్లకు, కార్యాలయాలకు అమర్చిన గాజు అద్దాలు, బల్బులు పగిలిపోతున్నాయని స్థానికులు ఆ ఫొటోలను సామాజిక మాధ్యమాల ద్వారా పంచుకుంటున్నారు. ఈ ఫొటోలన్ని ఇప్పుడు నెట్టింట్లో వైరల్‌గా మారాయి. దట్టమైన మంచుకు మా ఇంటి అద్దం సగం పగిలిపోయింది, మంచుకి మా నాన్న కారు అద్దం కూడా పగిలిపోయింది. అంటూ ఎంతోమంది తమ ఇంటి, ఆఫీసులో పగిలిన అద్దాల చిత్రాలను సామాజిక మాధ్యమాల ద్వారా పంచుకుంటున్నారు. కనెక్టికట్, మైనె, మసాచుసెట్స్, న్యూహ్యాంప్ షైర్, న్యూజెర్సీ, న్యూయార్క్, రోడ్ ఐలాండ్, వర్జీనియాలో కనీసం అడుగులోతు మంచు పేరుకుపోయింది. దీంతో వాహనాలు కదల్లేని పరిస్థితి. మసాచుసెట్స్‌లోని పలు ప్రాంతాల్లో మంచుతో కూడిన వరద పోటెత్తింది. దీంతో విద్యుత్తు సౌకర్యం నిలిచిపోయింది. ఇళ్లల్లో హీటర్లు పని చేయక ప్రజలు అల్లాడిపోతున్నారు. చలిగాలులు, హిమపాతం కారణంగా పెద్ద సంఖ్యలో పాఠశాలలు, కార్యాలయాలు మూతపడ్డాయి.

ఐఈడీ పేలుడులో నలుగురు పోలీసుల మృతి

- మరో ఇద్దరికి తీవ్ర గాయాలు
- గోలె మార్కెట్ ప్రాంతంలో ఘటన
- బారాముల్లా జిల్లాలో రెచ్చిపోయిన ఉగ్రవాదులు
- సోపోర్‌లో శక్తిమంతమైన ఐఈడీ పేలుడు
- కాశ్మీర్‌లో మంచుతుపాను
- ఆరు మృతదేహాలు వెలికితీత



శ్రీనగర్ : జమ్ముకశ్మీర్‌లోని బారాముల్లా జిల్లాలో ఉగ్రవాదులు మరోసారి రెచ్చిపోయారు. సోపోర్‌లో శక్తిమంతమైన ఐఈడీ పేలుడుకు పాల్పడ్డారు. ఈ ఘటనలో నలుగురు పోలీసులు మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. సోపోర్‌లోని గోల్ మార్కెట్ ప్రాంతంలో ఈ పేలుడు సంభవించింది. ఓ దుకాణం అడుగుభాగంలో ముష్కరులు ఈ బాంబును అమర్చినట్లు పోలీసులు తెలిపారు. పేలుడు ధాటికి సమీపంలోని మూడు దుకాణాలు కూడా ధ్వంసమైనట్లు చెప్పారు. ఘటనకు పాల్పడింది ఎవరనేది తేలాల్సిఉంది. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇదిలా వుండగా కశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలో సంభవించిన మంచు తుపాను పలువురి ప్రాణాలు తీసింది. కుప్వారాతాంగ్దర్ రోడ్డులో 8 మందితో ప్రయాణిస్తున్న టాటా సుమో వాహనం ఈ తుపాను ధాటికి గురైంది. గల్లంతైన వారిలో శనివారం ఆరుగురి మృతదేహాలు వెలికి తీసినట్లు అధికారులు వెల్లడించారు. అలాగే ఈ ప్రాంతంలో గల్లంతైన ఓ ఉద్యోగిని సహాయక బృందాలు రక్షించినట్లు తెలిపారు. పోలీసు బృందాలు, సైన్యం, విపత్తు స్పందన దళం సభ్యులు గాలింపు చర్యలు చేపట్టాయి. తుపాను ప్రభావిత ప్రాంతం నుంచి ముగ్గురు వ్యక్తులను సహాయక బృందాలు రక్షించాయి. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

'మెక్సికోతో గోడకు నిధులు కావాలి'



శాన్‌డిగో: అమెరికా మెక్సికో సరిహద్దులో గోడ నిర్మాణం కోసం ట్రంప్ యంత్రాంగం 18 బిలియన్ డాలర్లు వెచ్చించేందుకు ప్రతిపాదనలు చేసింది. రాన్నున్న పదేళ్లలో మెక్సికో సరిహద్దులో గోడ నిర్మాణానికి ఈ మొత్తం కావాలని తెలిపింది. మెక్సికోతో గోడకు సంబంధించి అధ్యక్షుడు ట్రంప్ ప్రతిజ్ఞ చేసిన దానికనుగుణంగా బ్లూప్రింట్‌ను విడుదల చేశారు. ట్రంప్ అధ్యక్ష ఎన్నికల సమయం నుంచే మెక్సికో సరిహద్దులో పెద్ద గోడ కడతానని చెప్తున్న సంగతి తెలిసిందే. ఈ మేరకు సరిహద్దులో ఎక్కడెక్కడ, ఎలా గోడ నిర్మించాలి, ఎంత వ్యయం అవుతుందని అంచనాలు వేస్తున్నారు. ఈ ఏడాది 118 కిలోమీటర్ల మేర టెక్సాస్, కాలిఫోర్నియాల్లో గోడ నిర్మాణం లేదా ఫెన్సింగ్ పునర్నిర్మాణానికి ట్రంప్ యంత్రాంగం 1.6బిలియన్ డాలర్లు కావాలని కోరింది. వచ్చే ఏడాది కూడా మరో 1.6బిలియన్ డాలర్లు కావాలని కోరినట్లు అధికారులు తెలిపారు. కస్టమ్స్, సరిహద్దు రక్షణ దళాలు సరిహద్దు రక్షణ వ్యయం కోసం 33బిలియన్ డాలర్లు కావాలని ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. ఇందులో గోడ కోసం 18బిలియన్ డాలర్లు, టెక్నాలజీ కోసం 5.7బిలియన్ డాలర్లు, రోడ్డు నిర్మాణం నిర్వహణ కోసం ఒక బిలియన్ డాలర్లు, సరిహద్దులో 5000 కొత్త పెట్రోల్ ఏజెంట్లకు, 2500 సరిహద్దు ఇన్‌స్పెక్టర్లకు, ఇతర సిబ్బందికి కలిపి 8.5బిలియన్ డాలర్లు కావాలని కోరినట్లు అధికారులు తెలిపారు.

నావికాదళ స్థావర నిర్మాణంలో చైనా

- నావికా స్థావరాలను పెంచుకునేందుకు వ్యూహాలు
- జిబౌటి దేశంలో నిర్మించిన తరహాలోనే నిర్మాణం
- పాక్‌లోని గ్వాదార్ నౌకాశ్రయం సమీప ప్రాంతం ఎంపిక
- ముందే గ్రహించిన అమెరికా



న్యూఢిల్లీ: అమెరికా మాదిరిగా చైనా కూడా అంతర్జాతీయంగా కీలకమైన వ్యూహాత్మక ప్రాంతాల్లో నావికాస్థావరాలను పెంచుకునేందుకు వ్యూహాలు రచిస్తున్నట్లు దినపత్రిక సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ ఒక కథనంలో పేర్కొంది. ఇప్పటికే ఆఫ్రికాలో ఖండంలోని జిబౌటి దేశంలో నిర్మించిన తరహాలోనే పాకిస్థాన్‌లోనూ ఒక నావికా స్థావరాన్ని ఏర్పాటుచేసుకునే యోచనలో చైనా ఉన్నట్లు సమాచారం. దీనికోసం పాక్‌లోని గ్వాదార్ నౌకాశ్రయం సమీప ప్రాంతాన్ని ఎంచుకున్నారు. అన్ని రకాలుగా గ్వాదార్ నౌకాశ్రయం మిలటరీ దళాలకు వ్యూహాత్మకంగా అనుకూలమైన ప్రాంతం. ఇప్పటికీ అక్కడ యుద్ధ నౌకలకు సంబంధించి ఎలాంటి ప్రత్యేక పనులు చేపట్టకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ వివరించింది. వాణిజ్య నౌకలకు, యుద్ధ నౌకలకు వేర్వేరు కార్యకలాపాల కోసం ప్రత్యేకంగా సదుపాయాలుంటేనే అన్ని రకాలుగా అనుకూలిస్తుందని బీజింగ్ మిలటరీ నివుణుడు జౌ చెన్మింగ్ పేర్కొన్నారు. విదేశాల్లో నావిక స్థావరాలను ఏర్పాటుచేసుకోవడాన్ని చైనా ఇటీవలే చేపట్టింది. 2017, జులైలో ఆఫ్రికా ఖండవు కొమ్ముగా పిలిచే జిబౌటిలోని తీరప్రాంతంలో తొలి నావికా స్థావరాన్ని నెలకొల్పింది. దీని ద్వారా తమ మిలటరీ బలగాలను ప్రపంచ వ్యాప్తంగా విస్తరించుకోవాలని చైనా భావిస్తోంది. పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ డైలీ కూడా ప్రపంచవ్యాప్తంగా శాంతిని నెలకొల్పేందుకు చైనా తన నావిక స్థావరాలను పెంచుకుంటుందని పేర్కొంది. ఇదిలా ఉండగా చైనా పాకిస్థాన్‌లో నావికా స్థావరాన్ని ఏర్పాటుచేసుకుంటున్నట్లు అమెరికాకు చెందిన ఓ వెబ్‌సైట్ ముందే పసిగట్టి చెప్పింది. ఇరాన్ సరిహద్దుగా గ్వాదార్‌కు సమీపంలో జివానీ ద్వీపకల్పంలో ఈ స్థావరాన్ని ఏర్పాటుచేయనున్నట్టు సమాచారం. చైనా–పాక్ ఆర్థిక నడవా ప్రాజెక్టుకు సమీపంలోనే ఈ స్థావరాన్ని నెలకొల్పనుండటం గమనార్హం.

సౌదీ రాకుమారులు అరెస్టు



దుబాయ్: సౌదీ అరేబియాలో రాజవంశానికి చెందిన 11 మంది రాకుమారులను అరెస్టు చేసినట్లు అక్కడి న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది. రియాద్‌లో సౌదీ రాజుకు చెందిన ఓ రాజభవనం ఎదుట ఆందోళన చేసే ప్రయత్నం చేశారు. అధికారులు అక్కడి నుంచి వెళ్లిపోవాలని ఆదేశించినప్పటికీ వెళ్లకపోవడంతో వారిని అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. రాజ కుటుంబానికి చెందిన భద్రత బలగాలు వారి అరెస్టుకు ఆదేశాలు జారీ చేసినట్లు న్యూస్ వెబ్‌సైట్లో తెలి పింది. తమ బంధువుకు సంబంధించిన ఓ కేసు తీర్పులో పరిహారం ఇవ్వాలని, రాజ వంశీయులకు నీటి, విద్యుత్ బిల్లులను ప్రభుత్వం చెల్లించడాన్ని రద్దు చేస్తూ రాజు తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేయడానికి ప్రయత్నించారు. ఈ 11 మంది రాకుమారులను అత్యంత భద్రత ఉండే హైర్ జైలుకు తరలించినట్లు తెలుస్తోంది.

పర్యావరణ నియంత్రణపై కమిటీ



న్యూఢిల్లీ: ప్రాజెక్టుల మదింవు, పర్యావరణ పరిస్థితుల పరిశీలనకు, అనుమతుల మంజూరుకు, కాలుష్య కారకులపై జరిమానా విధించడానికి ప్రత్యేక నియంత్రణ వ్యవస్థను ఏర్పాటుచేయాలని సుప్రీం కోర్టు జారీచేసిన ఆదేశాలపై అధ్యయనానికి కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీ ఆధ్వర్యంలో ప్రత్యేక మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసినట్లు కేంద్ర పర్యావరణశాఖ సహాయమంత్రి మహేశ్‌శర్మ తెలిపారు. లోక్‌సభలో హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అడిగిన లిఖితపూర్వక ప్రశ్నకు ఆయన ఈ మేరకు సమాధానమిచ్చారు. దీన్నిపై ఇప్పటికే టీఎస్ఆర్ సుబ్రహ్మణ్యం కమిటీ ఇచ్చిన నివేదిక పరిశీలనకు ఎర్నెస్ట్ అండ్ యంగ్, అమర్‌చంద్ అండ్ మంగల్‌దాస్ సంస్థలను కన్సల్టెంట్‌గా నియమించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాలనుంచి కేంద్రానికి రూ. 1.52 లక్షల కోట్ల రుణాలు రావాల్సి ఉన్నట్లు ఆర్థికశాఖ సహాయమంత్రి పొన్‌రాధాకృష్ణన్ తెలిపారు. 2016–17 నాటికి ఏపీ నుంచి రూ. 9,304.64 కోట్లు, తెలంగాణ నుంచి రూ. 8,061 కోట్లు రావాల్సి ఉన్నట్లు వెల్లడించారు.

సమాన వేతనం ఇవ్వకపోతే అంతే!

- ఐస్‌లాండ్ అతివల విజయగాథ
- సరికొత్త హక్కులతో నూతన సంవత్సరం
- పని ప్రదేశాల్లో సమాన వేతనం అందిస్తున్న దేశం
- వేతనం ఇవ్వడానికి తిరస్కరిస్తే జరిమానా

న్యూఢిల్లీ: మహిళా సాధికారికత కోసం సంవత్సరాల తరబడి పోరాటం చేస్తున్నా నేటికీ వాటి ఫలాలు ఏ దేశాన అందిన దాఖలాలు లేవు. లింగ వివక్షత విడనాడి పని ప్రదేశాలల్లో సమాన వేతనం ఇవ్వాలని మన రాజ్యాంగంలో రాసుకున్నా అది సైతం రాతలకే పరిమితమయింది. కానీ ఐస్‌లాండ్ అతివలు తమకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించారు. ధైర్యంగా ఎదిరించారు. ఎందులో మేము మీకు తక్కువా? అంటూ గళమెత్తారు. ఆఖరికి విజయం సాధించారు. సాదరంగా నూతన సంవత్సరాన్ని సరికొత్త హక్కులతో ఆహ్వానించారు. 2018 ఐస్‌లాండ్ మహిళలకు చరిత్రలోనే మరిచిపోలేని సంవత్సరం. లింగభేదాల్లేకుండా పని ప్రదేశాల్లో సమాన వేతనం అందిస్తున్న ఏకైక దేశంగా ఐస్‌లాండ్ చరిత్ర సృష్టించింది. గతేడాది చట్టసభల్లో ప్రవేశపెట్టిన బిల్లు అన్ని అవాంతరాలు దాటి జనవరి 1, 2018 నుంచి అమల్లోకి వచ్చింది. దీంతో ఇక నుంచి ప్రభుత్వ ఏజెన్సీలు గానీ, ఇతర ప్రైవేట్ కంపెనీల్లో గానీ పనిచేస్తున్న వారి సంఖ్య 25దాటితే, అక్కడి మహిళలకు పురుషులతో పాటుగా సమాన వేతనం ఇస్తారు. దానికి సంబంధించిన అన్ని రకాల నిబంధనలను అమలు చేశారు. ఒకవేళ ఏ కంపెనీ అయిన వేతనం ఇవ్వడానికి తిరస్కరించిందో జరిమానా విధించేలా చట్టం చేశారు. లింగవివక్షతను పారద్రోలటానికి రాజధాని సమీపాన ఆస్టూవోలర్ ప్రాంతంలో మహిళలంతా ఏకమై తమ పని వేళల గురించి చర్చించుకున్నారు. మహిళలకు, వురుషులకు మధ్య సంవత్సర ఆదాయంలో తేడా 30శాతం వరకు ఉందని లెక్కించారు. క్రమంగా ఉద్యమం చేపట్టి తమ హక్కులను చట్టం రూపంలో రాబట్టుకున్నారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం ప్రకారం.. విద్య, ఆరోగ్యం, రాజకీయాలు, ఆర్థికంగానూ లింగ వివక్షత లేని దేశంగా గత తొమిదేళ్లుగా ఐస్‌లాండ్ ముందున్న విషయం తెలిసిందే. పార్లమెంట్‌లోనూ ఎలాంటి రిజర్వేషన్లు లేకుండా 48శాతం మంది మహిళలు ఎన్నికయ్యారు. ఇదంతా ఐస్‌లాండ్ మహిళలు లింగ వివక్షతకు వ్యతిరేకంగా చేసిన పోరాటానికి దక్కిన విజయమని ఆ దేశ ప్రధాని కత్రిన్ జాకోబ్స్‌దోట్టిర్ పేర్కొన్నారు. వేతనం విషయంలోనూ వురోగతి సాధించి 2022నాటికి లింగ వివక్షతను పూర్తి స్థాయిలో పారద్రోలాలని వారు భావిస్తున్నారు.



సైబర్ నేరాల నియంత్రణకు కఠిన చర్యలు



న్యూఢిల్లీ: సైబర్ నేరాలను అరికట్టేందుకు చర్యలు చేపడుతు న్నట్లు కేంద్ర ఐటీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ తెలిపారు. డిజిటల్ లావాదేవీల్లో భద్రతపై రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. కాగా మూడేళ్లలో సైబర్ నేరాల కేసులు పెరిగాయని. ఈ సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరిస్తున్నట్లు మంత్రి వివరించారు. బాలల అశ్లీల వెబ్‌సైట్లను అధికసంఖ్యలో నిషేధించినట్లు తెలిపారు. జాతీయ నేర రికార్డుల బ్యూరో (ఎన్‌సీఆర్‌బీ) గణాంకాలను ఉటంకిస్తూ 79 అంతర్జాల చౌర్య(ఫిషింగ్) ఘట నలు 22 ఆర్థికసంస్థలను ప్రభావితం చేసినట్లు వివరించారు. అలాగే 13 ఘట నల ప్రభావం ఏటీఎంలు, పీవోఎస్‌లు, యూపీలపై పడినట్లు తెలిపారు. క్రెడిట్ కార్డుల మోసాలపై ఆర్‌బీఐ పలు కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. భీమ్ యాప్‌కు సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు నమోదుకాలేదని వివరించారు. హృద్రోగాలకు వినియోగించే స్టెంట్లను, ఆసుపత్రులు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లుగా ఔషధ ధరల నియంత్రణ సంస్థ (ఎన్‌పీపీఏ)కు ఇంతవరకు 40 ఫిర్యాదులు అందినట్లు ప్రభుత్వం శుక్రవారం తెలిపింది. ఈమేరకు కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ సహాయ మంత్రి మన్‌సుఖ్ ఎల్. మాండవీయ రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానమిచ్చారు.

వెయ్యి విమానాలు రద్దు!

- గణతంత్ర దినోత్సవం సందర్భంగా అమలు
- 18 నుంచి 26 వరకు రోజూ గంట 45 నిమిషాల పాటు నిలిపివేత
- ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12.15 వరకు విమాన సేవలు రద్దు
- విమానాలను రద్దు చేసుకోవాల్సిందిగా ఎన్‌వోటీఏఎం ఆదేశాలు



న్యూఢిల్లీ: గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయం సుమారు వెయ్యి విమాన సర్వీసులను రద్దు చేయనుంది. ఈ మేరకు అన్ని విమానయాన సంస్థలకు నోటీసులు అందాయి. జనవరి 18 నుంచి 26 వరకు రోజూ గంట 45 నిమిషాల పాటు ఎటువంటి విమాన సేవలు ఉండబోవు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12.15 వరకు విమాన సేవలను నడపొద్దని నోటీస్ టు ఎయిర్‌మెన్(ఎన్‌వోటీఏఎం) ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఆయా సమయాల్లో వెళ్లాల్సిన విమాన సర్వీసులు రద్దు కానున్నాయి. ఏటా గణతంత్ర దినోత్సవం సమయంలో విమానాలను రీషెడ్యూల్ చేయడం జరుగుతుంది. కానీ, ఈ ఏడాది మాత్రం విమాన సర్వీసులను రద్దు చేశారు. ఏటా రిపబ్లిక్ డే వేడుకల సందర్భంగా ఆరు రోజులు మాత్రమే ఇలా విమాన సేవలకు అంతరాయం ఏర్పడేది. కానీ ఈ ఏడాది దాన్ని తొమ్మిది రోజులకు పెంచారు. రిపబ్లిక్ డే క్లోజర్ పీరియడ్‌గా దీన్ని పిలుస్తారు. స్వదేశీ విమానాలు ఆయా సమయాల్లో ఉన్న విమానాలను రద్దు చేసుకోవాల్సిందిగా ఎన్‌వోటీఏఎం ఆదేశాలు జారీ చేసింది. ఇక అంతర్జాతీయ విమానయాన సంస్థలు ఆ సమయంలో నడిచే విమానాలను రీషెడ్యూల్ చేశాయి. ఇలా విమాన సేవలను రద్దు చేయడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందని విమానయాన సంస్థలు అభిప్రాయపడుతున్నాయి. రిపబ్లిక్ డే క్లోజర్ పీరియడ్ కారణంగా రోజుకు వంద విమానాల వరకు రద్దు కానున్నాయి. ఇప్పటికే పొగమంచు కారణంగా ఢిల్లీ విమానాశ్రయంలో గత వారం నుంచి పలు విమాన సేవలు రద్దవుతున్నాయి. దీనిపై విమాన సంస్థలతో చర్చించేందుకు ఢిల్లీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు లిమిటెడ్(డీఐఏఎల్) సోమవారం ప్రత్యేకంగా సమావేశం కానుంది. కాగా రిపబ్లిక్ వేడుకల సందర్భంగా చెన్నైలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. భద్రతా చర్యల్లో భాగంగా చెన్నై నుంచి ఢిల్లీకి వెళ్ళాల్సిన 63 విమాన సర్వీసులను రద్దు చేశారు. ఈ నెల 26వ తేదీన రిపబ్లిక్‌డే ఉత్సవాలను దేశవ్యాప్తంగా జరువుకోనున్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ప్రత్యేక పరేడ్ జరగనున్నందున కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రతి ఏడాది ఢిల్లీ గగనతలంపై విమానాలు తిరగడాన్ని నిషేధించారు. ఈ నెల 18వ తేది నుంచి 26వ తేదీ వరకు 9 రోజుల పాటు ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.15 గంటల వరకు విమానాల పయనాన్ని రద్దు చేశారు. చెన్నై నుంచి ఢిల్లీకి వెళ్లే 63 విమానాలను ఈ సందర్భంగా రద్దు చేస్తున్నారు.

సూర్య
హైదరాబాద్
ఆదివారం
7 జనవరి 2018

బిల్లు వచ్చినా.. ఆగని ట్రిపుల్ తలాక్ వేధింపులు!

ఉత్తర్రపదేశ్, క్రైం బ్యూరో: మూడుసార్లు తలాక్ చెప్పి భార్యను వదిలించుకునే దురాచారానికి చెక్ పెట్టేందుకు కేంద్రం ట్రిపుల్ తలాక్ బిల్లును తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఈ బిల్లును లోక్‌సభ కూడా ఆమోదించింది. ప్రస్తుతం ఈ బిల్లును కమిటీకి అప్పగించారు. రాజ్యసభలో పెండింగ్‌లో ఉంది. అయితే.. ట్రిబుల్ తలాక్ బిల్లు చట్ట రూపం దాలుస్తున్నప్పటికీ.. ముస్లిం మహిళలపై ట్రిపుల్ తలాక్ వేధింపులు ఆగడం లేదు. తాజాగా ఉత్తర్రపదేశ్‌లోని సుల్తాన్‌పూర్‌లో ఓ ట్రిపుల్ తలాక్ కేసు బయటపడింది. సుల్తాన్‌పూర్‌లోని నందౌలికి చెందిన ఓ వ్యక్తి సౌది అరేబియాలో పనిచేస్తున్నాడు. అయితే... తన ఫోన్ నుంచి భార్యకు అతడు ఓ మెసేజ్ పంపించాడు. రూబి.. నేను నీకు స్వేచ్ఛను ఇచ్చేస్తున్నా. ఇక.. నీ ఇష్టం.. రూబీ తలాక్.. రూబీ తలాక్.. రూబీ తలాక్ అంటూ మెసేజ్ పెట్టాడు. మెసేజ్ పెట్టి ఆ వ్యక్తి తన భార్యకు విడాకులిచ్చేశాడు. దీంతో ఆ మహిళ ఇప్పుడు రోడ్డు మీద పడింది. నా భర్త కుటుంబ సభ్యులు బైక్ కొనివ్వాలని నన్ను రోజూ హింసించేవారు. నా భర్త కూడా నన్ను ఏనాడూ మంచిగా చూసుకోలేదు. తర్వాత ఆయన సౌదీకి వెళ్లిపోయారు. కొన్ని రోజులకు నాకు మెసేజ్ పంపించాడు. ట్రిపుల్ తలాక్ చెప్పేశాడు. నాకు విడాకులు ఇచ్చేశాడు.

నాకు కొడుకు ఉన్నాడు. నా భర్త నాకు విడాకులు ఇవ్వడంతో ఆయన కుటుంబ సభ్యులు నన్ను ఇంట్లోంచి బయ టికి గెంటేశాడు. నా కొడుకు, నేను ఎట్లా బతకాలి. అది నా ఇల్లు కదా. నా ఇంట్లో నుంచి బయటికి వెళ్లగొట్టడానికి వాళ్లు ఎవరు... అంటూ బాధితురాలు మీడియా ముందు వాపోయింది. పెండ్లయిన ఓ రెండు సంవత్సరాలు అంతా బాగానే ఉంది. ఆ తర్వాత నా బిడ్డను వాళ్లు హింసించడం ప్రాం ̆ంభించారు. నా బిడ్డ భర్త కుటుంబ సభ్యులు తనను ఇంట్లో నుంచి బయటికి గెంటేశారు. తర్వాత కొన్ని రోజులకు నా బిడ్డ భర్త తలాక్ చెబుతూ మెసేజ్ చేశా డు. మేము పోలీసులకు ఫిర్యాదు చేయలేదు. ఎందు కంటే.. ట్రిపుల్ తలాక్ చెప్పాక.. విడాకులు ఇచ్చేసి నట్లే... అంటూ బాధితురాలి తండ్రి వాపోయాడు.




సీఎం చంద్రబాబుకు దుర్గగుడి క్షుద్రపూజల నివేదిక



సూర్య, అమరావతి ప్రధాన ప్రతినిధి : సీఎం చంద్రబాబును మంత్రి మాణిక్యాలరావు కలిశారు. దుర్గగుడిలో అర్థరాత్రి పూజల వ్యవహారంపై సీఎంకు నివేదికను మంత్రి మాణిక్యాలరావు అందజేశారు. కాగా దుర్గగుడి ఆలయంలో క్షుద్రపూజలు చేశారన్న ఆరోపణలు వెల్లువెత్తిన విషయం తెలిసిందే. ఆలయ ప్రధాన అర్చకుడి వెంట అజ్ఞాతవ్యక్తి ఒకరు అంతరాలయంలోకి వెళ్లారనే విమర్శలు కూడా వచ్చాయి. ఈ నేపథ్యంలో ఘటనపై విచారణకు ఆదేశించారు. రాష్ట్ర ఆగమ కమిటీ చైర్మన్ శ్రీరామశర్మ, దేవాదాయ శాఖ అదనపు కమిషనర్ రఘునాథ్‌తో కమిటీని నియమించారు. రంగంలోకి దిగిన ఈ కమిటీ సభ్యులు ఆలయాన్ని ఎప్పుడు తెరుస్తారు? ఎప్పుడు మూస్తారు? మూసే సమయంలో ఎవరెవరు విధులు నిర్వహిస్తారు? ఆలయం మూసిన తరువాత ఎవరెవరు ఉంటారు? ఆలయం మూశాక మళ్లీ తెరిచి అలంకారాలు, పూజలు చేయడం జరిగిందా? 26వ తేదీరాత్రి ఆలయంలోకి ఎవరెవరు వచ్చారు? ఎందుకు వచ్చారు? ప్రత్యేకంగా అనుమతి తీసుకున్నారా? అనధికారిక వ్యక్తి ఎందుకు వచ్చినట్లు? పూజలకు ఏయే సామాగ్రిని వినియోగించారు? అనే అంశాలపై ఆరా తీశారు.. పూజలు నిర్వహించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రధానార్చకుడు బద్రీనాథ్ బాబు, ఆయనకు సహకరించిన పార్థసారథి, సుజన్‌లను విడివిడిగా ప్రశ్నించారు. దాదాపు గంటకు పైగా మాట్లాడి వివరాలు రాబట్టారు. అనంతరం వైదిక కమిటీ సభ్యుల వాంగ్మూలాలను తీసుకున్నారు. పూజలు జరిగిన సమయంలో విధులలో ఉన్న పరిచారికలు, ఎస్‌పీఎఫ్ సిబ్బంది నుంచి వివరాలు సేకరించారు. అమ్మవారికి పూజలు జరిగిన సమయంలో కదంబం వండిన మాధవ్‌ను విచారించారు. ఆ రోజున సెలవులో ఉన్నవారిని సైతం పిలిపించి మాట్లాడారు. ఆలయాన్ని మూసి వేసిన తరువాత తిరిగి వెంటనే తెరవడం తప్పని పలువురు అర్చకులు కమిటీకి చెప్పినట్లు సమాచారం. ఇలా విచారణ చేపట్టిన కమిటీ సభ్యులు నివేదిక తయారు చేశారు. ఈ నివేదికనే మంత్రి మాణిక్యాలరావు సీఎం చంద్రబాబుకు అందజేశారు.

క్రీడాకారులకు మౌలికవసతుల కల్పనకు ప్రాధాన్యం



శ్రీకాకుళం ,సూర్యప్రతినిధి: రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిత్యం కృషిచేస్తున్నారని క్రీడాకారులకు మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నారని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. శనివారం సూర్యప్రతినిధితో మాట్లాడుతూ మంత్రి మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే క్రీడలను అభి వృద్ధి చేయాలన్న కృతనిశ్చయంతో పాఠశాల మైదానాలను కూడా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు.

వ్యతిరేక ఓటు ఎటు...?

- వైసీపీకా లేక జనసేనకా...లేక కాంగ్రెస్ ఇతర పక్షాలకా...
- ప్రభుత్వంపై పలు కుంభకోణాల ఆరోపణలు
- ఇవి ప్రభుత్వానికి వ్యతిరేక ఓటు మారుతాయా...?
- ప్రధాన ప్రతిపక్షంగా జనంలోకి దూసుకెళ్తున్న వైసీపీ
- ప్రజా సమస్యలపై ట్విటర్‌లలో జోరుపెంచుతున్న జనసేనాని
- పవన్ పయనం ఎటు అని తెలిస్తే వ్యతిరేక ఓటుపై స్పష్టత...?
- ఏపీకి ప్రత్యేక హెూదా మొదలు రాష్ట్రవిభజన హామీలపై కాంగ్రెస్ నిరంతర పోరు
- ఇవే హస్తంకు కలిసొస్తాయా...?



హైదరాబాద్, మేజర్‌న్యూస్: టీడీపీ మూడున్నరేళ్ల పాలనలో ప్రభుత్వ వ్యతిరేక ఓటు శాతం ఎంతా...? ఒకవేళ ఈ వ్యతిరేక ఓటు శాతం పెరిగితే ఆ ఓటు ఏ పార్టీ ఖాతాలో చేరుతుంది...? ప్రధాన ప్రతిపక్షమైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకా లేక జనసేన పార్టీకా వివిధ ప్రజా సమస్యలపై దూసుకెళ్తున్న కాంగ్రెస్ పార్టీకా అన్నది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో సాగుతున్న చర్చ. సాధారణ ఎన్నికలకు మరో ఏడాది సమయం ఉన్నప్పటికీ రాష్ట్రంలో ఎన్నికల వేడి ఇప్పుడే మొదలైంది. ఈ నేపథ్యంలో టీడీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక ఓటు ఎటు అన్న చర్చ ఇప్పుడే మొదలవుతోంది. వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా రాష్ట్రంలోని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు తమ తమ వ్యూహాల్లో మునిగితేలుతున్నాయి. ఈ తరుణంలో ప్రజావ్యతిరేక ఓటు ఉంటే వాటిని ఎలా చీల్చాలి అన్న దానిలో అధికార టీడీపీ కూడా ప్రతి వ్యూహాలను రచిస్తోంది. ఎన్ని చేసినా ఏపీకి ప్రత్యేక హోదా, కాపు రిజర్వేషన్ల, పోలవరం ప్రాజెక్టు అంశం ముమ్మందు ఏపీ సర్కార్ కు పెద్ద తలనొప్పిగా మారే అవకాశాలు లేకపోలేదు. ఇప్పటికే మంత్రులపై వస్తున్న భూఆక్రమణలు, తగాదాల ఆరోపణలు, టీడీపీ ఎంపీ, ఎమ్మెల్యేలపై వస్తున్న అక్రమదందా ఆరోపణలు వెరసీ అధికార పార్టీకి ప్రజా వ్యతిరేక ఓటు పెరిగే అవకాశాలు లేకపోలేదని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ప్రజా వ్యతిరేక ఓటును తనవైపు ముల్చుకొని అధికారంలో పాగా వేయాలని ప్రధాన ప్రతిపక్షమైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతోంది. ఈ ప్రజావ్యతిరేకతను తన ఖాతాలో చేర్చుకొనేందుకు సరైన వ్యూహాలతో ముందుకెళ్లేందుకు వీలుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్‌ను దిగుమతి కూడా చేసుకొంది. తాజాగా వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్ర పేరుతో పాదయాత్రకు శ్రీకారంచుట్టిన విషయం తెలిసిందే. ప్రశ్నించేందుకు నేనువస్తున్నానంటూ ఇప్పటికే పూర్తిస్థాయి రాజకీయాలలో వచ్చే విషయంలో జనసేనాని పవన్ కళ్యాణ్ పూర్తి స్పష్టత ఇచ్చారు. ఇక వచ్చే సాధారణ ఎన్నికలతోనైనా సరే చట్టసభల్లో కాలుమోపాలని హస్తం పార్టీ కసరత్తు చేస్తోంది. మరోవైపు వామపక్షాలు ప్రజాపోరాటాలతో ముందుకెళ్లి కొత్త రాజకీయ వేదిక ఏర్పాటు ద్వారా రాష్ట్రంలో తిరిగి పుంజుకోవాలని పావులు కదుపుతున్నాయి. ఈ తరుణంలో టీడీపీ సర్కార్‌పై ఉత్పన్నమయ్యే ప్రజా వ్యతిరేక ఓటు ఎవరి ఖాతాలో చేరుతుందన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

ఆ ఓటు ఎవరి ఖాతాలో చేరుతుంది....?

గత సాధారణ ఎన్నికల్లో టీడీపీ, వైసీపీ మధ్యే హోరాహోరి పోరు సాగింది. ఈ ఎన్నికల్లో కేవలం ఐదులక్షల పై చిలుకు ఓట్ల తేడాతో రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి వచ్చింది. ఈ ఐదులక్షల ఓట్ల తేడాతో వైసీపీ ప్రతిపక్షంలో కూర్చోవాల్సి వచ్చింది. కానీ టీడీపీ సర్కార్‌పై ఈ మూడున్నరేళ్లలో ప్రజావ్యతిరేక ఓటు పెరగడానికి అవకాశాలు లేకపోలేదని రాజకీయ వర్గాల వాదన. రాష్ట్ర మంత్రులపై వచ్చిన భూ దందా ఆరోపణలు, టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలపై పలు సందర్భాలలో అవినీతి ఆరోపణలు వచ్చాయి. అధికార్లపై అధికార టీడీపీ నేతలు దౌర్జన్యాలకు దిగుతున్నట్లు మీడియాలో కథనాలు వచ్చాయి. పలు చోట్ల తెలుగు తమ్ముళ్ల మధ్య గ్రూపు తగాదాలు పెట్రేగిపోయాయి. ఈ నేపథ్యంలో పార్టీలో తలెత్తుతున్న వివాదాలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి రోజురోజుకు భారంగా మారాడమే కాకుండా సొంత కేబినేట్ సహచరులపై వచ్చే అవినీతి ఆరోపణలు కూడా ఆయనకు పెద్ద తలనొప్పిగా మారుతున్నాయి. దీంతో ప్రజావ్యతిరేక ఓటు పెరిగే అవకాశాలు లేకపోలేదని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ ప్రజా వ్యతిరేక ఓటును తనకు అనుకూలంగా మల్చుకొని ఐదులక్షల ఓట్ల తేడాను అధిగమించి అధికారంలోకి కూర్చోవాలని వైసీపీ ప్రయత్నాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఈ ప్రజావ్యతిరేక ఓటు పెరిగితే అది ఎవరి ఖాతాలోకి వెళ్తుందన్నది ప్రస్తుతం చర్చాంశనీయంగా మారింది. రాష్ట్రంలో ఏకైక ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మొన్నటి వరకు తిరుగులేకుండా ఉండేది. తాజాగా వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్ర పేరుతో జనంలోకి దూసుకెళ్తున్నారు. కానీ జనసేన పార్టీ రాష్ట్ర రాజకీయాలలో తెరపైకి రావడం, పలు ప్రజా సమస్యలపై పోరాడుతున్న కాంగ్రెస్ పార్టీ, వామపక్షాలు తమ ప్రభావాన్ని చూపుతుండటంతో ఈ ప్రజా వ్యతిరేక ఓటు ఎవరి ఖాతాలో చేరుతుందన్న ప్రధానంగా చర్చాంశనీయంగా మారింది. ఈ చర్చలోకి వెళ్లితే ప్రతిపక్ష పార్టీలలో ఏ పార్టీకి ఏ మేర ఈ అవకాశాలున్నాయన్నది ప్రధానంగా చెప్పుకోవచ్చు. అసెంబ్లీలో తగిన సంఖ్యాబలం కలిగిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి కొంత మెరుగైన అవకాశాలున్నాయి. అయితే బీజేపీకి దోస్తీకి యత్నిస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అది పెద్దగా కలసిరాలేదు దీంతో ఏపీకి ప్రత్యేక హోదా విషయంలో కేంద్రంపై కొంత స్వరం పెంచే ధోరణీని అవలంభిస్తోంది. తొలినాళ్లలో ఏపీకి ప్రత్యేక హోదాతోపాటు ఏపి రాజదాని భూముల వ్యవహారం, రాష్ట్రంలోని ప్రాంతాల వారీగా సమస్యలు, ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఇలా అన్నింటిపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృతమైన పోరాటాలు చేసింది. ఈ పోరాటాలు ఎన్ని చేసినా వచ్చే ఎన్నికలలో ఏపీకి ప్రత్యేక హోదా అంశం సెంటిమెంటుగా మారే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. ఈ తరుణంలో ఏపీకి ప్రత్యేక హోదా అమలు చేయాల్సింది కేంద్రంలోని బీజేపీ సర్కార్. కానీ ఏపీకి ప్రత్యేక హోదాపై గతంలో మాధిరి స్పీడు పెంచని వైసీపీ ఇప్పుడు మాత్రం కొంత స్పీడు పెంచింది. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి కొంత ప్లస్‌చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ కూటమికి జై కొట్టిన జనసేనాని పవన్ కళ్యాణ్ తాజాగా కేంద్ర, రాష్ట్రాలపై పలుమార్లు విమర్శలు చేశారు. అంతేకాకుండా ఏపీకి ప్రత్యేక హోదా విషయంలో కేంద్రంపై విరుచుకుపడుతున్నారు. ఉద్దానం కిడ్నీ సమస్యపై సుధీర్ఘపోరాటం ప్రారంభించారు. ఇటీవల ఉద్దానం కిడ్నీ సమస్యలపై ఏపీ సర్కార్‌తో కూడా ఆయన మాట్లాడారు. సీఎం చంద్రబాబుతో ఈ విషయంలో పవన్ కళ్యాణ్ భేటీ కావడంతో సమీప భవిష్యత్‌లో టీడీపీ వైపు జనసేనాని మొగ్గుచూపే అవకాశముందా అన్నది చర్చాంశనీయంగా మారింది. ఉద్దానం కిడ్నీ సమస్య, ఏపీకి ప్రత్యేక హోదా, రాజధాని రైతుల సమస్యలపై పోరాటం చేసిన పవన్ కళ్యాణ్‌కు కూడా జనంలో ఆదరణ పెరుగుదలకు ఉపయోగపడుతుందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. మరీ ముఖ్యంగా ఏపీకి ప్రత్యేక హోదా అంశం పవన్ కళ్యాణ్‌కు బాగా కలిసొస్తుంది అన్నది కూడా రాకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో ఏపీకి ప్రత్యేక హోదా అంశం వైసీపీ మైనస్‌గా మారితే అది జనసేన పార్టీకి ప్లస్‌గా మారే అవకాశాలున్నాయని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. రాష్ట్రంలో మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ముమ్మందు టీడీపీకి బీజేపీ గుడ్‌బై చెబితే పవన్ కళ్యాణ్ రాష్ట్రంలోని అధికార పార్టీ వైపు మొగ్గుచూపుతారా అన్నది కూడా చర్చ ఉంది. ఇదే జరిగితే ప్రజా వ్యతిరేక ఓటును చీల్చి ఛాన్స్ జనసేనాని చేతిలో ఉంటుంది. టీడీపీ, జనసేన, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వేర్వేరుగా పోటీలో దిగితే మాత్రం ప్రజా వ్యతిరేక ఓటు భారీగా చీలే అవకాశముంది. అలా కాకుండా కూటములు కడితే మాత్రం ప్రజావ్యతిరేక ఓటు చీలక శాతం తక్కువగా ఉంటుందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. మరోవైపు తొలినుంచి ఏపీకి ప్రత్యేక హోదాతోపాటు రాష్ట్రవిభజన హామీల అమలు, టీడీపీ సర్కార్ నిర్ణయాలపై ఎలాంటి జంకులేకుండా కేంద్ర ,రాష్ట్రా ప్రభుత్వాలపై ఏపీ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తోంది. పార్టీ నుంచి నేతల వలస ఆ పార్టీకి మైనస్‌గా మారినా ఈ పోరాటాలు వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీకి ప్లస్‌గా మారే అవకాశాలు లేకపోలేదు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·